ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

శుక్రవారము, ఆగస్టు 29, 2008

12 వ శా. స. XIV స. వాల్యూం -- VII నంబరు -- 5

శక సంవత్సరము - 1930, భాద్రపదం - 7

**FRIDAY, THE 29th AUGUST, 2008**

**12 L.A. XIV S. VOL-- VII No. - 5**

**7 - Bhadra, 1930 - S.E.**

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ కె. ఆర్. సురేష్ రెడ్డి |
| ఉప సభాపతి | : | డా. (శ్రీమతి) జి. కుతూహలమ్మ |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ గురునాథ రెడ్డి |
| | | శ్రీ బి. వేదవ్యాస్ |
| | | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| | | శ్రీమతి వి. సునీతా లక్ష్మారెడ్డి |
| | | శ్రీ డి.నరేంద్రకుమార్ |
| | | శ్రీ కె. నగేష్ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| ప్రత్యేక కార్యదర్శి | : | శ్రీ కె. గోపాలకృష్ణయ్య |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ ఎస్. అంజయ్య |
| | | శ్రీ డి.శివరావు |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఎం. పాండురంగాచార్య |
| | | శ్రీ పి. సీతారాములు |
| | | శ్రీ కె.ఎ.నర్సింహరాజు |
| | | శ్రీ డి. నర్సింహులు |
| | | శ్రీ పి. సత్యనారాయణ |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ కె. సుభాష్ చంద్రబోసు |
| | | శ్రీ డి. సత్యనారాయణ |
| | | శ్రీ ఎ. రామిరెడ్డి |
| | | శ్రీ ఎస్. జయరాం |
| | | శ్రీ కె. జగన్నాధరావు |
| | | శ్రీ మహ్మద్ జహీరుద్దీన్ |
| | | శ్రీ కె. సత్యనారాయణరావు |
| | | శ్రీమతి ఎ.సాయిలక్ష్మి |
| | | శ్రీమతి ఎస్.ఎ.జ్యోతి |
| | | శ్రీ జి.వెంకట కృష్ణ |
| | | శ్రీ జి.ఎల్. నర్సింహారావు |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీమతి టి. సుశీల |

------------

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
అధికార నివేదిక

( పన్నెండవ శాసనసభ)
( పదునాల్గవ సమావేశము ః ఐదవ రోజు)
శుక్రవారము, ఆగస్టు **29, 2008**
సభ ఉ. గం. **8.30** లకు ప్రారంభమైనది
( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )

----------

## విషయ సూచిక


**1.** సభా కార్యక్రమము

వాయిదా తీర్మానములను గురించి

**2.** నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

**3.** ప్రభుత్వ బిల్లు

**2008,** ఆంధ్రప్రదేశ్ పురపాలక సంఘాలు (సవరణ) బిల్లు (ప్రతిపాదించబడినది)

**4.** నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు(కొనసాగింపు)

**5.** ప్రభుత్వ బిల్లు

**2008,** హైదరాబాదు మహానగరాభివృద్ధి సంస్థ (సవరణ) బిల్లు

**2008,** ఆంధ్రప్రదేశ్ ఆబ్కారీ (సవరణ) బిల్లు

**2008,** ఆంధ్రప్రదేశ్ పురపాలక ట్రామ్ వేల (నిర్మాణం, నడుపుట, నిర్వహణ) బిల్లు (ప్రతిపాదించబడినది)

**6.** ప్రకటన

శాసనమండలిలో ఆమోదించబడిన బిల్లులను గురించి

**7.** సంతాప ప్రతిపాదనలు

1. ఆంధ్రప్రదేశ్ శాసన సభ మాజీ సభ్యులు శ్రీ భీమిరెడ్డి నరసింహారెడ్డి గారి మృతిపట్ల
2. ఆంధ్రప్రదేశ్ శాసన సభ మాజీ సభ్యులు శ్రీ పిట్టా వెంకటరత్నం గారి మృతిపట్ల
3. ఆంధ్రప్రదేశ్ శాసన సభ మాజీ సభ్యులు శ్రీమతి టి.ఇ.ఎస్. ఆనందా బాయి గారి మృతిపట్ల
4. ఆంధ్రప్రదేశ్ శాసన సభ మాజీ సభ్యులు శ్రీ డి. అచ్యుత రామయ్యా గారి మృతిపట్ల
5. ఆంధ్రప్రదేశ్ శాసన సభ మాజీ సభ్యులు శ్రీ సి. నారాయణ రెడ్డి గారి మృతిపట్ల

**8.** జీరో అవర్

**9.** ప్రకటన

**1-9-08** తేదీ సాయంత్రం చర్చకు చేపట్టు బిల్స్‌కు అమెండ్‌మెంట్ ఇచ్చు గడువు గురించి

**10.** అర్జీ సమర్పణ

**11.** ప్రభుత్వ తీర్మానము

వెనుకబడిన తరగతుల వారికి శాసనసభలో **33 1/3** శాతం రిజర్వేషన్ కల్పించుట గురించి


--------------

## సభా కార్యక్రమము

## వాయిదా తీర్మానముల గురించి

MR.SPEAKER: Adjournment Motions have been received for today.

1. Adjournment Motion given notice of by Sri Ch.Rajeswara Rao Garu and others regarding the measures to be taken for the development of artisans including handlooms workers, toddy tappers who are losing their livelihood and leading to suicides is disallowed.
2. Adjournment Motion given notice of by Sri E.Rajender Garu and others regarding the need to encourage and provide financial assistance to all categories of artisans including handloom workers and goldsmiths is disallowed.
3. Adjournment motion given notice of by Sri Nomula Narsimhaiah and others regarding the need to solve various problems of artisans including handloom workers, washermen, toddy tappers in the State is disallowed.
4. Adjournment Motion given notice of by Sri Chada Venkat Reddy Garu and others regarding the need to solve various problems of artisans including toddy tappers, fishermen, handloom workers by sanctioning loans through federations is disallowed.
5. Adjournment Motion given notice of by Sri G.Kishan Reddy Garu regarding reduction of kerosene quota to white ration card holders who got cooking gas cylinder under 'Deepam Pathakam' and denial of kerosene to the said card holders who obtained gas connection directly from the gas agencies and sanction of no fresh gas connections and imposition of many conditions on the consumers leading to severe hardships to the poor is disallowed.
6. Adjournment Motion given notice of by Sri Komireddi Ramlu Garu regarding non-payment of compensation to the farmers belonging to Nizamabad and Karimnagar districts, who lost their lands 40 years ago under Sriram Sagar Project and the need to solve this problem through Lok Adalat instead of courts is disallowed.
7. Adjournment Motion given notice of by Sri Gummadi Narsaiah Garu regarding devolution of powers to Gram Panchayats under Article 243-G and 11th Schedule and diversion of funds of Gram Panchayats to INDIRAMMA programmes leading to agitation by the Sarpanches for allocation of funds and duties is disallowed.

( అంతరాయం )

శ్రీ పి. కేశవ్ (ఉరవకొండ): తెలుగుభాషా దినోత్సవం సార్, దయచేసి తెలుగులో చదవండి.

( అంతరాయం )

( ఆత్మహత్యలు -- ఆకలి, చావులకు అంతులేదు అంటూ రాసిన ప్ల-కార్డులను పట్టుకొని తెలుగు దేశం పార్టీ శాసన సభ్యులు సభకు అంతరాయం కలుగజేయసాగారు )

( అంతరాయం )

శ్రీ పి. రంగనాయకులు(హిందూపూర్) : బిసిలకు అన్యాయం జరుగుతుంది, ఈ రోజున ఉపాధి లేకుండా వున్నందువల్ల ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. కనీసం అసెంబ్లీలో అయినా చర్చలకు అనుమతించండి. బడ్జెట్‌లో కూడా బిసిల సంక్షేమం గురించి గానీ, ఫెడరేషన్స్ గురించి గానీ ఏనాడూ లేదు. అంతేగాకుండా ఎక్స్‌పర్ట్ కమిటీలో 32 రికమెండేషన్స్ చేస్తే రోశయ్య కమిటీ అధ్యక్షతలో ఇంతవరకూ ఒక్క రికమెండేషన్ చేయని పరిస్థితి వల్ల బిసిలు ఈ రోజు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు.

MR. SPEAKER : Yes, Minister for Legislative Affairs. నేను ఎంత చెప్పినా మినిస్టరు గారు చెప్పాలంటారు కాబట్టి వారికి చెబుతున్నాను.

( అంతరాయం )

శ్రీ పి. రంగనాయకులు : రోశయ్య అధ్యక్షతన ఎక్స్‌పర్ట్ కమిటీ 32 రికమెండేషన్స్ చేస్తే ఈనాటి వరకూ ఒక్కటి కూడా అమలు కాని పరిస్థితి వుంది.

( అంతరాయం )

శ్రీ కె. రోశయ్య : సార్, యాక్చువల్‌గా ఎడ్జర్న్‌మెంట్ మోషన్స్‌ను వాటి ప్రాధాన్యతను బట్టి ఇస్తారు. తాము డిస్‌అలౌ చేసిన తరువాత చర్చకు అవకాశం లేదు. కానీ నేను తమ అనుమతి కోరి, మిత్రుల అనుమతి కూడా కోరుతుంది ఎందుకంటే బిఏసిలో మాట్లాడుకున్నవి ఏమంటే అత్యధిక ప్రాధాన్యత కలిగినటువంటి అయిన ఇటీవల వర్షాల వల్ల రాష్ట్రంలో కలిగినటువంటి బీభత్సం, రైతాంగానికి కలిగిన కష్టాలు, నష్టాలు, ఏ మేరకు రిలీఫ్ అందింది, రిహేబిలిటేషన్ ఎలా వుంది, ఎరువుల కొరత ఇవన్నీ కూడా మాట్లాడాలని, రెండవ సమస్య ధరల పెరుగుదల మాట్లాడాలని, అలాగే చేతి వృత్తుల వాటి గురించి మాట్లాడాలని, హేండ్‌లూమ్ వీవర్స్ గురించే కాకుండా నర్శింహయ్య గారు చెప్పినటువంటివి, మిగతావి కూడా మాట్లాడాలని ప్రతిపాదించారు సార్. నేను ఏమడుగుతున్నానంటే మొట్టమొదటి ఐటెం ఐదవ రోజున కూడా అరగంటకు మించి చర్చించలేకపోతే ఎడ్జర్న్‌మెంట్ మోషన్స్ ఎలా వస్తాయి? దయచేసి మీరు ఆలోచించండి. దయచేసి ఇప్పటికైనా నేను కాదు, తమ ద్వారా మనం ఒక్కొక్క సమస్యను టేకప్ చేసి వాటి ప్రాధాన్యతా క్రమంలో మనమందరమూ సమయాన్ని వృథా చేయకుండా దానిని కాపాడుకొని, ఆ సమస్యల మీద కేంద్రీకరించి మాట్లాడండి. యాక్చువల్‌గా ప్రభుత్వం ఏమైనా చేస్తే చేసిందని, లేకపోతే ఇది చేయలేదు, ఏవైనా చేయాలని కూడా మీరు నిర్దేశించవచ్చు. మీకు ఒక అవకాశం వస్తుంది. గవర్నమెంటుకు తన వాదన వినిపించేదానికి అవకాశం వస్తుంది ఎప్పుడంటే సభ సజావుగా, మనం అనుకున్నటువంటి రీతిలో జరిగితే. దయచేసి దానికి సహకరించవలసిందిగా కోరుతున్నాము. మీరు రెయిజ్ చేసినటువంటి ఇష్యూలు వద్దనే వాళ్లము కాదు. కాని వరుస క్రమంలో తీసుకోవాలి. ఇంతకు ముందు వున్నటువంటివి కూడా మీరు ఆలోచించి, వాటిని డిస్కస్ చేసుకొని, ఆ వరుస క్రమంలో దీనిని కూడా డిస్కస్ చేసుకుందాము ఏదో ఒకరూపంలో స్పీకరు గారి అనుమతి తీసుకొని. ప్రభుత్వానికి ఏలాంటి అభ్యంతరమూ లేదు.

MR. SPEAKER : Yes, Question No.9635. You please sit down. I am appealing to all the Floor Leaders.

( అంతరాయం )

శ్రీ నోముల నర్శింహయ్య(నక్రెకల్) : 33 శాతం రిజర్వేషన్ చట్ట సభలలో ఇస్తామంటారు బిసిలను ఉద్ధరించడానికి.

మిస్టర్ స్పీకర్ : నర్శింహయ్య గారూ, చర్చకు వచ్చినప్పుడు అది మాట్లాడుదాము. The Government has no problem in taking up for discussion. We will sit and fix it up. Now, kindly be seated.

( అంతరాయం )

శ్రీ చాడా వెంకట రెడ్డి (ఇందుర్తి) : వృత్తిదార్ల సమస్యలకు సంబంధించి చర్చ కావాలి. వాళ్లకు సంబంధించి చర్చించే అవకాశం ఇవ్వండి.

( అంతరాయం )

MR. SPEAKER : Yes, Question No.9635.

(INTERRUPTIONS)

వినండి ఒక్క నిమిషం, మీరు అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చారు. అది చదివి వినిపిస్తూ డిస్‌అలౌ చేశాను. గవర్నమెంట్ ఒపీనియన్‌ను మినిష్టరు గారు చెప్పారు. మీకు గవర్నమెంటు ఒపీనియన్‌ను వినిపిస్తూ మినిష్టరు గారు సబ్జెక్ట్‌లోకి వెళ్లకుండా Government has come forward for taking up for discussion, అన్నారు. మీకు ఏమీ ప్రాబ్లం లేదు. డిస్కషన్ కావాలని మీరు అంటున్నారు. We will take it up. మీ ప్రయారిటీలు ఏ విధంగా వున్నాయో మీరు చెప్పండి, ఆ విధంగా టేకప్ చేద్దాము.

( అంతరాయం )

శ్రీ పి. రంగనాయకులు : బిఏసిలో లేకపోతే ఎట్లా సార్ చెప్పేది? మేమంతా వెనుకబడిన వర్గాల వాళ్లము, కనీసం శాసన సభలో చర్చకు తీసుకోమని చెప్పండి.

( అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : శ్రీనివాస యాదవ్ గారూ, ఇది చర్చకు అనుమతించడం జరిగింది. చర్చకు అంగీకరించారు. ఎప్పుడు, ఏ సమయం అనేది ఫిక్స్ అప్ చేసి we will take it up.

( అంతరాయం )

శ్రీ పి. రంగనాయకులు : బిసిల మీద ఇంత చిన్న చూపు అయితే ఎట్లా సార్?

MR. SPEAKER : Question No.9635. Now every question we have to finish in 7-10 minutes so that all the questions can be taken up.

( అంతరాయం )

శ్రీ పి. రంగనాయకులు : చేతి వృత్తుల గురించి చర్చించాలి.

MR.SPEAKER: We wil limit each question to not more than 7-10 minutes. Within that scope whatever you have to say, kindly finish. ఒక్కొక్క ప్రశ్నపై నిన్న చూశారు. ఒక్కొక్క ప్రశ్నపై గంటా, మూడు గంటలు ఆగడం అనేది, it is not a good practice.

శ్రీ పి. కేశవ్ : ఒక సబ్‌మిషన్ సార్. రోశయ్య గారు లేచి బిఏసిలో ఇట్లా అనుకున్నాము, అట్లా అనుకున్నాము అని అన్నారు. బిఏసిలో ఇంకొకటి కూడా అనుకున్నాము. ఏ రోజు బిజినెస్ ఆ రోజే పూర్తి చేయాలనేది అనుకున్నాము.

( అంతరాయం )

శ్రీ నోముల నర్శింహయ్య : బిసిలకు ఏమి చేస్తున్నారు?

MR. SPEAKER : We will take up now.
ఉ.8.40

మిస్టర్ స్పీకర్: చర్చకు వచ్చినప్పుడు అడగండి. నర్సింహయ్య గారు! మీరు సీనియర్ మెంబర్. This is a serious issue. ఒక మాట చెప్పండి అంటే ఎట్లా? రెండు నిమిషాలలో పూర్తి అయ్యే అంశం కాదిది. మీ అభిప్రాయాలు మీకుంటాయి. మీరు చెప్పేది చెప్పిన తరువాత గవర్నమెంట్ రియాక్షన్ ఉంటుంది. ఒక్క మాటలో చెప్పే అంశం కాదిది. It is a very serious subject. The whole House is seized of it. How and when to take it up మీ సజెషన్ ప్రకారం we will take it up.

శ్రీ కొమిరెడ్డి రాములు(మెట్‌పల్లి): అధ్యక్షా, ధర్మాన ప్రసాదరావు గారు ఉన్నారు.

మిస్టర్ స్పీకర్: రాములు గారు మీ అడ్జర్న్‌మెంట్ మోషన్ పైన ..............

(అంతరాయం)

రాజేందర్ గారు, వెంకట్‌రెడ్డి గారు, రాములు గారు, will you please listen to me? You wanted a meeting to be convened. I will ask the Minister to convene a meeting in this regard and find a way out.

శ్రీ కొమిరెడ్డి రాములు: అధ్యక్షా, ధర్మాన ప్రసాద రావు గారు, పొన్నాల లక్ష్మయ్య గారు ఇక్కడే ఉన్నారు.

MR. SPEAKER: We will sort out the matter. ఆ ఇష్యూస్ పై మినిస్టర్ గారికి పంపించిన తరువాత we will sort it out.

శ్రీ జి. కిషన్ రెడ్డి(హిమాయత్‌నగర్): అధ్యక్షా, రెండు రూపాయలకే కిలో బియ్యం అంటున్నారు. కిరోసిన్ ఇవ్వడం లేదు. కిరోసిన్ లేకుండా వంట ఏ విధంగా చేసుకోవాలి?

MR. SPEAKER: Kishan Reddy garu, on your issue, you give me a notice. It will be allowed.

శ్రీ జి. కిషన్‌రెడ్డి: నాకు ఏ ఇష్యూ లేదు. ప్రభుత్వం పెద్ద పెద్ద ప్రకటనలు చేస్తున్నారు. కిరోసిన్ ఇవ్వకుండా వంట ఏ విధంగా చేసుకుంటారు?

మిస్టర్ స్పీకర్: చర్చ లేనిదే సమస్య ఏ విధంగా పరిష్కారం అవుతుంది?

శ్రీ జి. కిషన్‌రెడ్డి: చర్చకు అనుమతించండి.

MR. SPEAKER: I have told you to give me a notice. It will be admitted.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
## అంబేద్కర్ జీవన్‌ధార పథకం

ప్రశ్న నెం. 31(9635)

సర్వశ్రీ టి. హరీష్‌రావు(సిద్ధిపేట), ఇ. రాజేందర్(కమలాపురం), కె. నగేష్(ఆలేరు), కొమ్మూరి ప్రతాప్ రెడ్డి(చేర్యాల), ఎస్. రామలింగారెడ్డి(దొమ్మాట), వి. లక్ష్మీ కాంతరావు(హుజూరాబాద్), కె. ఈశ్వర్ (మేడారం) – గౌరవనీయులైన గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ. దళితవాడలలో త్రాగునీటిని సమకూర్చడానికి అంబేద్కర్ జీవనాధార పథకం క్రింద విడుదల చేసిన నిధుల మొత్తం ఎంత,

ఆ. ఇప్పటివరకు నిధులను వినియోగించుకోకపోవడానికి గల కారణాలు ఏమిటి, దీనికి బాధ్యులైన వారి పై తీసుకొన్న చర్య ఏమిటి,

ఇ. అంబేద్కర్ జీవనాధర పథకం క్రింద 2వ, 3వ దశల క్రింద నిధులను విడుదల చేయడానికి అవకాశం ఉందా,

ఈ. అయితే, ఎప్పటిలోగా నిధులను విడుదల చేస్తారు?

**గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రి (శ్రీ పిన్నమనేని వెంకటేశ్వరరావు)**

అ. దళితవాడలలో త్రాగునీటిని సమకూర్చడానికి, అంబేద్కర్ జీవనాధార పథకం క్రింద ఇప్పటివరకూ రు. 2405.77 లక్షల మొత్తాన్ని విడుదల చేయడమయింది. ఇందులో రు. 2150.50 లక్షలను ఖర్చు చేయడమయింది.

ఆ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఇ. లేదండీ.

ఈ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు

డా.కె. నగేష్: అధ్యక్షా, మంత్రి గారి సమాధానంతో నేను పూర్తిగా విభేదిస్తున్నాను.

MR. SPEAKER: My advice to all the Members ఏమిటంటే, క్వశ్చన్ అవర్‌లో దయచేసి సూటిగా ప్రశ్నలు వేయండి. మినిస్టర్ గారు సూటిగా సమాధానం చెబుతారు. మీరు కాని, వారు కాని limit only straight to questions and answers. No speeches.

డా.కె. నగేష్: అధ్యక్షా, నేను ఉపన్యాసం ఇవ్వను. 2001 సెన్సెస్ ప్రకారం మొత్తం రాష్ట్రంలో ఒక కోటి 23 లక్షల మంది దళితులున్నారు. వారిలో ఇప్పటివరకూ దాదాపు 14.5 శాతం వారికి మాత్రమే ప్రొటెక్టెడ్ వాటర్ స్కీమ్స్ అందించామని స్వయంగా ముఖ్యమంత్రి గారు 14.04.05న అంటే అంబేద్కర్ జయంతి రోజున చెప్పడం జరిగింది. అంబేద్కర్ 115 వ జయంతి రోజున ముఖ్యమంత్రి గారు " మొత్తం 35 వేల దళిత వాడలలో ఇప్పటివరకూ సుమారు 11 వేల 113 దళితవాడలకు మాత్రమే మంచినీటిని సరఫరా ఉంది. అందులో 4720 దళితవాడలలో ప్రొటెక్టెడ్ వాటర్ స్కీమ్ ఉంది" అని చెప్పారు. ఈ యాభై, అరవై సంవత్సరాలలో 34 శాతం మాత్రమే దళితులకు మంచినీరు ఇవ్వగలిగాము. నూటికి అరవై ఆరు మంది దళితులకు ప్రొటెక్టెడ్ వాటర్ స్కీమ్ అందించలేకపోయాము. అవి మొత్తం 21,407 దళితవాడలు ఉన్నాయి.

వాటిని డివైడ్ చేస్తూ 11,500 దళితవాడలను అంబేద్కర్ జీవన్‌ధార రెండవ ఫేజ్ క్రింద తీసుకున్నారు. మొత్తం 9812 దళితవాడలలో ఇరవై రెండున్నర లక్షల ప్రజలకు ఈసారి 252 కోట్ల రూపాయలతో అంబేద్కర్ జీవన్‌ధార మొదటి ఫేజ్ క్రింద నీళ్లకు నీళ్లను తాగించాలనే ఉద్దేశ్యంతో 2005లో ప్రకటించారు. దానికి అనుగుణంగా ఆర్.ఐ.డి.ఎఫ్ 11 క్రింద డబ్బును కూడా రిలీజ్ చేశారు. దాదాపు 93.3 కోట్ల రూపాయలను రిలీజ్ చేశారు. దాంట్లో నాబార్డ్ వాటా కూడా ఉంది. మన రాష్ట్ర ప్రభుత్వ వాటా 16.08 కోట్ల రూపాయలు. కాని, ఇప్పటిదాకా పనులు పూర్తి కాలేదు. దళితవాడలలో అంబేద్కర్ జీవన్‌ధార పథకం ద్వారా మంచినీటిని అందించడానికి ఇప్పటివరకూ 24 కోట్ల 5 లక్షల 77 వేల రూపాయలు విడుదల చెయ్యమని చెప్పారు. 21 కోట్ల రూపాయలు ఖర్చు అయ్యాయని చెప్పారు. మొదటి విడతకి సంబంధించి 24 కోట్ల రూపాయలు మాత్రమే రిలీజ్ చేశారు. సుమారు 11 వేల అయిదు వందల దళితవాడలకు సంబంధించి ఇంకా ప్రతిపాదనలు చెయ్యలేదు. మొత్తం జనాభాలో ముప్పై లక్షల మంది మాత్రమే దళిత వాడలలో లేకుండా ఉద్యోగ నిమిత్తం ఇళ్లను కిరాయికి తీసుకొని బయట ఉంటున్నారు. వారు ప్రొటెక్టెడ్ వాటర్ తీసుకోగలుగుతున్నారు. మిగతా వారు తీసుకోలేకపోతున్నారు. మీరు ఉపన్యాసం ఇవ్వొద్దని చెబుతున్నారు కాబట్టి అయిదు పాయింట్స్ పై డిమాండ్ చేస్తున్నాను. వంద శాతం ప్రొటెక్టెడ్ వాటర్ స్కీమ్‌కు సంబంధించి రాష్ట్రం మొత్తంలోని దళిత వాడలలో ఎప్పుడు కంప్లీట్ చేస్తారు, ఎప్పుడు ప్రతిపాదనలతో ముందుకు వస్తారు? మనకి 56 ఎస్.సి నియోజకవర్గాలున్నాయి. ఇప్పుడు అవి డీలిమిటేషన్‌లో మారిపోతున్నాయి. ఈ ఆరు నెలల్లో ఎస్.సి, ఎస్.టి నియోజకవర్గాలలో ఆ స్కీమ్‌ను ఎప్పటికి కంప్లీట్ చేస్తారు? మన సాంప్రదాయం ప్రకారం హరిజన కాలనీలన్నీ సౌత్ ఈస్ట్ కార్నర్స్‌లో ఉన్నాయి. దేశంలో, రాష్ట్రంలో ఏ గ్రామానికి వెళ్లినా అవి లో లయ్యింగ్ ఏరియాస్‌లో ఉన్నాయి. ఈస్ట్ గోదావరి, వెస్ట్ గోదావరి, నెల్లూరు, కోస్టల్ ఏరియా కాని, కృష్ణా డెల్టా గాని ఏ ప్రాంతమైనా సరే ఆ విధంగానే ఉంది. లో లయ్యింగ్ ఏరియాస్‌లో ఉండడం వల్ల పైపులలో నుండి మురికి నీళ్లు వస్తున్నాయి. ఈ విధంగా వారి ఆరోగ్యాలు పాడవుతున్నాయి.

ఉ.8.50

నేను డాక్టరుగా కోరుతున్నాను. కనెక్ట్ చేసే దగ్గర ఏ విధంగానూ పైపులలో కంటామినేటెడ్ వాటర్ కలవకుండా రక్షణ చర్యలు తీసుకోవాలి. అందుకోసం ప్రభుత్వం ట్రీట్‌మెంట్ ప్లాంట్లను ఏర్పాటు చేసి, అలా ట్రీట్‌మెంట్ చేసిన రక్షిత నీటిని దళితవాడలకు అందించాలి. ఇప్పటిదాకా 34 శాతం ప్రజలకు మాత్రమే నీటిని అందించారు. మిగిలిన 44 శాతం మంది ప్రజలుకు ఎపుడు ఇస్తారు. 26 శాతం ప్రజలకోసం తయారుచేసిన అంబేద్కర్ జీవనధార మొదటి విడత పూర్తి స్థాయిలో ఎప్పటిలోగా కేటాయించి, ఖర్చు పెడతారు. ఒకవేళ ఇవి చేయలేని పరిస్థితి ఉంటే ఆరోగ్యశ్రీ పథకం, నాందిద్వారా, ఈఎంఆర్ఐద్వారా ప్రభుత్వం నుంచి అయిదు లేక పది శాతం ఖర్చుతో అనుసంధానం చేసి ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తున్నట్లుగా 32,500 ఎస్సీ కాలనీలకు మీరు నాంది సంస్థద్వారా గానీ, ఈఎంఆర్ఐద్వారా ఇచ్చి అన్ని గ్రామాలలోని దళితవాడలకు రక్షిత నీటిని అందించాలి. డీఫ్లోరినేట్ చేసిన నీటిని అందించాలి.

(మైక్ కట్ చేయబడింది)
(మైక్ ఇవ్వాలని డా.కె.నగేష్ కోరసాగారు)

మిస్టర్ స్పీకర్ ః మీరు అడగండి కానీ, తొందరగా ముగించండి. First question should not become the last question. I am advising you. If everybody keeps questioning the chair, it will be difficult.

DR.K.NAGESH : This is an important issue Sir. నాబార్డు నిధులు మరియు ఆర్ఐడిఎఫ్ నిధులు లేకపోతే ఎస్సీ కాంపోనెంట్ నిధులు 16.2 శాతం ఎస్సీ జనాభా దామాషా పద్ధతిలో ప్రభుత్వం జారీచేసిన జీవోల ప్రకారం అందిస్తే ఒక సంవత్సరంలో ఆ పనులన్నీ పూర్తి స్థాయిలో చేయవచ్చు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ కాంపోనెంట్ నిధులు జనాభా దామాషా పద్ధతిలో ఇవ్వాల్సిన నిధులు ఇందుకోసం పూర్తి స్థాయిలో కేటాయించాలని కోరుతున్నాను.

శ్రీ టి.హరీష్‌రావు : అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైన సమస్య. కొన్ని లక్షల కుటుంబాలకు సంబంధించిన సమస్య. ఇది ఒక నియోజకవర్గానికి సంబంధించింది కాదు. అందరి సభ్యులకు సంబంధించింది. ఈ సమస్యను ప్రతి సంవత్సరం గమనిస్తున్నాం. గ్రామాలలోని ఎస్సీ కాలనీలలో సరైన తాగునీటి సౌకర్యం లేకపోవడంతో ప్రతి సంవత్సరం వర్షాకాలంలో అతిసార ప్రబలుతుండడంతో వందల సంఖ్యలో ప్రజలు చనిపోతున్నారు. అంబేద్కర్ జీవనధార పథకం ఆలోచన మంచిదే కానీ ఆచరణలో పూర్తిగా ఈ ప్రభుత్వం విఫలమైంది. ముఖ్యమంత్రిగారు మూడున్నర సంవత్సరాల క్రితం దళితవాడలలో తాగేందుకు మంచినీరు లేకపోవడం యాభై సంవత్సరాల స్వతంత్ర భారతానికి సిగ్గుచేటని చెప్పారు. అలా ముఖ్యమంత్రిగారు చెప్పిన మూడున్నర సంవత్సరాల తర్వాత కూడా వారు చెప్పిన కార్యక్రమం అమలుకు నోచుకోకపోవడంతో ఎవరు సిగ్గుపడాలి? అందుకు ఎవరు బాధ్యత వహించాలి? ముఖ్యమంత్రి గారు అప్పుడు మాట్లాడుతూ ఈ పథకంకింద 252.91 కోట్ల రూపాయలతో రాబోయే మూడు సంవత్సరాలలో పనులు చేస్తామని చెప్పారు. ముఖ్యమంత్రిగారు 253 కోట్ల రూపాయలు ఖర్చుపెడతామని చెబితే, ఈ మూడున్నర సంవత్సరాలలో మంజూరైన మొత్తం కేవలం ఇరవై నాలుగు కోట్ల రూపాయలు మాత్రమే. అందులో కూడా ఖర్చు చేసినది 21 కోట్ల రూపాయలు మాత్రమే అని చెప్పారు. ఇది పూర్తిగా అవాస్తవం, సభను పక్కదోవ పట్టిస్తున్నారని చెబుతున్నాను. 21 కోట్ల రూపాయలతో ఎక్కడ కూడా నిధులు ఖర్చు చేయలేదు. సింగిల్ పిల్లర్ ట్యాంక్‌లు నిర్మించి రక్షిత నీరు ఇస్తామని చెప్పారు. ఈ రాష్ట్రంలో ఎన్ని సింగిల్ పిల్లర్ ట్యాంక్‌లు ప్రతిపాదించారు? ఎక్కడెక్కడ వాటి నిర్మాణం పూర్తి చేశారు? ట్యాంకులు నిర్మిస్తామని చెప్పి మూడు సంవత్సరాలైనా కానీ వాటి నిర్మాణం పూర్తి కాలేదు. దానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలి. మూడున్నర సంవత్సరాలలో ట్యాంకులు నిర్మించకపోతే ఎవరికోసం పనిచేస్తున్నట్లు? సమాజంలో అత్యంత వెనుకబడినవారికి ఉద్దేశించినది ఈ పథకం. ప్రభుత్వం ఒకవైపు పెద్దఎత్తున జలయజ్ఞంలో సాగునీటికి, తాగునీటికి మేం పెద్ద పీట వేస్తున్నామని, అందుకు కావలసిన నిధులు ఇస్తున్నామని చెబుతున్నది. రెండు వందల యాభై నాలుగు కోట్ల రూపాయలు ఇస్తామని చెప్పారు కానీ ఇచ్చినది మాత్రం ఇరవై నాలుగు కోట్ల రూపాయలు. మంత్రిగారు పూర్తి అస్పష్టతతో సమాధానం చెప్పారు. ఇరవై నాలుగు కోట్ల రూపాయలతో ఈ పథకం పూర్తిగా కవర్ కాలేదని అడిగితే, రెండు, మూడు దశల్లో కవర్ చేస్తామని చెబుతున్నారు. మంత్రిగారు ఇవాళ రెండవ దశ, మూడవ దశ ఎప్పుడు ప్రకటిస్తారని అడిగితే, ఈ ప్రశ్న ఉత్పన్నం కాదని చెబుతున్నారు. ముఖ్యమంత్రిగారు 254 కోట్ల రూపాయలు ఇస్తామని చెప్పినా కానీ, ఈ పథకానికి ఇచ్చింది 24 కోట్ల రూపాయలే. మేం మీరు చెప్పేది నమ్మాలా? ముఖ్యమంత్రిగారు చెప్పేది నమ్మాలా? మీకు ముఖ్యమంత్రిగారికి కోఆర్డినేషన్ ఉందా అనే అనుమానం వస్తుంది. ఇరవై నాలుగు కోట్ల రూపాయలలో ఇరవై ఒక్క కోట్ల రూపాయలు ఖర్చు చేశామన్నారు. ఏ ఏ జిల్లాల్లో ఎంత మొత్తం ఖర్చు చేశారో వివరాలు చెప్పాలని మంత్రిగారిని కోరుతున్నాను. మెదక్ జిల్లా డీడీఆర్‌సీ మీటింగ్‌లో నేను ఈ విషయాన్ని ప్రస్తావించారు. ఈ పథకంకింద ఎక్కడా ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదు. కేవలం కొన్ని

బోరు బావులకు మోటార్లు బిగించారు తప్ప ఒక్క ట్యాంక్ కూడా కట్టలేదు. మంత్రిగారూ, తప్పు జరిగితే బేషరతుగా ఒప్పుకోండి.

శ్రీ పిన్నమనేని వెంకటేశ్వరరావు : అధ్యక్షా, ఎస్సీ కాలనీలలోని ప్రజలకు తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకొని అంబేద్కర్ జీవనధార కార్యక్రమాన్ని ముఖ్యమంత్రిగారు అనౌన్స్ చేయడం, దానికి సంబంధించి ఇందాక గౌరవసభ్యులు చెప్పినట్లుగా 93.34 కోట్ల రూపాయలు నాబార్డుకింద మంజూరు చేయడం జరిగింది. కానీ, ఇప్పటిదాకా ఏమీ జరగలేదని హరీష్‌రావుగారు, నగేష్‌గారు చెబుతున్నారు. ఇందులో 1467 ఆవాసాలను ఈ కార్యక్రమంకింద తీసుకోవడం జరిగింది. అందులో 49 ఆవాస ప్రాంతాలు వేరే కార్యక్రమంలో కవర్ కావడంతో వాటిని ఈ కార్యక్రమంనుంచి మినహాయించడం జరిగింది. మిగిలిన 1419 ఆవాస ప్రాంతాలలో పనులు మొదలుపెడితే దానిలో 328 పనులు పూర్తయ్యాయి. 195 పనులు టెండరు దశలో ఉన్నాయి. ఇందులో కొంత ఆలస్యమైన మాట వాస్తవమే. 2007లో మంజూరు చేసినప్పటికీ టెక్నికాలిటీలలో కొద్దిగా ఇబ్బంది ఉండడం, డిజైన్‌లో వచ్చిన ఇబ్బందులవల్ల వాటిని నిర్మించడానికి ఎవరూ ముందుకు రాకపోవడంతో శాఖలో అమలుపరచడంలో ఆలస్యమైంది. ఈ విషయమై ఎస్‌ఈలతో సమీక్షించి వాటిని పూర్తి చేయడానికి వాటి డిజైన్‌ను మార్చి అక్కడున్న పరిస్థితులకు అనుగుణంగా మార్చుకొని పనులుచేయడానికి ఆదేశాలు ఇవ్వడం జరిగింది. దానికి అనుగుణంగా పనులు చేపట్టడం జరిగింది. దానికి గాను 1216 ఆవాస ప్రాంతాలలో పనులు ప్రారంభమయ్యాయి. ఈ పనులన్నీ జనవరి నాటికి పూర్తవుతాయి. టెండరు దశలో ఉన్న 195 పనులు కూడా ప్రారంభించి డిసెంబర్ 2009 నాటికి పూర్తి చేయాలని చూస్తున్నాం . ఇవి పూర్తి అయితే నాబార్డు మొదటిదశ కింద ప్రారంభించిన పనులు పూర్తవుతాయి.

గౌరవసభ్యులు శ్రీ నగేష్‌గారు చెప్పినట్లుగా 32520 ఎస్సీ ఆవాస ప్రాంతాలు రాష్ట్రంలో ఉన్నాయి. అందులో 11113 ఆవాసాలను ఇంతకు ముందు ముఖ్యమంత్రిగారు చెప్పినట్లుగా ఇప్పటికే కవర్ అయ్యాయి. ఇంకా మిగిలి ఉన్న 21,540 ఆవాస ప్రాంతాలను కవర్ చేసేందుకు ముఖ్యమంత్రిగారు 2005లో నిర్ణయం తీసుకున్నారు. 2005 నుంచి ఇప్పటివరకు మధ్యలో వివిధ కార్యక్రమాల కింద కనెక్ట్ అయిన 8857 ఆవాస ప్రాంతాలు ఉన్నాయి. ఇంకా మిగిలిపోయిన 12,540 ఆవాస ప్రాంతాలు ఉన్నాయి. అందులో 6873 ఆవాస ప్రాంతాలను అంబేద్కర్ జీవనధార కింద కానివ్వండి, ఏఆర్‌డబ్ల్యుఎస్ లో ఎస్సీ లొకాలిటీలకు ఇచ్చేది కానివ్వండి, ఆన్ గోయింగ్ ప్రోగ్రామ్స్‌లో కానివ్వండి, ప్రాజెక్టుల విషయంలో కానివ్వండి మొత్తం 6,873 ఆవాస ప్రాంతాలలో ఈ పనులు జరుగుతున్నాయి. దీనికి గాను 489.26 కోట్ల రూపాయలతో పనులను పూర్తిగా టేకప్ చేసి జరుగుతున్నాయి. దీనిద్వారా 57,34,000 మంది ఎస్సీ జనాభా కవర్ అవుతున్నారని గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను. అలాగే ఎస్సీ కాంపొనెంట్ కింద ఎస్సీలకే ఇవ్వాలని గౌరవసభ్యులు చెప్పారు. ప్రభుత్వం ఇంతకు ముందు ఇచ్చిన, గత అసెంబ్లీలో ఆమోదించిన ప్రకారం ఎస్సీ ప్రాంతాలలో 16.6 శాతం నిధులను ఖచ్చితంగా ఖర్చు పెడుతున్నాం . దీనికి సంబంధించిన నిధులు ఇప్పటికే కేటాయించడం, ఆ పనులు చేపట్టడం జరిగింది. అన్ని విధాలా ఇంకా 5,667 ఎస్సీ ఆవాస ప్రాంతాలకు నీటి సౌకర్యం ఇవ్వాల్సి ఉంది. దీనికి సంబంధించి 600 కోట్ల రూపాయల వ్యయం అవుతుంది. రానున్న కాలంలో తీసుకొనే కార్యక్రమాల్లో మిగిలిన ఆవాస ప్రాంతాలను కూడా కవర్ చేస్తామని గౌరవసభ్యులు ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను.

ఉ.9.00

మిస్టర్ స్పీకర్ : దేముడు గారూ, మీరు చాలా స్పెసిఫిక్‌గా ఒకటి, రెండు విషయాలు ఉంటే చెప్పండి.

శ్రీ జి.దేముడు (చింతపల్లి) : అధ్యక్షా, ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాలు దాటి 5 సంవత్సరాలు కావస్తున్నది. ఎస్సీ, ఎస్టీల డ్రింకింగ్ వాటర్‌కు సంబంధించి ఈ సభలో చెప్పిన సమాధానానికి నిజంగా గ్రౌండ్‌లో జరుగుతున్న దానికి చాలా తేడా ఉంది. ఈ రోజు ఎస్సీలతోపాటు ఎస్టీలు కూడా మారుమూల ప్రాంతాల్లో స్వచ్ఛమైన మంచి నీళ్లు దొరక్క అనేక జబ్బులు వచ్చి చనిపోతున్నారు. ఇదే సభలో చాలా సార్లు ప్రశ్నించినా తెల్లారేసరికి మీకు ఏర్పాటు చేస్తామని చెప్పి ఇప్పటి వరకూ మారు మూల ప్రాంతంలో పైసా కూడా ఖర్చు పెట్టలేదు. తమ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను. కలుషిత నీరు వల్ల దోమల ద్వారా జబ్బులు వస్తున్నాయి. నన్ను కూడా విడచి పెట్టలేదు. తమ ద్వారా నేను మంత్రి గారిని అడిగేదేమంటే నా నియోజక వర్గంలో నాతవరం మండలం చౌడు పంచాయతీలో ఇప్పటికి మూడు సంవత్సరాలు అయింది. రు.2 కోట్ల 15 లక్షలు మంచి నీళ్లకు మంజూరు చేశామన్నారు. స్థానిక అధికారులకు ఎక్కడెక్కడ పరిస్థితి ఎలా ఉందో నేను స్వయంగా చూపించాను. ఇప్పటికీ కూడా ఆ స్కీమును ఇంప్లిమెంట్ చేయలేదనే విషయం వాస్తవమా? కాదా? అలాగే మారు మూల ప్రాంతాలకు ఇప్పటి వరకూ ఎటువంటి మంచినీటి సౌకర్యం కల్పించలేదనే మాట వాస్తవం కాదా అని అడుగుతున్నాను.

శ్రీ సున్నం రాజయ్య (భద్రాచలం): అధ్యక్షా, దళిత వాడల్లో, నా నియోజక వర్గంలో మొన్న కురిసిన భారీ వర్షాలకు కూనవరం టేకులబోరు, శ్రీరాం నగర్ అనే దళిత వాడల్లో ఎక్కడా మంచి నీరు లేదు. వాగులలో నీరు త్రాగటం వలన డయేరియా, మలేరియా వంటి రకరకాల జబ్బులతో బాధపడుతున్నారు. మొత్తం 75 దళిత వాడల్లో మంచి నీళ్లు లేవు. ఒక్కవాడలోకూడా స్కీము లేదు. మొత్తం 35 గ్రామాలలోని దళిత వాడలలో వాటర్ స్కీము ఫెయిల్ అయింది. ఇంకా చాలా గ్రామాల్లో మంచి నీటి స్కీములు ఎక్కడా లేవు.

శ్రీ ఎల్.రాజారావు (పాడేరు) : అధ్యక్షా, రాష్ట్రంలో చాలా గ్రామాల్లో త్రాగడానికి మంచి నీళ్లు లేవు. అంబేద్కర్ జీవనధార పథకం ద్వారా త్రాగునీటికి సంబంధించి కేటాయించిన రు.2405.77 కోట్లు , ఏయే ప్రాంతాల్లో ఖర్చు చేశారో వాటి వివరాలను తెలపాలని, గిరిజన ప్రాంతాల్లో త్రాగు నీటికి సంబంధించి పాడేరు ఐటిడిఎ నుంచి పంపిన ప్రతిపాదన ప్రభుత్వానికి అందిందా లేదా వీటికి సంబంధించిన వివరాలు తెలపాలని కోరుతున్నాను.

MR.SPEAKER: Nagesh garu, would you like to ask anything? After that, the Minister will reply and then, it will be over. కిషన్‌రెడ్డి గారూ మీరు కూర్చోండి.

డా.కె.నగేష్ (ఆలేరు): సార్ మంత్రి గారు సమాధానం చెప్పని విషయం గురించే అడుగుతున్నాను. లోతట్టు ప్రాంతాల్లో ఎస్సీ హ్యాబిటేషన్లలో ఏ రకంగా ప్రొటెక్టెడ్ వాటర్ ఇస్తారు? దానికి డ్రైనేజీ క్లియరెన్స్ ఏ విధంగా సాల్వ్ చేస్తారో చెప్పాలని అడిగాను, దానికి మంత్రి గారు సమాధానం చెప్పలేదు. దానికి సమాధానం చెప్పాలని కోరుతున్నాను. రెండవ విషయం మంత్రి గారు చెప్పినట్లుగా ప్రభుత్వం ARWS స్కీము గానీ వరల్డ్ బ్యాంకు స్కీము గానీ, ఇంకేదన్నా స్కీము గానీ ఉంటే వాటిలో కవర్ అయి ఉంటాయని అంటున్నారు. మా నియోజక వర్గంలో గానీ, మా జిల్లాలో గానీ మాకు ఆలేరు ప్రాజెక్ట్ క్రింద రు.80 కోట్లు మంజూరు అయ్యాయి.

సంవత్సరం దాటి పోయింది. కానీ ఇప్పటి దాకా పనులకు సంబంధించి కనీసం శంకుస్థాపన కూడా జరగలేదు. ఎప్పుడు ప్రారంభం చేస్తారని అడుగుతున్నాను. అదే విధంగా జమ్మికుంట దగ్గర డబ్బులు రు.10 కోట్లు మంజూరు అయ్యాయి, అవి ఇంత వరకూ రాలేదు. దొమ్మాటలో కూడా అదే పరిస్థితి. మెదక్ జిల్లాలో రు.100 కోట్లకు సంబంధించి కూడా అదే పరిస్థితి. డబ్బులు మంజూరు చేసి కూడా పనులు ప్రారంభం కాకపోతే ఆ హ్యాబిటేషన్లలో నీళ్లు ఏ విధంగా త్రాగుతారు?

MR.SPEAKER : That is enough. Minister will cover all the aspects.

శ్రీ పిన్నమనేని వెంకటేశ్వరరావు : గౌరవ సభ్యులు చెప్పింది ST ఐటిడిఎ కి సంబంధించి RWS డిపార్టుమెంటు నుంచి డబ్బులు కేటాయించడం జరుగుతున్నది.

(లేదు, లేదు అని గౌరవ ప్రతిపక్ష సభ్యులు అన్నారు)

శ్రీ సున్నం రాజయ్య : ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఈ నాలుగు సంవత్సరాల్లో మా నియోజక వర్గానికి ఏమీ ఖర్చు పెట్టలేదు.

మిస్టర్ స్పీకర్ : మీరు కూర్చోండి. Let him complete, వారిని చెప్పనీయండి. మీరు ఖర్చు పెట్టలేదని చెబుతున్నారు, దానికి మంత్రి గారు సమాధానం చెబుతారు.

శ్రీ పిన్నమనేని వెంకటేశ్వరరావు : ఎస్టీ కాంపొనెంట్ క్రింద ఏయే ఐటిడిఎ ఏరియాకు ఎంతెంత ఇచ్చారనే విషయం ప్రస్తుతం నా దగ్గర లేదు కానీ గౌరవ సభ్యులకు నేను పంపిస్తాను. దేముడు గారు చెప్పింది గానీ, రాజారావు గారు చెప్పింది గానీ పంపిస్తాను. రాజయ్య గారు చెప్పిన పనులకు సంబంధించి నోట్ చేసుకోవడం జరిగింది. తప్పకుండా దానికి సంబంధించిన పనులకు వెంటనే చర్యలు తీసుకోవడం జరుగుతుంది. గౌరవ సభ్యులు నగేష్ గారు చెప్పినట్లుగా రూరల్ ఏరియాల్లో డ్రైనేజీకి ఇబ్బందులు ఉన్నాయని చెబుతున్నారో వారు చెప్పిన ఏరియాలు పూర్తిగా పరిశీలించడం జరుగుతుంది. దానికి సంబంధించి ఏ రకమైన చర్యలు తీసుకోవాలో చెబుతాము. తరువాత ఆలేరుకి సంబంధించిన పనులు చేపట్టలేదని చెప్పారు. డబ్బు ఇంతకు ముందే కేటాయించడం జరిగింది. కాబట్టి ఆ పనులు కూడా తొందరలోనే చేపట్టడం జరుగుతుందని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. నేను గౌరవ సభ్యులకు మనవి చేసేది ఒక్కటే, వారు చెప్పినట్లుగా అంబేద్కర్ జీవనధార క్రింద ఏయే జిల్లాలలో ఎంతెంత కేటాయించామో మొత్తం లిస్టు నా దగ్గర ఉంది. చదవమని చెబితే అవన్నీకూడా చదవడానికి మీరు అవకాశం ఇస్తే చదువుతాను. లేదంటే గౌరవ సభ్యులకు నేను సబ్మిట్ చేయడం జరుగుతుంది.

మిస్టర్ స్పీకర్ : లిస్టు వారికి ఫర్నిష్ చేయండి.

శ్రీ పిన్నమనేని వెంకటేశ్వరరావు : ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, ఈ పనులు శాంక్షన్ చేయడంలో దాదాపు రు.5147 కోట్లతో ఈ నాలుగున్నర సంవత్సరాల్లో పనులు టేకప్ చేయడం జరిగింది. ఇంతకు తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు చేసిన దానికంటే రెండింతలు ఎక్కువగా చేస్తున్నాం, అలాగే ఖర్చు కూడా వారి కంటే ఎక్కువగానే చేస్తున్నాం. హరీష్‌రావు గారు తెలంగాణాలో ఖర్చు పెట్టడం లేదు, ఆంధ్రలోనే ఎక్కువ ఖర్చు పెడుతున్నారని నిన్న సమావేశంలో ప్రశ్నించారు. దానికి గానూ ఈ 5 సంవత్సరాల

కాలంలో రాజశేఖర్‌రెడ్డి గారి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత దాదాపు 45 శాతం నిధుల్ని తెలంగాణా ప్రాంతంలో ఖర్చు చేయడం జరిగింది. కేవలం రు.800 కోట్లు తెలుగుదేశం ప్రభుత్వం కాలంలో ఖర్చు పెడితే, ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రు.2851 కోట్లు తెలంగాణా ప్రాంతంలో ఖర్చు పెట్టడం జరిగింది. ఈ రకంగా ప్రభుత్వం అన్నీ రకాలుగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని నేను గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. ఎస్సీ ఏరియాల్లో రానున్న రెండు, మూడు సంవత్సరాల కాలంలో పనులు చేపట్టడానికి ప్లానింగ్ చేపట్టాము. పనులన్నీ సకాలంలో చేపట్టడానికి సకాలంలో చర్యలు తీసుకోవడానికి గౌరవ ముఖ్యమంత్రి గారు డిపార్టుమెంట్లతో చర్చించి ఎక్కువ మోతాదులో పనులన్నీ పూర్తి చేయడానికి చర్యలు చేపట్టడం జరిగిందని నేను గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

(అంతరాయం)

MR.SPEAKER: He is only passing on the information. Please sit down. He has only mentioned the category of funds allocated. Now please sit down. Question No.9550.

(INTERRUPTIONS)

Kindly cooperate. Please be seated . మీరు అడిగిన దాని మీద ప్రభుత్వం 45 శాతం నిధులు ఖర్చు పెట్టారని చెప్పారు. Kindly understand, it is already 20 minutes over.

(అంతరాయం)

You want to register your protest. సరే నర్సింహయ్య గారూ, మీ నిరసన తెలపండి.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, మంత్రి గారు నల్గొండ గురించి, తెలంగాణా మొత్తం గురించి చెబుతున్నారు. కానీ వారు చెబుతున్న దాంట్లో స్పష్టత లేదు. ఎస్సీ, ఎస్టీలకి సంబంధించి నోడల్ ఏజెన్సీ ద్వారా 16 శాతం పైన వస్తే రు.16000 కోట్లు వస్తుంది. వాళ్ల మంచి నీళ్లు వాళ్లకు వస్తాయి.

ఉ.9.10

శ్రీ నోముల నర్సింహయ్య : వాళ్ల మంచినీళ్లు వాళ్లకు వస్తాయి సార్. మన దయాదాక్షిణ్యాలు వాళ్లకు అవసరం లేదు. మన నిధులు అవసరం లేదు. అందుకోసం, ప్రభుత్వం ఆ చర్య వైపు కూడా, ఆ పని వైపు కూడా పోకపోవడం చాలా బాధాకరం సార్. రెండవ అంశం ఏమంటే అంబేద్కర్ జీవన ధారకు సంబంధించి 85 శాతం కేంద్ర ప్రభుత్వ నిధుల్లో నీళ్లు పెట్టాల్సింది 15 శాతం అని నేను అనుకుంటున్నాను. ఎంత వచ్చింది, ఎంత ఖర్చు పెట్టాము, అంబేద్కర్ జీవన ధార అని అంబేద్కర్ పేరు పెట్టారు, అది నిర్జీవ ధార అయ్యింది సార్. ఈ రోజు ఎస్సీ ఎస్టీలకు సంబంధించి త్రాగునీరు లేక రోగాలతో అల్లాడుతున్నారు. ఇది మాత్రం వాళ్లకు పట్టడం లేదా? డబ్బు ఖర్చుపెట్టి యుటిలైజేషన్ సర్టిఫికెట్ ఇప్పటిదాకా ఇవ్వలేకపోయినారు సార్. తమరు పోయినసారి హామీనిచ్చారు, మంత్రి గారు వచ్చి స్వయంగా మా దగ్గర మీటింగ్ పెట్టారు. ఈ రోజు వరకు కూడా నాకు కట్టంగూరు, నకిరేకల్, కేతిపల్లికి రెండున్నర కోట్ల రూపాయలిస్తే సరిపోతుంది. డబ్బు రు. 8 కోట్లు మంజూరయ్యింది. కనీసం డబ్బు ఖర్చుపెట్టలేని యంత్రాంగం వున్నది అంటే ఈ ప్రభుత్వం ఏం చేస్తుంది? మేము అన్ని రకాలుగా అల్లాడుతుంటే, మేము తెలంగాణకు ఖర్చుపెట్టామంటే, కాగితాల మీద ఖర్చుపెట్టారా సార్? మంచి నీళ్లు దొరకడం లేదు, పేదలు అల్లాడుతున్నారు. అందుకని ప్రభుత్వం ఈ రకమైన పరిస్థితిని తేవడాన్ని సీపీఎం పార్టీగా మేము నిరసిస్తున్నాం సార్.

శ్రీ ఈటెల రాజేందర్ : అధ్యక్షా, మీకు తెలుసు, ఈ అంశం అందరు సభ్యులకు కావాల్సిన అంశం. Most of the diseases are water-born diseases. ఏ వర్గానికి సంబంధించిన వాళ్లకు డిసీజెస్ వస్తాయి అధ్యక్షా? ఎక్కువగా గిరిజన, హరిజన ప్రాంతాల్లోని వారికి వస్తాయి. మేము మొన్నపోయి మంత్రి గారిని కలిసాము. ఆర్‌డబ్ల్యుఎస్ స్కీము క్రింద ఒక్క రూపాయి కూడా మంజూరు చేయడానికి మంత్రి గారి దగ్గర డబ్బులు లేవు. బాధాకరమైన విషయమేమంటే హరిజన కాలనీల్లో బోర్లు వేయడానికి కూడా లేవు. బోర్లు వేయడానికి కూడా చేతులెత్తేశారు. ఇది వాస్తవం అధ్యక్షా, మంత్రి గారు కూడా చెప్పాలిది. అందుకనే ఈ సమస్య తక్షణమే పరిష్కరించాలని మేము కోరినప్పటికీ, మంత్రి గారి సమాధానం అందుకు అనుగుణంగా లేదు కాబట్టి, జీవన ధార పథకానికైనా ప్రభుత్వం డబ్బుల కేటాయింపులు కేవలం అంకెల రూపంలో చూపించిందే తప్ప, కేటాయింపులు చేసినట్లుగా ప్రకటిస్తుందే తప్ప, ఆచరణలో ఎక్కడా సాధ్యం కాలేదు. అందుకనే ప్రభుత్వ మొండివైఖరికి నిరసనగా మా తెలంగాణ రాష్ట్రసమితి ప్రొటెస్ట్ చేస్తోంది.

డా. నాగం జనార్థన రెడ్డి : అధ్యక్షా, ఆదర్శ గ్రామాలని పెట్టినారు....

MR. SPEAKER : Are you registering your protest on this?

డా. నాగం జనార్థనరెడ్డి : అవును సార్. ఆదర్శ గ్రామాలని పెట్టినారు. కానీ ఎస్సీ, ఎస్టీ కాలనీలకు కూడా ఇవాళ నీళ్లు ఇచ్చే పరిస్థితిలో ఈ ప్రభుత్వం లేదు. కేంద్రం నుంచి వచ్చే నిధులు తీసుకురావడంలో కూడా ఈ ప్రభుత్వం విఫలమైపోతూ వుంది. ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు. పంచాయితీరాజ్‌కు ఇప్పుడు ముగ్గురు మంత్రులైనారు, ఇంతకుముందు ఒక్క మంత్రే అన్నీ చేసేవారు. ముగ్గురైనా కూడా చిన్న శాఖలను కూడా నడపలేని అసమర్థత ఈ రోజు వీళ్లకు వచ్చింది. ఇవాళ మేము ఈ ప్రభుత్వాన్ని ఒక్కటే డిమాండ్ చేస్తున్నాం, మా నిరసన తెలియజేస్తున్నాం. ఆదర్శ గ్రామాలన్నారు, మరి ఎన్ని ఎస్సీ, ఎస్టీ వాడలకు నీళ్లిచ్చారు, ఎన్నిటికి సాంక్షన్స్ ఇచ్చినారు, ఎంత డబ్బు ఖర్చుపెట్టినారు, ఈ రోజు కనీసం ఎస్సీ కాంపొనెంట్ అన్నా ఖర్చుపెట్టలేని పరిస్థితిలో వీళ్లున్నారు. అ డబ్బును కూడా డైవర్ట్ చేస్తున్నారు, వీళ్లను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నందుకు తెలుగుదేశం పార్టీ తరపున నిరసన తెలియజేస్తున్నాం.

శ్రీ చాడా వెంకట రెడ్డి : అధ్యక్షా, పేరేమో చాలా బ్రహ్మాండంగా అంబేద్కర్ జీవన ధార అని రాజ్యాంగ నిర్మాతల్లో ప్రధానుడైనటువంటి అంబేద్కర్ పేరు పెట్టారు. నిజంగా చట్టాలు ఏ రకంగా అమలవుతున్నాయనేది దీనివల్ల అర్థమవుతోంది. ఇవాళ్టికి కూడా ఎస్సీ తండాల్లో, మారుమూల తండాల్లో, చింతపల్లి వంటి నియోజకవర్గాల్లో అసలు టెండర్లకు సంబంధించి లీడ్ ఇవ్వడంలో, దానికి సంబంధించి పనులు చేపట్టడంలో, ఎస్సీ వాడలలో పనులు చేపట్టడంలో, అసలు టెండర్లు పిలవడానికి రేట్లు రకరకాల సమస్యలు.. వుండు ఒక దగ్గరుంటే మందు ఒక దగ్గర రాస్తున్నట్లుగా.. ఇప్పుడు మేము చూస్తున్నాము. దీని విషయంలో సంబంధిత శాఖా మంత్రి గారు లేదా ఆ శాఖకు సంబంధించిన అధికారులు నిర్లక్ష్యమైనటువంటి వైఖరితో వున్నారు. టెండర్లు పిలిస్తే ఎవరూ రాలేనటువంటి పరిస్థితి, ఎవరూ వెయ్యలేనటువంటి పరిస్థితి, దానివల్ల పనులు కాకుండా పోతున్నాయి, ఒక రకంగా నిధులు మురిగిపోతున్నాయి, ఎస్సీ, ఎస్టీ తండాలలో నిధులు ఖర్చు చేయనటువంటి పరిస్థితి ఏర్పడుతోంది. అందువల్ల దీనికి సంబంధించి ఎక్కడ లోపముంది, ఎట్లా సరిచేయాలి అనే విషయంలో విఫలమవుతున్నారు. గత సమావేశాల్లో ఇదే విషయాన్ని చెప్పి నేను వాకౌట్ చేసే పరిస్థితి వుంది. చాలావరకు వాటర్ సప్లై స్కీములలో టెండర్లు ఫైనలైజ్ కావడం లేదు, పనులు చేపట్టడం లేదు. అందులో

కూడా మారుమూల ఎస్సీ, ఎస్టీ తండాలలో పనులు నిలిచిపోయాయి. అందువల్ల పేద వర్గాల వారికోసం ప్రవేశపెట్టిన అంబేద్కర్ పేరుతో వున్నటువంటి జీవన ధార పథకానికే ఈ రకమైన గతి పడితే, మరి మిగతా పథకాలకు ఏం గతిపడుతుంది అన్న కనీస ఆలోచన లేకపోవడం, కనీసం పరిపక్వత లేకపోవడం, ఆ పరిజ్ఞానం గురించి ఆలోచించకపోవడం చాలా అన్యాయంగా వుంది. అందువల్ల సీరియస్‌గా ఈ ఎస్సీ, ఎస్టీ తండాలలో ఇప్పటివరకు ఏవైతే పనులు మంజూరయ్యాయో, తక్షణమే ఎప్పుడు చేపడతారనేది మంత్రి గారి నుంచి సమాధానం సరిగ్గా రానందుకు సీపీఐ పార్టీ నుంచి ప్రొటెస్ట్ చేస్తున్నాము.

శ్రీ జి. కిషన్‌రెడ్డి : అధ్యక్షా, గతంలో కేంద్రంలో అధికారంలో వున్నటువంటి ఎన్డీయే ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశపెట్టడం జరిగింది. అందులో, వాల్మీకి అంబేద్కర్ ఆవాస్ యోజన గాని, ప్రధానమంత్రి సడక్ యోజన గాని, నేషనల్ హైవే గాని, అందులో స్వజల ధార అనే పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. స్వజల ధార వున్నప్పుడు మన రాష్ట్రానికి కూడా అనేక వందలాది కోట్ల రూపాయలిచ్చి స్వజల ధార పథకం సక్సెస్‌ఫుల్‌గా జరిగింది. ప్రస్తుత యూపీఏ ప్రభుత్వం వచ్చిన తరువాత, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చిన తరువాత 'జీవన ధార' అని ఈ పథకం పేరు మార్చారు. కానీ ఎక్కడ కూడా ఈ పథకం సక్సెస్ కావడం లేదు. కానీ ఎందుకో ఏమో, కేంద్ర ప్రభుత్వం పథకాలు మార్చారు, దానితో పని కూడా పోయింది. ప్రధానంగా దళిత వాడల్లో త్రాగునీటికి సంబంధించిన అంబేద్కర్ జీవన ధార పథకాన్ని నిర్వీర్యం చేస్తున్నారు, సక్సెస్‌ఫుల్ కావడం లేదు, ఈ ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిరసనగా మేము నిరసన వ్యక్తం చేస్తున్నాము.

శ్రీ ఎల్. రాజారావు(పాడేరు) : అధ్యక్షా, త్రాగునీరుకు సంబంధించి మంత్రిగారు ఇచ్చిన జవాబులో స్పష్టత లేదు. ఒకేఒక్క ఉదాహరణ చెబుతాను. నా నియోజకవర్గంలో పాడేరు మేజర్ పంచాయితీ. దానికి సంబంధించి ఒక వాటర్ స్కీముంది. ఆ వాటర్ స్కీము పాడై నెల రోజులవుతోంది. ఆర్‌డబ్ల్యూఎస్‌కు సంబంధించి గాని, ఐటీడీఏకు సంబంధించి గాని డబ్బులు లేక అది మరమ్మత్తులు చేయకుండా అలా ఆగిపోయింది. దాదాపు ముప్పై వేల మంది జనాభా వున్నారు. మరి దానికి సంబంధించి ఆర్‌డబ్ల్యూఎస్‌కు నిధులున్నట్లైతే కనీసం రిపేర్లు ఎందుకు చేయలేకపోతున్నారు? పాడై నెలరోజులవుతుంది. దీనికి సంబంధించి విశాఖ ఏజెన్సీలో, ఐటీడీఏ పరిధిలో మొత్తం 11 మండలాలుంటాయి, ఇది మొత్తం ట్రైబల్ ఏరియా. దానికి సంబంధించి ప్రభుత్వం ప్రతిపాదనలు కోరగా, రు. 21 కోట్లతో ప్రతిపాదనలు పంపించడం జరిగింది. ఆ విధంగా పంపిస్తే, ఇప్పటిదాకా ఏ మేరకు నిధులు విడుదలయ్యాయి, ఎంత నిధులు విడుదల చేసారు, ఈ నిధులు ఎప్పుడు విడుదల చేస్తారు, అసలు త్రాగునీరు అక్కడ అవసరం లేదా? ఈ విధంగా త్రాగునీటి సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసింది, గిరిజన ప్రాంతాలు కాబట్టి ప్రభుత్వం వివక్ష భావంతో చూస్తోంది. కాబట్టి, మీరు డైరెక్షన్ ఇవ్వాలి అధ్యక్షా. త్రాగునీరు లేక, త్రాగునీరు సదుపాయం లేక వేలాదిమంది ప్రజలు చనిపోతున్నారు. వ్యాధులతో బాధ పడుతున్నారు, జ్వరాలు అదుపులోకి రావడం లేదు. గిరిజన ప్రాంతాల్లో నిధులు కేటాయించడం లేదు, త్రాగునీటికి సంబంధించి ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది కాబట్టి, వీటికి నిరసనగా బహుజన సమాజ్‌వాదీ పార్టీ తరపున నేను వాకౌట్ చేస్తున్నాను అధ్యక్షా.

శ్రీ పిన్నమనేని వెంకటేశ్వరరావు : అధ్యక్షా.. ఇందాక నేను మనవి చేసినట్లుగా, ట్రైబల్ వెల్ఫేర్ డిపార్టుమెంట్ క్రింద ఈ తాండాల్లో ఏవైతే పనులు చేయించాలో, వాటికి సంబంధించి తాండాల్లో ఆర్‌డబ్ల్యూఎస్ డిపార్టుమెంట్ పనులు చేపడుతుంది. కానీ ఎస్టీ సబ్‌ప్లాన్ ఏరియాల్లో ఐటీడీఏ పనులు చేపట్టాలి. దానికి గాను రు. 25 కోట్లు ట్రైబల్ ఏరియా క్రింద ఐటీడీఏలకు ఇవ్వడం జరిగింది. తప్పకుండా ఈ ఎస్టీ

ఏరియాల్లో, ఐటీడీఏ డిపార్టుమెంట్ నుంచి ట్రైబల్ వెల్ఫేర్ క్రింద పనులు చేపట్టడం జరుగుతుంది. అలాగే నాగం జనార్ధనరెడ్డి గారు మాట్లాడుతూ.... మిగతా సభ్యులు మాట్లాడినదైతే వాళ్లందరూ కూడా కొత్తగా వచ్చారు కాబట్టి తప్పులేదు. వాళ్లడిగినవన్నీ తప్పకుండా నోట్ చేసుకున్నాం, ఆపరిస్థితులన్నీ పరిశీలిస్తాం. కానీ గత ప్రభుత్వంలో ఆయన పంచాయితీరాజ్ శాఖామంత్రిగా వుండి, ఈ కార్యక్రమాలన్నీ కూడా ఆయన ప్రభుత్వంలో ఎందుకు చేపట్టలేదో ఆయనే వివరించాల్సిన పరిస్థితి వుంది. ఆయన సంగతి చెప్పుకోకుండా వూరికే మేము పనులు చేయడం లేదు, ఎస్సీ, ఎస్టీ ఏరియాలను వదిలేశారు అని చెబుతున్నారు. మేము ఇంతకుముందు చెప్పినట్లుగా ఈ అయిదు సంవత్సరాల కాలంలో రు. 5,150 కోట్లు మేము ఖర్చు పెడితే, వీళ్లు గత ప్రభుత్వంలో 5 సంవత్సరాల కాలంలో కేవలం రు. 2, 050 కోట్లు మాత్రమే ఖర్చుపెట్టారు. దీనికి గాను... ఇంతకుముందు హరీశ్‌రావు గారికి కూడా చెప్పాను. తెలంగాణ ఏరియాలో ఎంత ఖర్చుపెట్టారని. వాళ్ల హయాములో తెలంగాణ ప్రాంతానికి ఖర్చు పెట్టింది రు. 858 కోట్లు. ఈ రకంగా మిగతా సభ్యులు చెప్పింది మాత్రం మేము తప్పకుండా నోట్ చేసుకుంటాము, తప్పకుండా చర్యలు తీసుకుంటాము, కానీ తెలుగుదేశం పార్టీ వారికి మాత్రం మాట్లాడేందుకు గాని, అడిగేందుకు గాని అర్హత లేదని మీ ద్వారా మనవి చేసుకుంటున్నాను.

ఉ. 9.20

## ప్రైవేటు సెక్యూరిటీ ఏజెన్సీలచే కార్మిక చట్టాల ఉల్లంఘన

ప్రశ్న నెం.32(9550)

Sri P. D. Manikya Varaprasada Rao(Tadikonda) - Will the Minister for Labour, Employment, Factories & Boilers be pleased to state:

a) whether it is a fact that many private security agencies are functioning in main cities in the State;
b) whether it is a fact that some of those agencies are violating Labour Laws; and
c) if so, the steps taken by the Government in this regard?

**MINISTER FOR LABOUR, EMPLOYMENT, FACTORIES & BOILERS (SRI G. VINOD)**

a) Yes Sir.
b) & c) No, Sir. However, some complaints received are being enquired into.

శ్రీ డి. మాణిక్య వర ప్రసాదరావు: అధ్యక్షా, గ్రామీణ ప్రాంతాల్లోని యువకులు సెక్యూరిటీ ఏజెన్సీల ద్వారా అర్బన్ ప్రాంతాలలో ఉద్యోగాలు దొరుకుతాయని చాలా ఆశ పెట్టుకుని వస్తున్నారు. వీళ్ళల్లో బాగా చదువుకున్న యువకులు కూడా వుంటున్నారు. ఇక్కడ సెక్యూరిటీ ఏజెన్సీల మీద ప్రభుత్వానికి నియంత్రణ లేకపోవడం వల్ల నిరుద్యోగులు చాలా ఇబ్బందులకు గురౌతున్నారు. వారికి సరైన శాలరీలు రావడం లేదు. వారికి రావలసిన ESI, PF మొదలైన బెనిఫిట్స్ రావడం లేదు. వాళ్ళను ఎలా రిక్రూట్ చేస్తున్నారు? ఎలా రిక్రూట్‌మెంట్ జరుగుతోందో అర్థం కావడం లేదు. దీనికి సంబంధించి లేబర్ డిపార్ట్‌మెంట్ తీసుకుంటున్న చర్యలు ఏమిటో మంత్రి గారు వివరించడం లేదు? వందలాది మంది పేద విద్యార్థులు ముఖ్యంగా దళితులు,ఎస్సీ, ఎస్టీ , బీసీ విద్యార్థులు, గ్రామీణ ప్రాంతాల్లో బ్రతకలేని వారు ఈ సెక్యూరిటీ ఏజెన్సీలకు వస్తున్నారు. వీరి సర్టిఫికెట్స్‌ను అంటే 10 వ తరగతి, డిగ్రీ సర్టిఫికేట్లను ఏజెన్సీలు తమ వద్ద వుంచుకుని ఉద్యోగాలు ఇస్తున్నారు. ఈ ఏజెన్సీలు ప్రభుత్వం ద్వారా కాంట్రాక్ట్ తీసుకుని నిరుద్యోగులకు ఒక వెయ్యి రూపాయలో, పదిహేను వందలో శాలరీ ఇవ్వడం వలనా వీరు దుర్భరమైన జీవితం గడుపుతున్నారు. మానవ

హక్కుల ఉల్లంఘన జరుగుతోంది ఈ విషయంలో వాళ్ళు చాలా దౌర్భాగ్యకరమైన జీవితాన్ని గడుపుతున్నారు. లేబర్ డిపార్ట్‌మెంట్ ఈ విషయంలో ఏమైనా కఠిన చర్యలు తీసుకుంటున్నదా? రాష్ట్రంలో మొత్తం ఎన్ని ఏజెన్సీలు వున్నాయి? హైదరాబాదులో ఎన్ని ఏజెన్సీలు వున్నాయి? ఎంత మందిని రిక్రూట్‌మెంట్ చేసుకున్నారు? వాళ్ళందరికి సంబంధించిన డేటా వున్నదా? ఆ ఏజెన్సీలు ఏమిటి? వాటి యొక్క రిజిస్ట్రేషన్ మీ దగ్గర వున్నదా? రిజిస్ట్రేషన్ చేయించకుండా ఉద్యోగాలు ఎలా ఇస్తున్నారు? వీళ్ళకు సంబంధించి లేబర్ ఎక్స్‌ప్లాయిటేషన్ ఎందుకు జరుగుతోంది? డిపార్ట్‌మెంట్ ఏమి చేస్తుందో మంత్రి గారు చెప్పాలని అడుగుతున్నాను.

శ్రీ ఎం.ఏ.గఫూర్(కర్నూలు): అధ్యక్షా, సెక్యూరిటీ సర్వీస్ పేరిట వాచ్ అండ్ వార్డ్ డ్యూటీ చేసే దానికి ప్రధానంగా హైదరాబాద్‌తో పాటు మిగతా నగరాలలో కూడా చాలా పెద్ద సంఖ్యలో గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చిన వారిని తీసుకుంటున్నారని సోదర సభ్యుడు చెప్పిన మాట వాస్తవం. ఈ వర్కర్స్‌కు మినిమమ్ శాలరీలు కూడా ఇవ్వడం లేదు. వీరు చాలా నామ మాత్రమైన వేతనాలతో పని చేస్తున్నారు. ప్రధానంగా వీరికి సోషల్ సెక్యూరిటీ లేదు. జాబ్ సెక్యూరిటీ లేదు. అంతేకాక, నా నియోజక వర్గంలో ఈ వాచ్ అండ్ వార్డ్ సిబ్బంది ఒక క్లోజ్‌డ్ ఇండస్ట్రీలో వాచ్ అండ్ వార్డ్ డ్యూటీ చేస్తున్న సందర్భంలో అక్కడ దొంగతనం జరుగుతుంటే వీళ్ళు లోపలికి వెళ్ళితే ఇతనిని చంపివేశారు. Two murders were taken place. పాపం, పొట్ట కూటి కోసం వచ్చిన వీరికి ఎలాంటి రక్షణ లేనటువంటి పరిస్థితి వున్నది. కాబట్టి, మంత్రిగారిని స్పెసిఫిక్‌గా అడిగేది ఏమిటంటే 2002 వ సంవత్సరంలో ఆ నాటి ప్రభుత్వం ఒక దుర్మార్గమైన పని చేసింది. అది ఏమిటంటే ఆ నాటి ప్రభుత్వం కోర్, నాన్-కోర్ అనే పద్ధతి పెట్టి ఈ కనీస వేతనం, సోషల్ సెక్యూరిటీ అనేది కోర్ సెక్టార్ క్రింద వున్న వాళ్ళకు మాత్రమే అని. నాన్-కోర్ కింద వున్న వాళ్ళను పట్టించుకోవలసిన అవసరంలేదని జీవో జారీ చేసిన మాట వాస్తవమా? కాదా? దానిని మీరు సవరిస్తారా? ఎందుకంటే లేబర్ డిపార్ట్‌మెంట్ కోర్ గ్రూప్‌లో వుండే కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ గురించి మాత్రమే చూస్తుంది. నాన్-కోర్ గ్రూప్‌లో వున్న ఎంప్లాయీస్‌ను పట్టించుకోదు. ఇండస్ట్రీస్‌లో more than 50% ఎంప్లాయీస్ నాన్-కోర్ పేరుతో వున్నారు. లాభాలు విపరీతంగా వస్తున్నప్పటికీ వీరికి కనీస వేతనాలు కూడా ఇవ్వడం లేదు. కాబట్టి, 2002 వ సంవత్సరంలో జారీ చేసిన జీవోను సవరించి ఇండస్ట్రీస్‌లో పనిచేసే ఉద్యోగస్తులందరిని ఒకే పద్ధతిగా చూసేందుకు గాను కాంట్రాక్ట్ ఎంప్లాయీస్‌కు న్యాయం చేస్తారా? లేదా? అని అడుగుతున్నాను.

శ్రీ జి. వినోద్: గౌరవ సభ్యులు ప్రసాదు గారు అడిగిన Number of persons employed అనే question raise చేసినప్పుడు టోటల్ గా ఆంధ్రప్రదేశ్‌లో 476 రిజిస్టరైన సెక్యూరిటీ ఏజెన్సీలున్నాయి. వీటిలో ఇప్పటికే సుమారు 10038 మంది ఎంప్లాయీస్ వున్నారు. కొంతమందికి కనీస వేతనాలు అందడం లేదని సభ్యులు రేయిజ్ చేశారు. దీని గురించి ప్రత్యేకంగా వీరిని మూడు కేటగిరీలగా ఐడెంటిఫై చేశాం. స్కిల్డ్, సెమీ స్కిల్డ్, హైస్కిల్డ్ . దీనికి గురించి ప్రత్యేకంగా ప్రభుత్వానికి ఒక ప్రొపోజల్ కూడా డిపార్ట్‌మెంట్ పంపించింది. ఇప్పుడు రిక్వైర్ మెంట్ ఆఫ్ సెక్యూరిటీ గార్డ్స్ చాలా ఇంక్రీజ్ అయింది. ఈ ఉద్యోగాలకు చాలా మంది బయటనుండి వస్తున్నారనే మాట కూడా వాస్తవమే. దీనికి ట్రైనింగ్ ప్రోగ్రామ్ ఎన్ఏసీ అనే ఒక దానిని రాజీవ్ ఉద్యోగశ్రీ లో కొత్తగా స్టార్ట్ చేశాం. దీని కింద వాళ్ళకు ట్రైనింగ్ ఇస్తున్నాం. ఈ ట్రైనింగ్ ఎందుకు ఇస్తున్నామంటే సెక్యూరిటీ గార్డ్స్ కు డిమాండ్ ప్రతి ఏజెన్సీలో పెద్ద ఎత్తున పెరిగింది. అందుకోసం దీనిని ఎగ్జామిన్ చేస్తూ, మా డిప్యూటీ కమీషనర్స్, జాయింట్ కమీషనర్స్ ప్రతి జాగాలో ఇన్‌స్పెక్షన్ చేస్తున్నారు. ఎక్కడైతే అవకతవకలు జరుగుతున్నాయో ఆ ఏజెన్సీలను ప్రాసిక్యూట్ చేసి దాదాపు రూ.1.26 కోట్లను ఇప్పటి వరకు వసూలు చేయడం

జరిగింది. ఇంకా కొన్ని ఏజెన్సీలు మినిమమ్ వేజస్ ఇంప్లిమెంట్ చేయడం లేదు. వాళ్ళ వేతనాలను ఇంక్రీజ్ చేయడానికి కూడా కార్యక్రమం చేపట్టాం. ఇప్పుడు కొంతమంది స్కిల్డ్, సెమీ స్కిల్డ్ ఎంప్లాయీస్‌కి డిస్పారిటీ వుంటే వాళ్ళకు రూ. 5000 ల నుండి రూ. 7500 ల వరకు ఇచ్చే విధంగా ఒక ప్రొపోజల్‌ను ప్రభుత్వానికి పంపించాం. దానిని కూడా అతి త్వరలో ఇంప్లిమెంట్ చేసే కార్యక్రమం చేపడుతున్నాం. సభ్యుడు గఫూర్ చెప్పిన దాని ప్రకారం కోర్, నాన్-కోర్ సెక్టార్ గురించి ఎగ్జామిన్ చేయించి, దానికి కొన్ని ఏరియాస్ వున్నాయి కాబట్టి దానిని ఏ విధంగా ఎడాప్ట్ చేయాలో ఆలోచించి టేకప్ చేసి సాల్వ్ చేస్తాం.

శ్రీ జి. కిషన్ రెడ్డి: సెక్యూరిటీ గార్డ్స్ ఎండ వచ్చినా, వాన వచ్చినా రోడ్ల మీద గేట్ల దగ్గర వుండి సర్వీస్ చేస్తూ వుంటారు. ఎందుకంటే, గ్రూప్ ఫోర్ సెక్యూరిటీ ఏజెన్సీ ఎంప్లాయీస్ యూనియన్‌కు నేను అడ్వైజర్‌గా వున్నాను. మంత్రి గారు 10 వేల మంది సెక్యూరిటీ గార్డ్స్ ఆంధ్రప్రదేశ్‌లో వున్నారని చెపుతున్నారు. ఈ సంఖ్య ESI, PF చెల్లించే వారి గురించే చెబుతున్నారు. ఒక్క గ్రూప్ ఫోర్ ఏజెన్సీలోనే ఆంధ్రప్రదేశ్‌లో 8 వేల మందికి పైగా ఎంప్లాయీస్ వున్నారు. నేను దానికి అడ్వైజర్‌గా వున్నాను కాబట్టి నాకు తెలుసు. వీరికి PF, ESI వుండదు. సాధారణంగా 20, 30 మంది పేర్ల మీద PF, ESI కడతారు. కాని వాళ్ళ దగ్గర పనిచేస్తున్న వారు మాత్రం రెండు నుండి మూడు వందల మంది వరకు ప్రతి ఏజెన్సీలో వుంటారు. మంత్రి గారు జవాబు ఏమి చెప్పారు అధ్యక్షా? అట్టి ఏజెన్సీలలో కొన్ని కార్మిక చట్టాలను ఉల్లంఘిస్తున్న మాట వాస్తవమేనా అంటే మంత్రి గారు లేదండి అంటారు. కార్మిక శాఖ ఏ విధంగా పనిచేస్తుందనే దానికి ఈ ఒక్క జవాబే ఉదాహరణ. ఈ గ్రూప్ ఫోర్ ఏజన్సీ విప్రో, సత్యం ,డెల్, మైక్రోసాఫ్ట్ మొదలైన పెద్ద పెద్ద కంపెనీల దగ్గర సెక్యూరిటీ గార్డ్స్‌ను పెడతామని ఒక్కొక్క ఎంప్లాయీకి రూ. 12 వేల నుండి 15 వేలు తీసుకుని కార్మికులకు ఇచ్చేది మాత్రం రూ. 4 వేలు మాత్రమే. దేశంలో పేరు పొందిన సంస్థ. ఇది అంతర్జాతీయ సంస్థ. వాళ్ళు నాలుగు వేల రూపాయలు మాత్రమే కార్మికులకు ఇస్తారు, కంపెనీల దగ్గర మాత్రం ఒక్కొక్కరికి 12 వేల నుండి 15 వేల రూపాయల వరకు తీసుకుంటారు. వీరికి బోనస్, గ్రాట్యూటీ, పీఎఫ్, ఓటీ మొదలైనవి ఏవీ వుండవు. అనేక రకాలైన ఇబ్బందులు పడుతున్నారు. వీరి దగ్గర పనిచేసే వాళ్ళను అప్పుడప్పుడు ఒక కంపెనీ నుండి మరొక కంపెనీకి కూడా మారుస్తూ వుంటారు. అప్పుడు మూడు, నాలుగు రోజులు మధ్యలో గ్యాప్ వస్తుంది. ఈ మూడు, నాలుగు రోజులకు కూడా శాలరీ ఇవ్వరు. దీనికి సంబంధించి మంత్రిగారిని ఒక మీటింగ్ పెట్టమని మీ ద్వారా కోరుతున్నాను. ఆ మీటింగ్‌లో ఏమేమి ప్రాబ్లమ్స్ వున్నాయో మంత్రిగారి దృష్టికి తీసుకువెళతాము. ఇది చాలా ప్రధానమైన సమస్య.

MR SPEAKER: He has made a point now.

శ్రీ డి. మాణిక్య వర ప్రసాద రావు: నా రిక్వెస్ట్ ఏమిటంటే, అవకతవకలు చేసిన కంపెనీల మీద ఇప్పటి వరకు ఏమైనా కేసులు బుక్ చేశారా? ఎంప్లాయీస్ దగ్గర పీఎఫ్, ఈఎస్ఐ కట్ చేస్తూ, ఏజెన్సీలు ప్రభుత్వ అకౌంట్‌కు జమ చేయడం లేదు. ఇంతకు ముందు కిషన్ రెడ్డి గారు చెప్పినట్లు ఎంప్లాయీస్‌కు సరిగా జీతాలు కూడా ఇవ్వడం లేదు. వాళ్ళు కంపెనీల దగ్గర ఒక్కొక్కరికి రూ. 15000 లు తీసుకుంటే కార్మికులకు ఇచ్చేది రూ.4000 లు మాత్రమే. వీరంతా గ్రామీణ ప్రాంతాల నుండి వస్తున్నటువంటి పేద ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులు. వీళ్ళ యొక్క జీవన విధానం ఇంత భయంకరంగా వుంటే కార్మిక చట్టాలు పనిచేయక పోతే, హైదరాబాద్ లాంటి పెద్ద, పెద్ద పట్టణాలలో కూడా కార్మిక చట్టాలు పని చేయకపోతే తీసుకోవలసిన చర్యలు ఏమిటి? ఇప్పటి వరకు

తీసుకున్న చర్యలు ఏమిటి? ఎన్ని కేసులు పెట్టారనేది చెప్పాలని మంత్రి గారిని రిక్వెస్ట్ చేస్తున్నాను. డిపార్ట్‌మెంట్‌కు ఇప్పటి వరకు ఎన్ని కంప్లయింట్స్ వచ్చాయి అనేది కావాలి.

శ్రీ జి. వినోద్ : Sir, I have already mentioned this. ప్రసాదు గారికి ఇప్పటికే సమాధానం చెప్పాను. ఎక్కడెక్కడ అవకతవకలు జరుగుతున్నాయో వారి మీద కేసులు బుక్ చేశాం. ఇప్పటివరకు దాదాపు 1.26 కోట్ల రూపాయలు వసూలు చేశాం. ఇంకా ఎక్కడెక్కడ ఇబ్బందులు వున్నాయో వాటి గురించి కూడా చర్చించుకుని ..ESI, PF అంటే కేంద్ర ప్రభుత్వం నుండి నోటిఫికేషన్ వుంది. ఈ అంశం కేంద్ర ప్రభుత్వ పరిధిలో వున్నది కాబట్టి వాళ్ళు వచ్చి ఇన్‌స్పెక్షన్ చేసిన తరువాతయాక్షన్ తీసుకోవలసిన అవసరం వుంది. స్టేట్ గవర్నమెంట్‌లో వున్న పరిధి ప్రత్యేకించి, డిపార్ట్‌మెంట్ తరపున ఎక్కడెక్కడ ఎగ్జామిన్ చేయవలసిన అవసరం వుంటుందో, ఎక్కడెక్కడ కేసులు బుక్ చేయాలో వాళ్ళకు సమాచారాన్ని ఇస్తాం. కిషన్ రెడ్డి గారు అడిగినట్లు గ్రూప్ ఫోర్ ఏజెన్సీ గురించి ఎంక్వైరీ చేస్తున్నాం. ఏ విధంగా కూడా వాళ్ళకు పీఎఫ్, ఈఎస్ఐ ఇంప్లిమెంట్ కాకపోతే దానిని అమలు చేయాలని ఆ ఏజెన్సీ వాళ్ళతో కూడా మాట్లాడినాము. ESI, PF వాళ్ళతో కూడా మాట్లాడి, ఆ రూపంలో రిపోర్ట్ తీసుకుని యాక్షన్ తీసుకుంటాం.
ఉ.9.30

శ్రీ ఎన్. సుబ్రహ్మణ్యం (సూళ్ళూరుపేట) : స్పీకర్ సార్, రాష్ట్రంలో సుమారు 18 వేల మంది డిఫరెంట్ ఏజెన్సీల ద్వారా పనిచేస్తున్నారు. వీరికిచ్చే జీతభత్యాల విషయంలో ఏజెన్సీలు చాలా అన్యాయం చేస్తున్నాయి. తిరుమల తిరుపతి దేవస్థానంలో సెక్యూరిటీ విభాగంలో పనిచేస్తున్నవారికి ఇపిఎఫ్, జీతం విషయంలో చాలా అన్యాయం జరుగుతోంది. ఎనిమిది వేలు, తొమ్మిదివేలు దేవస్థానం వాళ్లు ఇస్తున్నా ఏజెన్సీలు నాలుగు వేలు, ఐదు వేలు మాత్రమే ఇస్తున్నాయి. వీటిపై ఒక కమిటీ వేసి బ్యాంకుల ద్వారాగానీ లేదా విప్రో మరియు ఇతర సంస్థలు ఇస్తున్నట్లుగా ఎంప్లాయర్ పేరు మీద ఒక అకౌంట్ ఓపెన్ చేసి వారికి డైరెక్ట్ జీతాలు ఇప్పించే విధానాన్ని ప్రభుత్వం పరిశీలిస్తోందా అని మంత్రిగారిని తమ ద్వారా అడుగుతున్నాను.

శ్రీ జి. వినోద్ : సభ్యులు రైజ్ చేసిన పాయింట్ చాలా ముఖ్యమైనది సార్. టిటిడి సెక్యూరిటీ ఏజెన్సీల విషయమై టిటిడి అధికారులతో ప్రత్యేకంగా మాట్లాడాము. ఈ రిక్వెస్ట్‌ను కంపెనీలతో మాట్లాడిన తరువాత ఒక యాక్టు ప్రిపేర్ చేసి మాట్లాడుతున్నాం. మేము ప్రత్యేకంగా వాళ్లతో మాట్లాడి డైరెక్ట్‌గా ఎంప్లాయిస్‌కు పేమెంట్ వచ్చే ఏర్పాటు చేస్తాం. Further, as requested by the Hon'ble Members, I will certainly call for a meeting in my chambers.

**MR. SPEAKER: The question No.9799 (33) and question No.9729 (34) have been postponed at the request of the Members.**

## సాంఘిక సంక్షేమ శాఖలో అవకతవకలు

ప్రశ్న నెం . 35 (9582)

శ్రీ కె. చిట్టబ్బాయ్ (అమలాపురం)– గౌరవనీయులైన సాంఘిక సంక్షేమ శాఖా మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) రాష్ట్రంలోని కొన్ని సంక్షేమ హాస్టళ్లలోని విద్యార్థుల హాజరులో అవకతవకలు జరుగుతున్న విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా ;

ఆ) అయితే, అట్టి అవకతవకలు ద్వారా కొంతమంది అధికారులు వేలాది రూపాయలను దుర్వినియోగం చేస్తున్న విషయం కూడా వాస్తవమేనా ;

ఇ) ఈ విషయంలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటి?

**సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి : ( శ్రీ పి. సుభాష్‌చంద్రబోసు ):**

అ) లేదండీ.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఇ) 1. సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో చేరిన ప్రతి బోర్డరుకు హెచ్‌ఎఐ (ఆరోగ్యం, విద్య, గుర్తింపు) కార్డులు ఇవ్వడమవుతున్నది. వీటిలో బోర్డరు పేరు, రక్తం గ్రూపు వివరాలు ఉంటాయి. తద్వారా, బోర్డర్ల గుర్తింపు తెలుస్తుంది.

2. బోర్డర్లను భౌతికంగా తనిఖీచేసి ఇంకుతో సంతకం చేసిన ధృవపత్రాలను సమర్పించాలని సాంఘిక సంక్షేమ అసిస్టెంటు అధికారికి ఆదేశాలను ఇవ్వడమయింది. అదేవిధంగా, ఆకస్మికంగా భౌతిక తనిఖీలను నిర్వహించి ఇంకుతో సంతకం చేసిన ధృవపత్రాలను సమర్పించాలని జిల్లా సాంఘిక సంక్షేమ అధికార్లను, సాంఘిక సంక్షేమ డిప్యూటీ డైరెక్టర్లను కూడా ఆదేశించడమయింది.

3. ప్రతి సంవత్సరం అగస్టు నెలనాటికి తరగతి, కులం వివరాలతో హాస్టలు వారీగా బోర్డర్ల జాబితాను కంప్యూటరీకరించడం, వెబ్‌ను తాజాపరచడం .

4. సాంఘిక సంక్షేమ శాఖ డెప్యూటీ డైరెక్టర్లు జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి, సాంఘిక సంక్షేమ సహాయ అధికారి వారి తనిఖీల షెడ్యూలు ప్రకారం ప్రతి నెల హాస్టళ్ల సమగ్ర తనిఖీని చేపట్టి ఇతర విషయాలతోపాటు బోర్డర్ల హాజరుపై దృష్టి సారించాల్సి ఉంటుంది.

5. సాంఘిక సంక్షేమ శాఖ ఉన్నతాధికారులు ఆకస్మికంగా హాస్టళ్లను సందర్శించి అటెండెన్సు రిజిస్టరు, బోర్డర్ల భౌతిక అటెండెన్సుతో కలుపుకొని హాస్టళ్ల రికార్డులను తనిఖీ చేస్తారు. ఆ విధంగా ప్రభుత్వ నిధులు దుర్వినియోగమువకుండా చూసేందుకు ఈ శాఖ అన్ని చర్యలు తీసుకున్నది.

శ్రీ కె. చిట్టబ్బాయి : అధ్యక్షా, సంక్షేమం విషయంలో ఎస్.సి స్టూడెంట్స్‌కోసం 40 శాతం మెస్ చార్జెస్ పెంచినందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను.

సెలవులలోనూ, పండగలలోను హాస్టల్ విద్యార్థులు వాళ్ల సొంత గ్రామాలకు వెళ్లడం జరుగుతుంది సార్. హాస్టళ్లలోని అధికారులు అటెండెన్సులలో వారు హాస్టళ్లలోనే ఉన్నట్లుగా చూపించి సొమ్ములు డ్రాచేసి దుర్వినియోగం చెయ్యడం జరుగుతోంది. మరి మంత్రివర్యులు తూర్పుగోదావరి జిల్లాలో సంక్షేమ బాట కార్యక్రమంలో ఎం.ఎల్.ఏలు, ఎం.ఎల్.సీలు, మరియు పార్లమెంటు మెంబర్లతోనూ తనిఖీ చేయడం జరిగింది. ఆ సందర్భంగా వారందరూ రికమెండ్ చేసినదానికి అనుగుణంగా తూర్పుగోదావరి జిల్లాలో హాస్టళ్లకు రు. 2.96 కోట్లను శాంక్షన్ చెయ్యడం జరిగింది. అయితే ఈ శాంక్షన్ చేసిన మొత్తంలో సగం మరమ్మత్తులకే సరిపోదు కాబట్టి, మిగతా నిధులు కూడా విడుదల చేయవలసిందిగా తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను సార్. మరొక విషయమేమిటంటే తూర్పుగోదావరి జిల్లాలో హాస్టళ్లకు 78 సొంత భవనాలు ఉన్నాయి. ప్రైవేటు భవనాలు 53 ఉన్నాయి. అయితే అక్కడున్న ప్రైవేటు బిల్డింగ్సు సరిగా లేవని కంప్లైంట్స్ రావడం మేము వెళ్లి చూడడం జరిగింది. గవర్నమెంట్ భవనాలలో కూడా కిచెన్ రూములకే టైల్స్ వెయ్యడం జరిగింది. లివింగ్ రూములకు, టాయిలెట్స్‌కు కూడా టైల్స్ వేయించవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాము. అలాగే, 25 హాస్టళ్లకు వాటర్ ప్యూరిఫైర్స్ ఇచ్చారు. వాటిలాగే మిగతా హాస్టళ్లకు కూడా శాంక్షన్ చెయ్యమని కోరుకుంటున్నాము. పదవ తరగతిలో 400 కంటే ఎక్కువ మార్కులు స్కోర్ చేసిన ఎస్.సి విద్యార్థులకు కార్పొరేట్ కళాశాలలో స్థానం కల్పిస్తున్నారు. అదే విధంగా ప్రైవేటుగా ఇళ్ల వద్ద ఉండి చదువుకునే విద్యార్థులు పదవతరగతిలో 400 కంటే ఎక్కువ మార్కులు తెచ్చుకోగలిగితే వారికి కూడా ఈ కార్పొరేట్ కళాశాలలో స్థానం కల్పించమని కోరుకుంటున్నాను. కాలేజీ స్టూడెంట్స్ కోసం హాస్టళ్లను శాంక్షన్ చేశారు. కానీ, అవి సరిపడ లేవు కాబట్టి, atleast మండలానికి ఒక హాస్టలునైనా శాంక్షన్ చెయ్యవలసిందిగా ప్రభుత్వాన్ని తమ ద్వారా కోరుకుంటున్నాను సార్.

శ్రీ పి. సుభాష్‌చంద్రబోసు : అధ్యక్షా, హాస్టళ్లలో బోగస్ అటెండెన్స్ తగ్గించాలనే విషయంలో ఒక డ్యూటీ ఛార్ట్ ఉన్నది. జాయింట్ డైరెక్టర్ గానీ, డిప్యూటీ డైరెక్టర్ గానీ నెలకి మినిమమ్ 20 హాస్టళ్లను తనిఖీ చేసి ప్రతినెలా 10 వ తారీఖులోపు కమీషనర్ గారికి రిపోర్టు సబ్‌మిట్ చెయ్యాలి. అంతేకాకుండా కమీషనర్ ఆఫీసునుండి కూడా ప్రతినెలా సర్‌ప్రైజ్ విజిట్‌గా హాస్టళ్ల తనిఖీకి పంపిస్తున్నాము. 2006-07 వ సంవత్సరంలో 511 హాస్టళ్లను తనిఖీ చేసే అందులో 150 హాస్టళ్లలో irregularities జరిగినట్లు మా దృష్టికి రాగా, వెంటనే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకున్నాము. అలాగే గత సంవత్సరం కమీషనర్ ఆఫీసునుండి సర్‌ప్రైజ్ చెకింగ్‌కు పంపిస్తే 90 హాస్టళ్లకు గాను 15 హాస్టళ్లలో బోగస్ అటెండెన్స్ ఉన్నట్లుగా గుర్తించి వారిమీద చర్యలు తీసుకోవడం జరిగింది. ఇవన్నీ అరికట్టాలనే ఉద్దేశ్యంతో Government has decided to introduce biometrics devices in social welfare hostels to arrest the problems of inflation of attendance in the hostels. రెండునెలలలో అదికూడా మేము పూర్తి చేస్తాము. దానికి ఒక కమిటీని కాన్‌స్టిట్యూట్ చేశాము. కమీషనర్, సోషల్‌వెల్ఫేర్ ఛైర్మన్‌గా , డైరెక్టర్, బీసీ వెల్ఫేర్, డైరెక్టర్, ట్రైబల్ వెల్ఫేర్, నామినీ ఆఫ్ ఐటీ డిపార్టుమెంట్, నామినీ ఆఫ్ ఫైనాన్స్ డిపార్టుమెంట్ వీరందరితో బయో మెట్రిక్ డివైస్‌ను ఇంట్రడ్యూస్ చెయ్యడానికి కమిటీని కాన్‌స్టిట్యూట్ చేశాము. స్పెసిఫికేషన్స్ కూడా ఫైనలైజ్ చేస్తున్నారు. After finalization of the specifications we will call for the tenders and finalize the same for implementation as pilot project in some important places. రాజమండ్రి రెవెన్యూ డివిజన్, చేవెళ్ల రెవెన్యూ డివిజన్, కర్నూల్ రెవెన్యూ డివిజన్‌లలో రెండు నెలలలోనే ఈ బయో మెట్రిక్ డివైస్‌ను ఇన్‌స్టాల్ చెయ్యడంవల్ల ఎక్కడా బోగస్ అటెండెన్సు లేకుండా అరికట్టడానికి ప్రయత్నం చేస్తున్నాము. అదే విధంగా గౌరవ సభ్యులు కోరినట్లు హాస్టళ్ల రెనవేషన్‌కు సంబంధించి - ఆమధ్య తమరు కూడా హాస్టళ్లను ఇన్స్పెక్ట్

చేశారు అధ్యక్షా. గౌరవ శాసనసభ్యులు కూడా వారి వారి నియోజక వర్గాలలో ఉన్న హాస్టళ్లను తనిఖీ చేయడం జరిగింది. ఆ సందర్భంగా గౌరవ ముఖ్యమంత్రిగారు పెద్ద ఎత్తున నిధులను మంజూరు చెయ్యడం జరిగింది. ఆ పనులన్నీ జరుగుతున్నాయి. బోగస్ సర్టిఫికేట్లను అరికట్టడానికి అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని మనవి చేస్తూ ఈ విషయాన్ని గౌరవ సభ్యులు గమనించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.
ఉ.9.40

## ఆర్థిక సంస్థలు వాహన కొనుగోలుదార్ల నుండి అక్రమంగా డబ్బును వసూలు చేయుట

ప్రశ్న నెం . 36 (9555)

శ్రీ ఆర్.సూర్యప్రకాశరావు(రాజమండ్రి) – గౌరవనీయులైన రవాణా శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) రిజిస్ట్రేషన్ పేరుమీద వాహనాల కొనుగోలుదారుల నుండి ప్రైవేటు ఫైనాన్సు కంపెనీలు బలవంతపు వసూళ్లకు పాల్పడుతున్న విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, వాహనాల కొనుగోలుదారుల ప్రయోజనాలను కాపాడటానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటి?

**రవాణా శాఖ మంత్రి (శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ)ః**

అ) లేదండీ

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ ఆర్.సూర్యప్రకాశరావు: అధ్యక్షా, గౌరవ మంత్రివర్యులు ఎ ప్రశ్నకు లేదండి, బి, ప్రశ్నకు ఉత్పన్నం కాదు అని చెప్పడం జరిగింది. ఒకప్పుడు వాహనాలు విలాసానికి వాడేటటువంటి పరిస్థితులు వుండేవి. ఇవాళ వాహనం అనేది మనిషికి చాలా అవసరార్థం వాడే అటువంటి పరిస్థితి వచ్చింది. ఇవాళ రవాణా శాఖలో వాహనాల వినియోగదారులకు ప్రభుత్వ పరంగా అనేక సౌకర్యాలు కల్పిస్తున్నారు. సామాన్య, మధ్యతర గతి వాళ్లకి వాహనాల్ని వారు రిజిస్ట్రేషన్ విషయంలో మోసపోకుండా వుండేదానికి రిజిస్ట్రేషన్ కేంద్రాల ద్వారా ఈ రిజిస్ట్రేషన్ చేసుకొనే సౌకర్యాలు ప్రభుత్వ పరంగా కల్పించడం జరిగింది. ప్రతి నెల 50 వేల వాహనాలు రిజిస్ట్రేషన్ జరుగుతోంది. దాంట్లో 80, 90 శాతం ప్రయివేటు ఫైనాన్సు సంస్థల ద్వారా రిజిస్ట్రేషన్ జరుగుతున్నాయి. ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులు ప్రకారం టెంపరరీ లైసన్సుకు 20 రూపాయలు, పర్మినెంటు లైసన్సుకు 100 రూపాయలు వసూలు చేయమని వుంటే ప్రయివేటు ఫైనాన్సు సంస్థలు 100 రూపాయలు నుంచి 500 రూపాయల వరకు వసూలు చేస్తున్నారు. వారి గుత్తాదిపత్యానికి రవాణా శాఖ పూర్తిగా వారికి సహకరించడమనేది సరైనటువంటి చర్య కాదు. ప్రయివేటు ఫైనాన్సు సంస్థల రిజిస్ట్రేషన్‌యొక్క అజమాయిషి రవాణా శాఖలోకి వస్తదా? రాదా? గౌరవ మంత్రివర్యులను తమరి ద్వారా తెలియపర్చమని కోరుతున్నాను.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ: అధ్యక్షా, ప్రయివేటు ఫైనాన్సు సంస్థలకి రిజిస్ట్రేషన్ చేసే అధికారం లేదు. నేను అనుకోవడం గౌరవ సభ్యులు డీలర్సు బదులు ఫైనాన్సు సంస్థలని అనుకొని వుంటారు. ఈ మధ్య కాలంలో టెంపరరీ రిజిస్ట్రేషన్ డీలర్సు ద్వారా కాని, ఇ సేవా ద్వారా కాని, చేసుకొనే అవకాశం వున్నది. ఈ డీలర్సు

వాళ్లు సర్వీస్ చార్జీస్ కూడా రిజిస్ట్రేషన్ చార్జీస్‌లో కలిపి ఓనర్సు దగ్గర నుంచి వసూలుచేస్తున్నారు అనే మాట మా దృష్టికి వచ్చినప్పుడు డీలర్సును, కమీషనర్, పిల్చి మీటింగ్ పెట్టినప్పుడు రిజిస్ట్రేషన్ చార్జీస్ సపరేట్‌గా సర్వీసెస్ చార్జీస్ సపరేట్‌గా బిల్లులో రాయాలని చెప్పి వాళ్లకి ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఈ మధ్య కమర్షియల్ ట్యాక్స్ డిపార్టుమెంటు కూడా ఎందుకంటే నాన్ రిజిస్ట్రేషన్ సర్వీసెస్ చార్జీస్ అంతా కూడా కమర్షియల్ ట్యాక్స్ దాని మీద ఎఫెక్టు అవుతుంది కాబట్టి అది సర్వీసెస్ చార్జీస్ క్రింద చూపించాలి తప్ప రిజిస్ట్రేషన్ చార్జీస్ క్రింద చూపించడానికి వీలులేదని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. అనేక సౌకర్యాలు ఓనర్సుకి రిజిస్ట్రేషన్ ఆఫీసులో కల్పించడం జరిగింది. అక్కడికి వచ్చేటటువంటి వాళ్లకి సరైన గైడెన్సు ఇచ్చే దానికి హెల్ప్‌డెస్కులు పెట్టడం జరిగింది. అట్లాగే డాక్టర్ సర్టిఫికెట్ ఇచ్చే దానికి కూడా డి.టి.సి. ఆఫీస్, ఆర్‌టిఓ ఆఫీస్, లలో ప్రయివేటు డాక్టర్సును అక్కడ పెట్టి డాక్టర్సు సర్టిఫికెట్‌కి కూడా ఇబ్బంది లేకుండా చేయడం జరిగింది. వెహికల్సు కొనుకున్న ఓనర్సుకి ఆర్‌టిఓ ఆఫీసులో సౌకర్యాలు కల్పించబడ్డాయని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

## అనధీకృత నిర్మాణాల క్రమబద్ధీకరణ

ప్రశ్న నెం . 37 (9724)

సర్వశ్రీ కె.సుబ్బారాయుడు (నరసాపూర్), ఎ.ఎస్.మనోహర్ (చిత్తూరు), ఎన్.అమర్‌నాథ్ రెడ్డి (పుంగనూరు) జి.సాయన్న(సికింద్రాబాద్ కంటోన్మెంట్), డి.రమేష్ (మదనపల్లె), సిహెచ్. సత్యనారాయణమూర్తి(పాలకొల్లు) – గౌరవనీయులైన మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) రాష్ట్రంలోని వివిధ మున్సిపాల్టిలలో అనధికారిక నిర్మాణాలను క్రమబద్దీకరించేందుకు ప్రభుత్వం ఏవైనా ఉత్తర్వులను జారీ చేసిందా;

ఆ) ఈ విషయం ద్వారా ఇప్ప టి వరకు ప్రభుత్వం ఆర్జించిన ఆదాయమెంత;

ఇ) రెగ్యులేషన్‌లను అనుసరించి నిర్మించిన నిర్మాణాల నుండి కూడా బలవంతంగా జరిమాన మొత్తాలను వసూలు చేయడం ద్వారా ప్రభుత్వం తన ఆదాయాన్ని పెంచుకుంటున్న విషయం వాస్తవమేనా;

ఈ ) ఈ విషయంలో తీసుకున్న చర్య ఏమిటి?

**మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ కోనేరు రంగారావు)ః**

అ) అవునండి.

ఆ) రూ.439.25 కోట్లు.

ఇ) లేదండి

ఈ ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ కె.సుబ్బారాయుడు: అధ్యక్షా, ఈ క్రమబద్దీకరణ పేరు మీద రాష్ట్ర వ్యాప్తంగా కూడా ఆంధోళన వచ్చిన విషయాన్ని తెలియపరుస్తున్నాను. ఈ క్రమబద్దీకరణను మేము తప్పు పట్టడం లేదు. మీరు పెట్టిన విధానం అంటే ఈ నాడు మున్సిపాల్టిస్‌లో కాని ఎక్కడైనా కాని ఎన్ని లక్షల ఇళ్లు వుంటే అన్నీ లక్షల ఇళ్లకు మీరు నోటీసులు ఇవ్వడం దాని మూలంగా ప్రతియొక్కరిలో ఆంధోళన చెలరేగడం జరిగింది. నేను మంత్రిగారిని అడిగేది ఏమంటే 200 చదరపు గజాల లోపల ఉన్నటువంటి ఇల్లు దానిని రెగ్యులరైజ్ చేసుకోవాలంటే 3 లక్షల

50 వేల రూపాయలు చెల్లించాలి. అదే విధంగా వాణిజ్యపరంగా వుంటే ఇంకొక లక్ష రూపాయలు ఎక్స్ట్రా అవుతుంది. సామాన్య ప్రజానీకం కట్టుకున్న ఇల్లు ఖరీదు 4 లక్షల రూపాయలు అవుతుంది. మీరు రెగ్యులరైజేషన్ పేరుతో మీరు పెట్టినటువంటి నిబంధనలు చూసినట్లయితే గతంలో వాళ్లు ప్లాన్ పెట్టుకున్నారు, అప్రూవల్ వచ్చింది. చిన్న చిన్న తేడాలు ఉన్నాయి అనే టటువంటి విషయంలో మీరు వేసే ఇన్నేసి లక్షల రూపాయలు సామాన్య ప్రజానీకం ఏ విధంగా కడతారు. అదే విధంగా అపార్టుమెంట్సు విషయానికి వచ్చినప్పుడు అపార్టుమెంట్సును బిల్డర్స్ కడతారు? ఆ బిల్డర్స్ కట్టేటప్పుడే లోపాలు వుంటే డిపార్టుమెంటు పరంగా సరిచేయాలి, అప్పుడే చూడాలి. లేకపోతే ఏదన్నా తేడా వుంటే బిల్డర్సు దగ్గర రిస్క్యూ గురించి కొంత డిపాజిట్ చేయించుకుంటాము. ఆ డిపాజిట్‌లో నుంచి మీరు తీసుకోవాలి తప్ప, ఆ విధంగా కాకుండా బిల్డర్ వెళ్లిపోయిన తరువాత ఓనర్ ఎపార్టుమెంటు హ్యాండ్ఓవర్ చేసుకున్న తరువాత మీరు 4 లక్షల , 5 లక్షలరూపాయలు కట్టమంటే ఎక్కడ నుంచి తీసుకొని వస్తారు. బిల్డర్ తప్పు చేస్తే ఆ తప్పు మీరు రెగ్యులరైజ్ చేయాలని మళ్లీ ఓనర్ మీద పడితే ఎక్కడ నుంచి తీసుకొని వచ్చి కడతారు అది సరైన విధానం కాదు. లే ఔటు విషయంలో కూడా లేఔటు వేసేటప్పుడే డిపార్టుమెంటు నిర్దిష్టంగా ఉన్నట్లు అయితే ఇబ్బంది రాదు. లేఔటు వేసేటప్పుడు డిపార్టుమెంటు పరంగా పట్టించుకోరు. ఇల్లు కట్టిన తరువాత లేఔటు సరిగా లేదని దాని మీద రుసుము చెల్లించాలి. మళ్లీ దాంట్లో కట్టిన బిల్డింగ్ ప్లాన్ తప్పు వుంది దానిలో రుసుము చెల్లించాలి. ఈ విధంగా మనం చూసినట్లయితే 2,3 రకాలుగా ప్రతిఒక్కరు కూడా అదనంగా కట్టినటువంటి వాళ్లు చేయనటువంటి తప్పుకి మన పరంగా మన అజమాయిషి సరిగా లేకుండా, మన ఇన్‌ఎఫిషియన్సి మూలంగా ప్రజలు ఇబ్బంది పడుతున్నటువంటి విషయాన్ని ప్రభుత్వం గమనించాలి. ఆ విధంగా బాగా రేటు తగ్గించి గతంలో ప్లాన్సు పెట్టుకున్నటువంటి వాళ్లకి మళ్లీ కొత్తగా రెగ్యులరైజేషన్ చేసే అవసరం లేకుండా ప్రభుత్వం చర్య తీసుకోవాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ కోనేరు రంగారావు: అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినట్లుగా ఏ విధమైన ఆంధోళన లేదు. స్వచ్ఛందగా రాష్ట్రంలో ఉన్నటువంటి అన్ని మున్సిపాలిటీస్‌లో ఉన్నటువంటి ప్రజలు అంతా ఉత్సాహంగా ఈ స్కీమ్‌ని ఆదరించారు. దాదాపు 3 లక్షల 79 వేల అప్లికేషన్సు స్వచ్ఛంధంగా వచ్చాయి. ఈ ధరాఖాస్తులు పెట్టేటప్పుడు కూడా మేము ఎక్కువగా ఎవరి దగ్గర కూడా మేము డిపాజిట్ వసూలు చేయలేదు. 30 శాతం మాత్రమే ప్రాధమికంగా డిపాజిట్ వారి దగ్గర తీసుకోవడం జరిగింది. ముఖ్యమంత్రిగారు ఇచ్చిన ఆదేశాలు ఏమంటే, బంజారాహిల్సు, జూబ్లిహిల్సు, ఆబిడ్స్‌లో ఒక రేటు, కాప్రాలో అదే రేటు వేయడం అనేది సమంజసం కాదు, భూమి విలువను బట్టి మనం సవరణ చేయాలని చెప్పారు. మా అంతట మేమే డిపార్టుమెంటులో ముఖ్యమంత్రిగారి సలహా మేరకు దానిని సవరించి ప్రజలందరికి అనుకూలంగా వుండే విధంగా మేము ఈ స్కీమ్ ఇవ్వడం జరిగింది. ఈ స్కీమ్‌ని అందరు కూడా ఆదరించారు, ఏ విధమైన అభ్యంతరాలు లేవు. ఇంతవరికి ఎవరు మేము బాధపడుతున్నాము, మమ్ములను వేదిస్తున్నారు, మమ్ములను బాధిస్తున్నారు అనేటటువంటి ఒక్క దరఖాస్తు కూడా మా డిపార్టుమెంటుకి ఇంకా రాలేదు.

ఉ.9.50

శ్రీ కోనేరు రంగా రావు: అందుచేత ఏమిటంటే చాలా ప్రజాదరణ కలిగినటువంటి స్కీమ్. ఈ స్కీమ్ పెట్టి ప్రజలకు వున్నటువంటి వేదనలను, బాధలను అధికారుల ద్వారా గాని, మరి ఏ విధంగా గాని లేకుండా చేయడానికి ఈ స్కీమ్‌ను అప్లయ్ చేశాం. ఈ స్కీమ్‌ను ప్రజలు కూడా బాగా ఆదరించారని చెప్పి తమ ద్వారా నేను గౌరవ సభ్యులకు మనవి చేసుకుంటున్నాను.

శ్రీ కె. సుబ్బా రాయుడుః అధ్యక్షా, నేను మంత్రి గారిని సూటిగా కోరేదేమిటంటే ఈ స్కీమ్ బిపియస్ స్కీమ్. వాలెంటీర్లుగా వారిని ఉద్యోగాలలో తీసుకుంటున్నామని చెప్పారు. మరి మీరు జీఓ ఇచ్చినటువంటి దానిలో చూస్తే, మీరు ప్రతి ఒక్కరికీ కూడా ఈ రోజున అన్ని మునిసిపాలిటీలలో మీరు నోటీసులు ఇచ్చారు. నేను మంత్రి గారిని సూటిగా కోరేదేమిటంటే ఇది ఈ రోజు కోర్టులో పెండింగులో వుంది. మీరు డబ్బులు వసూళ్లు చేశారు. ఒకరికి కూడా అధికారికంగా మీరు ఇంత వరకు క్లియర్ అయినట్లు సర్టిఫికేట్లు ఇవ్వ లేదు. దానిని మీరు రెగ్యులరైజ్ చేయుటకు ఆలోచించండి. మంత్రి గారు చెప్పినట్లుగా అక్కడ ఒక ఇల్లు లేదు. ఈ రోజున చాలా ఆందోళనగా వుంది. బిపియస్ స్కీమ్ మీద ఈ అడ్వర్‌టైజ్‌మెంట్ ఇచ్చి మీరు ఏమి చేశారంటే, మాకు బుల్‌డోజర్లు కావాలి బుల్‌డోజర్లు వున్నటువంటి వాళ్లు సంప్రదించండని, ఈ రోజున మీ కార్పొరేషన్‌ల వాళ్లు అడ్వర్‌టైజ్‌మెంట్ కూడా ఇచ్చారు. మీ అధికారులు గాని, వాళ్లు గాని ఒక్కటే చెబుతున్నారు. మీరు వచ్చి తీసుకుంటే కనుక వెంటనే డబ్బులు కడితే సరేసరి, లేకపోతే వెంటనే మీ బిల్డింగ్‌ను పడగొట్టి వేస్తాం. మిమ్ములను లేపి వేస్తామనే పరిస్థితులు అక్కడ తీవ్రంగా వున్నాయి. రాజకీయ పరంగా కూడా చాలా బెదిరింపులు చేస్తున్నారు. వాళ్లందరిని కూడా మీరు మా కంట్రోల్‌లో వుంచక పోతే మరి పార్టీల పరంగా కూడా ఇక్కడ బెదిరింపులు జరుగుతున్నాయి. ఇవి అన్ని కూడా దృష్టిలో పెట్టుకొని నేను మంత్రి గారిని కోరుతున్నదేమిటంటే మీ ద్వారా ఇంత అనాలోచితమైన విధానం ప్రభుత్వ పరంగా, డిపార్టుమెంట్ పరంగా చేసినటువంటి తప్పును ఈ రోజున మరల ప్రజలను ఇబ్బంది పెట్టే విధానం సరైనటువంటిది కాదు. నేను ఒకటే చెప్పుతున్నాను, రాజ్యాంగ పరంగా 73 కాని, 74 సవరణలద్వారా లోకల్ బాడీస్‌కు చాలా నిధులు ఇవ్వాలి. ప్రభుత్వ పరంగా నిధులు రిలీజ్ కావడం లేదు. ఎక్కడ కూడా ఒక పైసా నిదులు లేవు. ఒక పైసా ఇవ్వడం లేదు. మీకు already ఫీజ్‌లు కట్టి ప్లాన్ అధికారికంగా తీసుకున్నటువంటి వారిని ఇబ్బంది పెట్టి మరల వాళ్లతో డబ్బులు లెక్కించడం సరైన విధానం కాదు. ప్రభుత్వ పరంగా ఈనాడు 4 సంవత్సరాల కాలంలో ఆ మునిసిపాల్టీలలో ఒక డ్రైనేజీ కాని, ఒక రోడ్డు గురించి గాని ఒక పైసా ప్రభుత్వ పరంగా .......మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ కోనేరు రంగా రావుః అధ్యక్షా, మేము బిల్డింగ్స్ పడగొట్టమని, పగలగొట్టమని, మీకు బుల్‌డోజర్లు కావాలని అభ్యర్థన కాని లేకపోతే అలాంటి నోటీసులు గాని ఇది ప్రభుత్వం నుండి ఎవరికి ఇవ్వలేదు. పోతే దాని టైమ్ దాటిన తర్వాత కోర్టు నుంచి ఆదేశాలు వచ్చిన తర్వాత వారి versions ఏమైనా వుంటే, మేము తప్పకుండా చర్యలు తీసుకుంటామనేది తప్పు. ఇది కోర్టులో వుంది. కోర్టు వారు కూడా ఇచ్చిందేమిటంటే, మీరు వచ్చినటువంటి డబ్బులను మీరు ఖర్చు పెట్ట వద్దు. మీరు వుంచండి. కాని కోర్టు నుంచి ఫైనల్ జడ్జిమెంట్ వచ్చే వరకు దీని మీద మీరు ఏమి చర్యలు తీసుకోవద్దు. ఒక వేళ అక్రమంగా పగులగొట్ట వద్దు అని చెప్పారు. అయితే పగుల గొట్టుతామని చెప్పి ఏదైనా నోటీసు మా డిపార్టుమెంట్ నుంచి వున్నట్లైతే సుబ్బారాయుడు గారు ఆ నోటీసు ఇచ్చిన అధికారులు ఎవరైనా వుంటే వెంటనే వారి మీద చర్యలు తీసుకుంటాము. అలాంటి నోటీసులు ఏ మునిసిపాల్టీలలో గాని, కార్పొరేషన్‌లలో గాని ఇవ్వమని మేము ఆదేశాలు ఇవ్వలేదు. ఇచ్చినటువంటి దాఖలాలు కూడా మా వద్ద లేవు.

డా. నాగం జనార్ధన్ రెడ్డిః అధ్యక్షా, ఇది ప్రజాధరణ పొందిన స్కీమ్ అని మంత్రి గారు చెప్పుతున్నారు. ఎవరైనా డబ్బులు జేబు నుండి కడితే అది ప్రజల ఆదరణతో పొందిన స్కీమ్ అని చెప్పుతున్నారు. ఎవరైనా నమ్మాలనా? నమ్మశక్యంగా వుందా? ముఖ్యంగా ఈ రోజు అపార్టుమెంట్‌లు కడుతున్నారు. పాపం వాళ్లు వాళ్ల

అపార్టుమెంట్ చూసుకుంటున్నారు. వారు ఏమి అప్లయ్ చేసుకున్నారో, దేనికి తీసుకున్నారనేది కాకుండా, వాళ్లు అపార్టుమెంట్ చూసుకొని, mesurument చూసుకొని డబ్బులు పేమెంట్ చేస్తున్నారు. వాళ్లు దానిలోకి పోయిన తర్వాత ఇది చట్ట విరుద్ధగా వుంది. మీరు అనుమతి పొందిన దాని కంటే ఎక్కువగా వుంది. కాబట్టి మీరు లక్షలు, లక్షలు కట్టాలని చెప్పి, వాళ్లకు నోటీసులు ఇస్తా వుంటే, పాపం ఇది కట్టలేని వాళ్ల పరిస్థితి ఏమిటి? అందుకోసం ఈ రోజు ప్రభుత్వం చాలా మందికి అన్యాయంగా మీరు ఇబ్బంది కలిగించినటువంటి పరిస్థితి వుంది. చాలా మంది బాధ పడుతున్నారు. మీరు బుల్‌డోజర్ పెట్టి పగుల గొట్టుతామని మీ అధికారులు నోటి నుండి చెప్పడం లేదా? మీరు పూర్తిగా సత్య దూరము అయినటువంటి విషయాలను సభ ముందు వుంచుతున్నారు. మేము ఖచ్చితంగా ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నాము. ఇది ఈ రోజు కోర్టులో వుంది. ఈ రోజు ప్రజలకు ఇబ్బందికలిగించే విధంగా చర్యలు చేపట్ట వద్దు. వాళ్లకు వేస్తున్నటువంటి ఫెనాల్టీ కూడా తగ్గించవలసిన అవసరం వుంది. దాని కోసం తక్షణం ఈ రోజు ఆ చర్యలు చేపట్టవలసిదింగా మేము డిమాండు చేస్తు, ప్రభుత్వం నుండి సరైన సమాధనం రానందుకు మేము మా నిరసన తెలియజేస్తున్నాం.

శ్రీ నోముల నర్సింహయ్యః అధ్యక్షా, మంత్రివర్యులు చెప్పినట్లు దాంట్లో అన్ని కార్పొరేషన్స్ స్థాయిల్లో ఇళ్ల నిర్మాణం చేస్తున్నటువంటి వాళ్లకు ప్రత్యేకంగా వాటర్, ఎలక్ట్రిసిటీ మిగిలినటువంటి అన్ని పౌర సౌకర్యాలు ఇచ్చినారు. ఇచ్చిన తర్వాత ఏళ్ల తరబడి గడిచిపోయిన తర్వాత అబ్‌నార్మల్‌గా వేస్తే ఆ మంత్రి గారు చెప్పింది సత్యం. మళ్లీ దాన్ని తిరుగదోడి ఇంకొక జీవో కూడా ఇచ్చారు. ఇంకొక్క జీవోలోనైన వెసులుబాటు వస్తుందంటే లేదు. అందుకే కోర్టు లీగల్‌గా అడిగింది. వీళ్లకు ఇన్ని రకాలుగా పౌర సౌకర్యాలు ఇచ్చిన తర్వాత, ఈ రోజు రెగ్యులరైజేషన్ కోసం మాట్లాడడం సరైనటువంటిది కాదనే అంశం కూడా కోర్టులో ప్రధానమైనది. మేము అనేదేమిటంటే రెగ్యులరైజేషన్ అవుతుందని, ఇప్పటికి కొంత మంది బయపడి డబ్బులు కట్టారు. ఈ పట్టణాలలో వున్నటువంటి వాళ్లు ఈ డబ్బులు కట్టారు. మీరు ఈ రోజు కట్టించుకున్నారు. మీరు ఇంకా ఈ మొత్తం అయిపోయేదాగా వుంటారా? 6 మాసాల కంటే ఎక్కువ ఇంకా ఈ ప్రభుత్వం వుండదు. అందుకోసమని ఈ డబ్బులు కట్టిన వారికి మీరు ఇచ్చే హామీ ఏమిటి? మీరు ఏమి చేయబోతున్నారు? ఎట్లా వుంటుందో చెప్పాల్సింది, ఈ రకంగా చేయడం భావ్యం కాదు. గౌరవ మంత్రివర్యులు నా వరకు నాకు చాలా గౌరవనీయులు. కాని, ఆ రకంగా మరి అందరూ ఆదరిస్తున్నారు. మేము డబ్బులు కడుతామని వస్తున్నారంటే, సార్, ఇప్పుడు వాతలు పెడుతామంటే ఎవరైన ఉరికి వస్తారా? అన్నం పెడుతామంటే ఉరికి వస్తారు. కాని, మా మంత్రి గారు వాతలకు కూడా డబ్బులు కట్టడానికి ఉరికి వస్తున్నారని అంటున్నారు. ఆ విషయంలో నేను విబేధిస్తున్నాను. ఏదేమైనా సరే, డబ్బులు కట్టిన వారికి మంత్రి గారు ఏమి చేస్తున్నారు? నిర్థిష్టమైన సమాచారం రాకపోవడం వల్ల సిపియం పార్టీ తరపున మేము ప్రొటెస్ట్ చేస్తున్నాం.

శ్రీ కోనేరు రంగా రావుః అధ్యక్షా, డబ్బులు కట్టిన వారికి, డబ్బులు కట్టని వారికి ఏ విధమైన ఇబ్బంది లేదు. ఇళ్లు పడగొట్టమని ఎవరికి ఆదేశాలు ఇవ్వలేదు. పెద్దలు జనార్ధన్ రెడ్డి గారు చెప్పుతున్నారు. ఈ స్కీమ్ ఇప్పుడు వచ్చింది కాదు. ఈ స్కీమ్ 1999వ సంవత్సరములోనే వుంది. మేము పెట్టింది కాదు ఇది. అందుచేత ఈ వేళ దానిని ఝూఫీజీజడచేసి ప్రజలకు అనుకూలంగా వుండేట్లుగా, స్లం ఏరియాలలో 120 గజాలుగా కట్టుకున్నటువంటి పేద వారి ఇళ్లకు అసలు పన్ను లేదు. ముఖ్యమంత్రి గారి ఆదేశము ప్రకారం, వారు ఆలోచించారు. పరిశీలన చేసి స్లం ఏరియాలలో 120 గజాలలోపు ఇళ్లు కట్టుకున్నటువంటి పేద వారి ఇళ్లకు అసలు పన్ను లేదనే ఎగ్జమ్షన్ ఇచ్చాము. ఏదో వారు నోటి ద్వారా చెప్పారని జనార్ధన్ రెడ్డి గారు చెబుతున్నారు. నోటి ద్వారా చెప్పారేమో మాకు తెలియదు కాని, కాగితం ద్వారా ఏమి లేదు. ఆ కంప్లైంట్

ఏమైనా వుంటే, పర్టిక్యులరుగా వారి దగ్గర వుంటే, వారు నోటి ద్వారా చెప్పినా కూడా మేము వారి మీద చర్యలు తీసుకుంటాము. ఇప్పటి వరకు మేము మొత్తం స్కీమ్ గురించి ప్రకటించాము. ప్రజలు ఈ స్కీమ్ మంచిదని ఆదరించారు. మాకు వేదనలు, బాధలు అన్ని పోతాయి. కనుక ఇది మంచిదని వాళ్లు అంతకు వాళ్లే ముందుకు వచ్చి, దాదాపు 4 లక్షల దరఖాస్తులు పెట్టారు. 40 కోట్లు, 45 కోట్ల రూపాయల డబ్బు కట్టారు. అవి అన్ని పదిలంగా వుంచాం. గౌరవ హై కోర్టు వారు ఏదైతే ఆదేశం ఇస్తే, ఆ ఆదేశాన్ని మేము నూటికి నూరు శాతం అనుసరించడానికి సిద్ధంగా వున్నాము. ఎవరిని మేము వేధించ లేదు. వేధించాలని తెచ్చినటువంటి స్కీమ్ ఇది కాదు.

ఉ.10.00

## అల్ప సంఖ్యాక వర్గాల విద్యార్థులకు శిక్షణా కార్యక్రమం

ప్రశ్న నెం.38 (9624)

Sri Malreddy Ranga Reddy - Will the Minister for Energy, Minorities Welfare be pleased to state:

a) whether the Government are contemplating to implement any schemes to give training in order to provide necessary skills to Minority students pursuing higher education for getting employment opportunities;
b) if so, the amount allocated for the same; and
c) the details thereof?

**MINISTER FOR ENERGY ( SRI MOHD. ALI SHABBER ALI):**

a) Yes Sir.
b) During the year 2008-90 an amount of Rs.3.00 crores has been allocated for giving training in employment oriented courses to A.P.State Minorities Finance Corporation, Hyderabad and Rs.3.50 crores has been allocated to Urdu Academy Andhra Pradesh for Vocational Training in Urdu Computer Education.
c) The A.P.State Minorities Finance Corporation will be implementing various demand & Job Oriented Training Courses during the year 2008-09 like Physiotherapy, Health Care Assistant, L.M.V., and H.M.V. Driver, Computer Hardware Professional, Computer Software Profession, Beautician, Scooter & Auto Mechanic, Motor Mechnaic, Cell Phone repairing, T.V., Refrigerator & A.C. Mechanic, Electrician, Motor Winding/ House Wiring, Masonry/ Centering Training, Pilot Training, Air Hostess, Clothing Production Technology, Hand Crafted Jewelery Design & Trends, Call Centre, General Nursing Midwifery (G.N.M.), B.Sc., Nursing, Multi Media, Asst.Emergency Technician, Diploma in P.C., Hardware Maintenance, Hospital Data Operator, Main Project, Interior Designing, Diamond Grading and Appraisal, Diamond Cutting and polishing etc., and Vocational Training in Urdu Computer Education by Urdu Academy.

MR.SPEAKER: Yes, Minister Sab will explain all the issues.

MR.SPEAKER:Yes, Minster Garu, do you anything more to add?

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి : అధ్యక్షా, ముందుగా మీకు ధన్యవాదాలు. సాధారణంగా ప్రశ్నలు వేసిన మెంబర్సు తమకు సమాధానాలు వస్తాయని ఇక్కడకు వస్తారు. కాని సమాధానాలు రానిచ్చే పరిస్థితిలో వాళ్లు

(ప్రతిపక్ష సభ్యులను చూపిస్తూ) ప్రతి రోజు ఉండటం లేదు. కాని ఈ రోజు సమాధానం ఇప్పించి, దాని మీద మాట్లాడేందుకు నాకు అవకాశం ఇస్తున్నందుకు ముందుగా మీకు ధన్యవాదాలు తెలియచేసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ : నాకు కాదు, సభకు చెప్పండి.

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి : మీ ద్వారా సభకు తెలియచేస్తున్నాను సార్.

సార్, మంత్రిగారు సమాధానం చెపుతూ కొన్ని వివరాలు చెప్పారు. అయితే అల్పసంఖ్యాక వర్గాల విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం కోసం ఎంత ఖర్చు పెట్టారు? ఎంత మందికి శిక్షణ ఇచ్చారు? శిక్షణ పొందిన వారికి ఏమైనా ఉపాధి అవకాశాలు ఇప్పటివరకు లభించాయా? పాతబస్తీలో ఉన్న మోతీగల్లీలో ఇలాంటి శిక్షణా శిబిరాలు ఏర్పాటు చేసిన విషయం వాస్తవమేనా? అటువంటి శిక్షణా శిబిరాలను ఇతర చోట్ల కూడా పెట్టేందుకు ప్రభుత్వం నిర్ణయించిందా? అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమంలో మైనార్టీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ కూడా ఒక భాగమే. ఎస్సీ, ఎస్టీ, బి.సి. వర్గాలకు చెందిన ప్రజలు తీసుకున్న ఋణాలను మాఫీ చేస్తున్నట్లుగా ప్రకటించారు. అదే మాదిరిగా అల్పసంఖ్యాక వర్గాలకు కూడా మైనార్టీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ నుండి తీసుకున్న ఋణాల్ని మాఫీ చేయడానికి అవకాశం ఉందా? మైనార్టీ విద్యార్థులకు కూడా అటువంటి ఋణ మాఫీని వర్తింప చేస్తారా? ఒకవేళ ఆ విధంగా మాఫీ చేసినట్లయితే ఎంత మంది మైనార్టీ విద్యార్థులు, ప్రజలు లబ్ది పొందుతారు. కొత్త వారికి కూడా వడ్డీ లేకుండా ఋణ సౌకర్యం కల్పించే ప్రతిపాదన ఏదైనా ఉందా అని మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ : మొన్నటి బడ్జెట్ సెషన్‌లోనే గౌ.ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డిగారు, ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ విద్యార్థులు ఆయా కార్పొరేషన్ల నుండి తీసుకున్న లోన్స్, దాని మీద వడ్డీని పూర్తిగా మాఫీ చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. అటువంటి ఘనత ఈ ముఖ్యమంత్రికి, ఈ రాష్ట్ర ప్రభుత్వానికే దక్కుతుంది. దీని వల్ల 2 లక్షల 12 వేల మంది మైనార్టీ విద్యార్థులు చెల్లించవలసిన రూ. 175 కోట్ల రూ.ల ఋణాల్ని మాఫీ చేయడం జరిగింది. అదే విధంగా గౌ.ముఖ్యమంత్రిగారి ఆలోచన ఏమిటంటే, మైనార్టీ విద్యార్థులకు స్కాలర్‌షిప్స్ ఇవ్వడంతోపాటు, వొకేషనల్ ట్రైనింగ్, జాబ్ ఓరియంటెడ్ కోర్సుల్లో కూడా శిక్షణ ఇప్పించాలని. అందుకోసం బడ్జెట్‌లో రూ. 3 కోట్లు మైనార్టీస్ ఫైనాన్స్ కార్పొరేషన్‌కు ఇవ్వడం జరిగింది. మూడు రోజుల కిందటే ఏయే కోర్సుల్లో శిక్షణ ఇవ్వడం జరుగుతుందో, ఎంతెంత సబ్సిడీ ఇవ్వడం జరుగుతుందో తెలుపుతూ అన్ని వార్తాపత్రికల్లో నోటిఫికేషన్ జారీ చేశాము. గతంలో మైనార్టీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ నుండి తీసుకున్న ఋణాలకు మార్జిన్ మనీ మాత్రమే ఇచ్చేవాళ్లం. అయితే ఇప్పుడు ఎస్సీ, ఎస్టీ, బి.సి. వర్గాలకు ఏ మాదిరిగా అయితే ఇస్తున్నామో అదే మాదిరిగా మైనార్టీలకు కూడా వర్తింప చేయాలని నిర్ణయించడంతో అనేక బ్యాంకులు ఇప్పుడు లోన్లు ఇవ్వడానికి ముందుకు వస్తున్నాయి. ఇప్పుడు మనం రూ. 30 వేల వరకు ఫ్రీగా ఇస్తున్నాము. నిన్నటి నుండే దీన్ని అమల్లోకి తీసుకుని వచ్చాము. అన్ని చోట్ల బ్యాంకుబుల్ స్కీమ్స్ అమలు జరుగుతున్నాయి. మేము నోటిఫికేషన్ కాపీ అందరికీ ఇవ్వడం జరిగింది. గతంలో కార్పొరేషన్ లోన్, బ్యాంక్ లోన్, బెనిఫషరీ పార్ట్ అంటూ ఉండటం వల్ల బ్యాంకులు ముందుకు రాలేదు. ఇప్పుడు కొత్త విధానం వల్ల బ్యాంకులు ముందుకు వస్తున్నాయి. తర్వాత సభ్యులు మోతీగల్లీ గురించి అడిగారు. భారతదేశంలోనే ఎక్కడా లేని విధంగా ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ విద్యార్థులకు ఐ.టి. రంగంలో కూడా శిక్షణ ఇచ్చేందుకు స్పెషల్ ట్రైనింగ్ ప్రోగ్రామ్స్ నిర్వహిస్తున్నాము. అలా శిక్షణ పొందిన వారికి ఐ.టి. కంపెనీల్లో రిజర్వేషన్ వర్తింప చేస్తూ ఉద్యోగాలు

కల్పించవలసిందిగా కోరినపుడు, మా దగ్గర రిజర్వేషన్ అంటూ ఉండదు, వారికి ట్రైనింగ్ ఇచ్చి పంపండని చెప్పారు. దాని ప్రకారం ఇప్పటి వరకు నాలుగు గ్రూపులకు శిక్షణ ఇవ్వడం జరిగింది. ప్రస్తుతం అయిదవ బ్యాచ్ ఉర్దూ హౌజ్‌లో 99 మంది మైనార్టీ విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం జరుగుతోంది. ఈ విధంగా శిక్షణ పొందిన మొదటి బ్యాచ్ వారందరికీ టాటా కన్సల్టెన్సీ, ఇన్ఫోసిస్ వంటి ఐ.టి. కంపెనీల్లో ఉద్యోగాలు దొరకడం జరిగింది. చాలా మంది మిత్రులు మోతీగల్లీలో కూడా అటువంటి ట్రైనింగ్ సెంటర్ పెడితే బాగుంటుందని సూచించారు. ఆ మేరకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అక్కడ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, బిల్డింగ్ రిపేర్ల కోసం కోటి రూపాయలు కావాలన్నారు. అది ప్రభుత్వ పరిశీలనలో ఉంది. అక్కడ ట్రైనింగ్ సెంటర్ పెట్టినట్లయితే పాతబస్తీ వాళ్లతోపాటు, రంగారెడ్డి జిల్లా నుండి వచ్చే వాళ్లకు కూడా అది ఉపయోగపడుతుంది. అక్కడి నిరుద్యోగ యువతకు కూడా ఉద్యోగావకాశాలు కల్పించే ఏర్పాటు చేస్తున్నామని మీ ద్వారా తెలియచేస్తున్నాను.

(ఎం.ఐ.ఎం. సభ్యుల నుండి అంతరాయం)

جناب محمد علی شبیر: اویسی صاحب! آپ میری بات کو سنیئے۔ جون کے مہینہ میں موتی گلی میں جو پروگرام ہوا تھا، اس میں آپ کے ممبر آف پارلیمنٹ، اسدالدین اویسی نے سی ایم صاحب سے گذارش کی تھی کہ حج ہاؤز میں جس طریقہ کا اسپیشل ٹریننگ پروگرام چل رہا ہے، اسی طرح کا ایک پروگرام ہمیں پرانے شہر میں بھی چاہیئے۔ سی ایم صاحب نے فوراً اس کی منظوری دیتے ہوئے ہم کو وہاں پر بھجوایا۔ میں اور آپ کے ممبر آف پارلیمنٹ، اسدالدین اویسی صاحب آفسروں کے ساتھ وہاں پر گئے۔ اس ٹریننگ پروگرام کو دیکھنے کے بعد وہاں estimate یہ آیا کہ ایک کروڑ روپے چاہیئے تاکہ اس بلڈنگ کو مکمل کیا جائے، سنٹرل اے سی کیا جائے اور اس کو سیمارس کے لئے ایک آڈیٹوریم بنایا جائے۔ ہم اس کو examine کر رہے ہیں۔ ایک کروڑ روپے خرچ کے لئے ہم نے سی ایم صاحب سے گذارش کی ہے۔ ایک کروڑ روپے کا additional fund جیسے ہی منظور ہوگا، وہاں پر کام شروع کیا جائے گا۔ وہاں پر ہر چھ مہینہ تقریباً تین سو سے چار سو طلباء کو ٹریننگ دینے کا انتظام کیا جائے گا۔

---

ఉ.10.10

## ఇందిరా క్రాంతి పథకంలో పనిచేస్తున్న ఉద్యోగులను క్రమబద్ధీకరించుట

39

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

14వ నవంబరు, 2006.

39
(ప్రశ్న సం(9732)

సర్వశ్రీ/శ్రీమతి
పద్మల అరుణ,
పి. సునీత,
ఎ. ఉమా మాధవ రెడ్డి,
పి. సుజాత,
ఎల్. లలిత కుమారి,
ఎ. శ్రీదేవి,
జి. జయలక్ష్మమ్మ,
టి. నరేంద్ర కుమార్,

ఎం.ఎల్.ఏలు.

గౌరవనీయులైన గ్రామీణాభివృద్ధి, స్వయం సహాయక గ్రూపులు, ఆంధ్రప్రదేశ్ 'ఎన్‌ఆర్‌ఇజిఎస్' ల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

ఎ) రాష్ట్రంలోని ఇందిరా క్రాంతి పథం (ఐ.కె.పి) ఉద్యోగుల సర్వీసులను క్రమబద్ధీకరించే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వం వద్ద ఉన్నదా;

బి) వారికి సరైన వేతనాలను చెల్లించడం లేదన్న విషయం వాస్తవమేనా;

సి) వారి వేతనాలను పెంచేందుకు ఏవేని చర్యలు తీసుకోవడం జరిగిందా;

డి) ఇందిరా క్రాంతి పథంలో కొనసాగుతున్న ఉద్యోగుల సంఖ్య ఎంత; రాష్ట్రంలో నిర్వహిస్తున్న అట్టి కార్యక్రమాల విధానం ఏమిటి?

సమాధానం

([illegible] మంత్రి (శ్రీ డి. నాగిరెడ్డి)):

ఎ) గ్రామీణ పేదరిక నిర్మూలనా సొసైటీ (సెర్ప్) ఎగ్జిక్యూటివ్ కౌన్సిలు, ఇందిరా క్రాంతి పథంలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులందరికి హ్యూమన్ రిసోర్సు పాలసీని ప్రకటించింది. ఈ హ్యూమన్ రిసోర్సు పాలసీ, పెంచిన నెలవారీ పారితోషికం, ఉద్యోగ భద్రత, వార్షిక ఇంక్రిమెంట్లు లీవ్ పాలసీ, ప్రయాణ భత్యాలు, ఇన్సూరెన్సు సౌకర్యాలను సమకూరుస్తున్నది. ఈ పాలసీ పదోన్నతి అవకాశాలను కూడా స్పష్టంగా పేర్కొంటున్నది.

బి) లేదండి.

సి) అవునండి.

డి) 'సెర్ప్' ఎంప్లాయీస్ కొరకు ప్రకటించిన హ్యూమన్ రిసోర్సు పాలసీని 6446 మంది కాంట్రాక్టు ఉద్యోగులకు వర్తింపచేయడమైనది. ఇందిరా క్రాంతి పథం కార్యక్రమాలను రాష్ట్రంలో విజయవంతంగా నిర్వహించడమవుతున్నది. అంతేకాక [illegible] సమస్యలో ఉంచడమైనది.

(శ్రీ వసూరాజు గౌరవనీయులైన గ్రామీణాభివృద్ధి, స్వయం సహాయక గ్రూపులు, ఆంధ్రప్రదేశ్ 'ఏపీఆర్ఈజీఎస్'ల శాఖ మంత్రిగారి ఆమోదం పొందింది.)

యు.స.ప్ర. రేటు నెం. 19212/ఆర్‌డి.../2008-2, తేది: 26-8-2008.

**కౌన్సిల్ ప్రశ్న నెం.9732 కు సంబంధించిన (బి) భాగం గురించి సభా సమక్షంలో ఉంచే వివరాలు**

**ఇందిరా క్రాంతి పథంలో ప్రాముఖ్యతగల కార్యనిర్వాహక రంగాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి**

| | | |
|---|---|---|
| సంస్థ నిర్మాణం | : | 90,97,139 మంది సభ్యులను 34,269 గ్రామ సంస్థలలో (వి.ఒ.లలో) 7,29,522 స్వయం సహాయక గ్రూపులుగా రూపొందించడమయింది. |
| ఫైనాన్స్ - రుణాలు | : | 2004-05 నుండి 2008, జులై వరకు రూ.13,537.14 కోట్ల బ్యాంకు లింకేజిలను సమకూర్చడమయింది. రుణాలను సకాలంలో తిరిగి చెల్లించినట్టి స్వయం సహాయక గ్రూపులకు రూ.247.79 కోట్ల పావలా వడ్డీ ప్రోత్సాహాన్ని చెల్లించడమయింది. |
| సామాజిక పెట్టుబడి నిధి | : | రూ.811.24 కోట్ల సంచిత సామాజిక పెట్టుబడి నిధి (సిఐఎఫ్) తో మొత్తం 20,70,009 మందికి జీవనోపాధులను కల్పించడమయింది. |
| భూమి | : | ఈ పద్దు క్రింద, 4495.53 ఎకరాల సాగవంతమైన, ఉపయోగించడానికి సిద్ధంగా వున్న భూమిని కొనుగోలు చేసి, 5061 నిరుపేద కుటుంబాలకు అప్పగించడమయింది. |
| పాడి పరిశ్రమ | : | 2500 గ్రామాలలో పాల సేకరణ కేంద్రాలను, 110 మండలాలలో బల్క్ మిల్క్ కూలర్లను ఏర్పాటుచేయటం ద్వారా గ్రామ స్థాయిలో పాల సేకరణ కార్యకలాపాలను అభివృద్ధి చేయటం. |

-2-

| | | |
|---|---|---|
| ఉపాధి అవకాశాలు | : | 2008, జూలై వరకు మొత్తం 1,22,612 మంది గ్రామీణ యువతకు నైపుణ్యం కలిగిన ఉద్యోగాలను కల్పించడమైనది. |
| బీమా | : | బీమా పథకాలలో భాగంగా, ఇందిరా జీవిత బీమా పథకాన్ని (ఆమ్ ఆద్మీ బీమా యోజన) 38 లక్షల మంది గ్రామీణ భూమిలేని వ్యవసాయ కూలీలకు వర్తింపచేయడమైనది. వివిధ బీమా పథకాలను మరో 45 లక్షల మంది వ్యక్తులకు వర్తింపచేయాలని ప్రతిపాదించడమైనది. |
| జెండర్ | : | ఈ పథకం క్రింద, 442 మండల స్థాయి సామాజిక కార్యాచరణ కమిటీలను రూపొందించడమైనది. మహిళలకు జరిగిన దౌర్జన్యం, అన్యాయానికి సంబంధించిన 9275 కేసులను పరిష్కరించడమైనది. |
| సామాజిక పర్యవేక్షణ | : | 2008-09 సంవత్సరంలో, 9.98 లక్షల ఎకరాల సేద్యానికి పైన వ్యవసాయ భూములకు సంబంధించిన కార్యాచరణ ప్రణాళికను ఆమోదించడమైనది. ఈ కార్యక్రమాన్ని, 3216 గ్రామాలు, 636 క్లస్టర్లు, 238 మండలాలలో అమలు చేయడమవుతుంది. |

డా|| ఎ. [illegible],
గ్రామీణాభివృద్ధి, ఎస్‌హెచ్‌జీలు,
ఎన్ఆర్ఈజీఎస్-ఎపి శాఖ మంత్రి.

శ్రీమతి పి. అరుణ : అధ్యక్షా, గత ప్రభుత్వ హయాంలో వెలుగు అనే కార్యక్రమం చేపట్టి, మహిళలందరు కూడా స్వయం సహాయక సంఘాలుగా ఏర్పాటు చేసుకునే వీలు కల్పించి, వారు పొదుపు చేసుకున్న డబ్బుకు ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్ ఇచ్చేది. ఆ విధంగా రాష్ట్రంలో ఏడు లక్షల డ్వాక్రా సంఘాలు ఏర్పాటు చేసిన ఘనత గత ప్రభుత్వ అధినేత శ్రీ నారా చంద్రబాబునాయుడుగారికే దక్కింది. అదే విధంగా ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత, వెలుగు పథకాన్ని తీసేసి, ఈనాడు ఇందిరా క్రాంతి పథం పేరుతో మరో కొత్త స్కీమ్‌ను అంటే పాత సీసాలో కొత్త నీరు నింపుకునే పరిస్థితికి రావడం జరిగింది. గత ప్రభుత్వ హయాంలో ముందుగా వెలుగు పథకం కింద ఆరు జిల్లాల్లో మహిళా సంఘాలను ఏర్పరచుకుని, తరువాత రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలోనూ వెలుగు పథకం అమలుచేసి, పేద మహిళలందరి జీవితాల్లో వెలుగు నింపడం జరిగింది. ఈ కార్యక్రమం అమలు కొరకు ఆనాడు యానిమ్యాటర్స్ అని, గ్రామ దీపికలు అని జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో మహిళా సంఘాల్లో అనుసంధాన కార్యకర్తలుగా వ్యవహరించేందుకు గాను ఉద్యోగస్తులను నియమించడం జరిగింది. ఆ విధంగా రాష్ట్ర వ్యాప్తంగా సుమారు పది వేల మంది వరకు అపాయింట్ చేయడం జరిగింది. అయితే ఆ పది వేల మందిలో ఇప్పుడు మంత్రిగారు చెప్పినట్లుగా హ్యూమన్ రిసోర్స్ పాలసీ కింద 6446 మంది ఉద్యోగస్తుల సర్వీసుల్ని మాత్రమే రెగ్యులరైజ్ చేసినట్లుగా చెపుతున్నారు. అంటే మిగిలిన నాలుగు వేల మంది సర్వీసుల్ని రెగ్యులరైజ్ చేయలేదు. గ్రామ సేవకుల కింద, యానిమాటర్స్ కింద వీళ్లంతా సంఘ సేవకులుగా ఉన్నారు. వారందర్నీ కూడా రెగ్యులరైజ్ చేయాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. ఎందుకంటే ఎక్కడయితే డ్వాక్రా సంఘాలున్నాయో, వెలుగు సంఘాలున్నాయో అక్కడ అర్ధాంతరంగా క్యాన్సిల్ చేసుకున్న వారికి గాని, ఋణాలు కట్టకుండా ఉన్న సంఘాల్నీ కూడా రికగ్నైజ్ చేసి ఎప్పటికప్పుడు బ్యాంకులకు గాని, గ్రామాల్లో ఉన్న డ్వాక్రా సంఘాలకు కాని అనుసంధానంగా వీరంతా పనిచేస్తున్నారు. వాళ్లందరీ సర్వీసుల్ని రెగ్యులరైజ్ చేయవలసిన అవసరం ఉంది. అదే విధంగా ఈ రోజు మహిళా సంఘాలకు పావలా వడ్డీ ఇస్తున్నామంటున్నారు. మహిళా సంఘాల్లో కూడా ఎవరికి ఇస్తున్నారు --కంటిన్యూస్‌గా, రెగ్యులర్‌గా పనిచేస్తున్న సంఘాలకు ఇస్తున్నామని చెప్పారు. కాని అటువంటి సంఘాలకు కూడా మీరు ఈరోజు ఇవ్వకుండా దాంట్లో కూడా రాజకీయాలు చొప్పించే పరిస్థితికి రావడం దురదృష్టకరం. మహిళా సంఘాలు ఏవయితే రెగ్యులర్‌గా కడుతున్నాయో వాటన్నింటికి పావలా వడ్డీ పథకం వర్తింప చేయాలని కోరుతున్నాను.

అదే విధంగా ఈ రోజు యానిమాటర్స్ యొక్క సర్వీసుల్ని రెగ్యులరైజ్ చేసే ఆలోచన ఈ ప్రభుత్వానికి ఉందా? వారందర్నీ ఇ.పి.ఎఫ్. పరిధిలోకి తీసుకొని రావాలని మీ ద్వారా గౌ.మంత్రిగారిని కోరుతున్నాను. అదే విధంగా ప్రతి జిల్లాలో కూడా వంద మంది వరకు ఐ.కె.పి.లో పనిచేస్తున్నారు. ఈరోజు నిత్యావసర వస్తువుల ధరల పెరిగిపోయి, చాలా ఇబ్బందులు పడే పరిస్థితి ఏర్పడింది. అటు బ్యాంకుకు గాని, ఇటు మండల కేంద్రానికి గాని, గ్రామానికి కాని వెళ్లాలంటే, ఆర్థికంగా మహిళలు ఇబ్బంది పడే పరిస్థితులున్నాయి. కాబట్టి కొంత మంది సర్వీసుల్నే రెగ్యులరైజ్ చేసి, మిగిలిన వారిని చేయకపోవడం చాలా బాధాకరమైనది. కాబట్టి అందులో పనిచేస్తున్న వారందరీ సర్వీసులు రెగ్యులరైజ్ చేయాలని చెప్పి మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

అదే విధంగా అధ్యక్షా, ఆమ్ ఆద్మీ పథకం గురించి అప్లికేషన్స్ ఇస్తున్నారు. సంఘాలు ఏవయితే ఉన్నాయో, ఎవరైతే పేద వారు ఉన్నారో వారందరికీ అప్లికేషన్స్ ఇచ్చి, దాని మీద పాలసీ పెట్టుకునే పరిస్థితి ఉంది అధ్యక్షా. కాని మండలంలో ఉన్న సి.సి.లు , గ్రామాల సర్పంచులు గ్రామాల్లో identification చేయకుండా తమకు నచ్చిన వారికి ఇచ్చే పరిస్థితి ఏర్పడుతున్నది. కాబట్టి గ్రామాల్లో దండోరా వేసి , గ్రామంలో ఉండే రామ

మందిరం దగ్గర కాని, పంచాయితీ కార్యాలయం దగ్గర కాని కూర్చొని అప్లికేషన్స్ నింపితే అది అందరికీ తెలుస్తుంది. ఎవరి ఇంట్లోనో కూర్చొని వ్రాయడం మంచి పద్ధతి కాదు. నా నియోజకవర్గంలోనే రెండు, మూడు గ్రామాల్లో అప్లికేషన్స్ నింపకుండా ఇస్తున్నారు. నా దగ్గర 35 సంవత్సరాల కుర్రాడు చనిపోతే ఆమ్ ఆద్మీ కింద అప్లికేషన్ ఇవ్వకపోవడం చాలా శోచనీయం. చాలా పేదవాడు అతను. సెంటు భూమి కూడా లేదు. కాబట్టి ఆమ్ ఆద్మీ పథకం అమల్లో అవకతవకలకు పాల్పడుతున్న వారి మీద తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

అదే విధంగా ఈ రోజు ఐ.కె.పి. కింద పని చేస్తున్న ఉద్యోగస్తులందరూ ఈ రోజు ధర్నా చేస్తున్నారు. ప్రతిపక్ష నాయకులకు కూడా వారు రిప్రజెంటేషన్స్ ఇవ్వడం జరిగింది. బ్యాంకులు ఈ రోజు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పావలా వడ్డీ పథకానికి ఏవయితే లింకేజ్‌లు ఉన్నాయో వాటన్నింటిని ఇవ్వకపోవడం వల్ల కూడా వారు ధర్నా కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. అయితే ప్రస్తుతం మా డిమాండ్ ఏమిటంటే, ఐకెపి కింద ఉన్న 6446 మంది ఉద్యోగస్తుల సర్వీసులే కాకుండా, మిగిలిన నాలుగు వేల మంది ఉద్యోగస్తుల సర్వీసుల్ని రెగ్యులరైజ్ చేయాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ జి. చిన్నారెడ్డి : *అధ్యక్షా, ఈ రాష్ట్రంలో జనాభాలో సగ భాగం అయినటువంటి మహిళలు మరీ ముఖ్యంగా పేద మహిళల ఆర్థిక పరిస్థితిని బాగు చేయడానికిగాను గౌ.ముఖ్యమంత్రిగారు పావలా వడ్డీ పథకాన్ని ప్రవేశపెట్టారు. గౌ.సభ్యురాలు చెప్పినట్లుగా, గత ప్రభుత్వ హయాంలో వారు దిగిపోయే నాటికి ఈ రాష్ట్రంలో ఉన్న సంఘాల సభ్యుల సంఖ్య 67 లక్షలు. ఈ నాలుగు సంవత్సరాల కాలంలో అదనంగా మరో రెండు లక్షల గ్రూపుల్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేసి, ఇంకొక 23 లక్షల మందిని ఈ సంఘాల్లోకి తీసుకుని రావడం జరిగింది. ఆ ప్రకారం ప్రస్తుత సభ్యత్వం దాదాపు 91 లక్షల మంది సంఘాల్లో సభ్యురాళ్లుగా ఉన్నారు. రేపు రాబోయే డిసెంబరు నాటికి ఈ సంఖ్యను ఒక కోటి వరకు తీసుకుని వచ్చే ప్రయత్నం జరుగుతోంది. దాదాపుగా రాష్ట్రంలో ఉన్న పేద మహిళలందర్నీ ఈ గ్రూపుల్లో తీసుకుని రావాలని, వాళ్లకు బ్యాంకు లింకేజ్ ద్వారా పావలా వడ్డీ పథకం ద్వారా ఋణాల్చి, వాళ్లల్లో ఉన్న బీదరికాన్ని పారద్రోలాలి అనే ప్రధాన ఉద్దేశ్యంతో ఈ ప్రభుత్వం* పనిచేస్తోంది. గత ప్రభుత్వ హయంలో మహిళల జీవితాల్లో వెలుగు నింపామనే మాట చెపుతున్నారు. వెలుగు తర్వాత విషయం. వాస్తవంగా ఆనాడు రూపాయి, రూపాయి పావలా వడ్డీతోనే తెలుగుదేశం ప్రభుత్వం దిగిపోయే సంవత్సరం నాటికి బ్యాంకు లింకేజీల ద్వారా కేవలం రూ.751 కొట్లు మాత్రమే మహిళలకు ఇప్పించగలిగారు. కాని పోయిన సంవత్సరం రాజశేఖర్‌రెడ్డిగారి నాయకత్వంలోని ఈ ప్రభుత్వం దాదాపుగా 7 వేల కోట్ల రూపాయిలు ఈ మహిళా సంఘాలకు పావలా వడ్డీకే ఋణాలు ఇప్పించడం జరిగిందని కూడా మీ ద్వారా తెలియచేస్తున్నాను.

ఉ.10.20

అదే ప్రకారంగా ఈ సంవత్సరం రు.11000 కోట్ల వరకూ మహిళా సంఘాలకు ఇచ్చే ప్రయత్నం జరుగుతోంది. ఈ రోజు, ఈ దేశంలో, ఈ రాష్ట్రంలో ఎక్కడా కూడా ఏ రాష్ట్ర ప్రభుత్వమూ కాంట్రాక్ట్ ఎంప్లాయీస్‌కు హ్యూమన్ రిసోర్స్ పాలసీని అమలు చేసిన దాఖలాలు లేవు. మొదటిసారిగా డా. వైఎస్. రాజశేఖర రెడ్డిగారి ఆదేశాల మేరకు హెచ్‌ఆర్ పాలసీని అనౌన్స్ చేయడం జరిగింది. దాంతో వారికి ఉద్యోగ భద్రత కాని, శాలరీ పెంపుదల కాని, వారికి కావలసిన పర్మనెంట్ ఎంప్లాయ్‌మెంట్ కాని, ప్రభుత్వంలో వుండే

వారికి ఎటువంటి సౌకర్యాలు వుంటాయో, అవన్నీ ఇచ్చే ప్రయత్నం జరుగుతోంది. ఆ ప్రకారంగా ఈ సంస్థలో పని చేస్తున్న 6446 మంది ఉద్యోగస్తులకు ఈ ప్రకటించిన పథకం వర్తిస్తోంది.

ఈ రోజు గ్రామ దీపికలు కాని, సంఘమిత్రలు కాని, ఎన్యూమరేటర్లు కాని, వీరందరూ దాదాపుగా 5000 మంది వరకూ వుంటారు. కాని వాస్తవంగా వీరు ఉద్యోగస్తులు కారు. మహిళా సంఘాలలో వుండే సభ్యులు మాత్రమే. వారిలో మెజారిటీ మెంబర్స్ ఇల్లిటరేట్స్‌గా వున్నారు. ఈ సంఘాలలో కొద్దో గొప్పో చదువుకున్న వారు ఎవరైతే వున్నారో, వారి సేవలను వాడుకోవడం జరుగుతోంది. వారి సేవలను వినియోగించుకున్నందుకు గాను వారికి కొంత ఆనరోరియమ్ ఇవ్వడం జరుగుతోంది. వారికి నెలలో కొన్ని రోజులు పనిచేసే అవకాశం వుంటుంది.

అందువల్ల వారు ఈ గ్రామీణాభివృద్ధి సంస్థ ' సెర్ప్ ' ద్వారా నియమించబడిన ఉద్యోగస్తులు కారు. గ్రామాలలో పనిచేసే విలేజ్ ఆర్గనైజేషన్సే వారికి కావలసిన సేవలు అందించడానికి వారి సంఘాలలో చదువుకున్న సభ్యులను ఎంపిక చేసుకుని వారికి కొంత ఆనరోరియమ్ ఇవ్వడం జరుగుతోంది. ఈ రోజు ' సెర్ప్ ' ద్వారా అపాయింట్ కాబడిన మాస్టర్ బుక్ కీపర్స్ , మండల్ ట్రైనింగ్ కోఆర్డినేటర్స్, కాని, కమ్యూనిటీ కోఆర్డినేటర్స్ కాని, కమ్యూనిటీ సర్వేయర్స్ కాని, ఎపిఎంలు కాని, డిపిఎంలు కాని, మొత్తం 6446 మంది వున్నారు. వారికందరికీ హెచ్ఆర్ పాలసీని వర్తింపజేయడం జరుగుతోంది. గౌరవ ముఖ్యమంత్రి గారిని ఈ మధ్యనే వారు కలిసినపుడు వారి రెమ్యూనరేషన్‌ను పెంచే విధంగా చర్యలు తీసుకోమని చెప్పడం జరిగింది. తప్పకుండా విలేజ్ ఆర్గనైజేషన్లకు చెప్పి వారి రెమ్యూనరేషన్‌ను పెంచే ప్రయత్నం చేస్తాము.

శ్రీమతి పి. అరుణ : గౌరవ ముఖ్యమంత్రి గారు గత డిసెంబరులో అస్యూరెన్స్ ఇచ్చారు. వారికి అందరికీ ఈ గ్రామీణాభివద్ధి శాఖలో వెలుగు పథకంలో పనిచేస్తున్న వారికందరికీ రెగ్యులరైజ్ చేస్తామని చెప్పడం జరిగింది. కాని గౌరవ మంత్రి గారు చెప్పేది, 10000 మందిలో 6446 మంది సర్వీసులను రెగ్యులరైజ్ చేస్తామని అంటున్నారు. వీరికందరికీ హెచ్ఆర్ పాలసీని ఇవ్వడానికి సిద్ధంగా వున్నామని అన్నారు. నేను అడిగేది మిగిలిన గ్రామ దీపికలు కాని, ఎన్యూమరేటర్లు కాని, వారు ఎక్కువగా గ్రామాలలో పనిచేస్తున్నారు. వారి చేత ఎక్కువ పని చేయించి, తక్కువ డబ్బులు ఇస్తున్నారు. రు.500 చొప్పున ఇస్తున్నారు. అవి ఎట్లా సరిపోతాయి ? గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా వీరిని అందరినీ తీసుకునే ఆలోచన ప్రభుత్వం చేస్తుందా ? వీరికందరికీ కూడా హెచ్అఆర్ పాలసీని ఇవ్వడానికి ప్రభుత్వం ఆలోచన చేస్తుందా ?

డా. జి.చిన్నారెడ్డి : నేను ఇంతకు ముందే గౌరవ సభ్యులకు తెలియజేయడం జరిగింది. వీరంతా సంఘాలలో వుండే మహిళలు తప్ప ఉద్యోగస్తులు కాదు.

శ్రీమతి పి. అరుణ : చిత్తూరు జిల్లాలో సంఘమిత్ర గ్రూప్ మెంబర్స్ ఇంచుమించు ఒక నెల రోజుల నుంచీ ధర్నాలు చేస్తున్నారు, ప్రభుత్వం ఇప్పటివరకూ స్పందించిన పరిస్థితి లేదు. ఎందుకంటే మీ మీద చాలా ఆశలు పెట్టుకుంటున్నారు. మేము అడిగేది ఏమిటంటే, గ్రామీణాభివృద్ధి శాఖలో వారిని విలీనం చేసుకుని, వారినందరినీ రెగ్యులరైజ్ చేస్తారా లేదా ? లేకపోతే ప్రైవేటుగా ఏమైనా ఏర్పాటు చేసి వారి సేవలను పొందే ఆలోచన ప్రభుత్వం చేస్తుందా ?

డా. జి.చిన్నారెడ్డి : ప్రతి గ్రామ సంఘానికీ ఒక గ్రామ సంఘ అధ్యక్షురాలు వున్నారు, కార్యదర్శి వున్నారు, కోశాధికారి వున్నారు. వారు ఎటువంటి రెమ్యూనరేషన్ లేకుండా వారి సేవలను మిగిలిన సంఘాలకు అందించడం జరుగుతోంది. అదే ప్రకారంగా మండల మహిళా సమాఖ్యలు, జిల్లా మహిళా సమాఖ్యలు వున్నాయి. వారిని అందరినీ ఉద్యోగస్తులుగా పరిగణించి హెచ్ఆర్ పాలసీని వర్తింపజేయడమంటే అది సాధ్యపడే పని కాదు.

ఈ సంఘాలలో పనిచేసే చదువుకున్న మహిళకు గ్రూప్స్‌ను ఆర్గనైజ్ చేయించడం కాని, బ్యాంక్ లింకేజ్ కాని, బుక్ కీపింగ్ అండ్ అకౌంటింగ్ కాని, ఇటువంటి మంచి కార్యక్రమాలను సంఘాలలో వుండే వారు మాట్లాడుకుని చేసుకోవడం జరుగుతోంది. ఎందుకంటే, ఎక్కువగా ఈ ఆదాయ వనరులు తక్కువగా వుండే మహిళలు గ్రామీణ ప్రాంతాలలో వున్నారు కాబట్టి, వారికి కొద్దో గొప్పో ఈ ఆదాయం ఇవ్వాలనే ఉద్దేశ్యంతో కొంత రెమ్యూనరేషన్‌ను ఆ సంఘాలు మాట్లాడుకుని వారికి ఇవ్వడం జరుగుతోంది కాని, ఇందులో ప్రభుత్వ ప్రమేయం కాని, సెర్ప్‌ల ప్రమేయం కాని ఏమీ లేదు.

సెర్ప్ ద్వారా అపాయింట్ అయిన ఉద్యోగస్తులకు అందరికీ ఈ హెచ్ఆర్ పాలసీ వర్తిస్తుంది. ఆ సంఘాలలో సర్వీసు ప్రొవైడర్స్‌గా పనిచేస్తున్న వారిని కూడా ఉద్యోగస్తులుగా ట్రీట్ చేసి వారికి హెచ్ ఆర్ పాలసీని ఇంప్లిమెంట్ చేయడం సాధ్యం కాదు. ఆ రకంగా ఇంప్లిమెంట్ చేస్తే, ప్రతి అధ్యక్షురాలు, కార్యదర్శి, కోశాధికారి మమ్మల్ని ఉద్యోగస్తులుగా ట్రీట్ చేయమని కోరితే ప్రభుత్వం ఇంత పెద్ద ఎత్తున కార్యక్రమం చేయడం కష్టమని తమరి ద్వారా గౌరవ సభ్యురాలికి మనవి చేస్తున్నాను.

శ్రీమతి పి. అరుణ : అధ్యక్షా, ఈ రోజు ప్రధానమైన సమస్య, ఇందిరా క్రాంతి పథకంలో వున్న మహిళలను, డ్వాక్రా సంఘాల సభ్యులు ఎవరైతే వున్నారో, వారికి సరియైన గుర్తింపు లేకుండా పోయింది. రాష్ట్రంలో సుమారుగా 10000 మంది పై చిలుకు అందులో పని చేస్తుంటే, 6000 మంది సర్వీసులను రెగ్యులరైజ్ చేయడం జరిగింది. మిగిలిన 4000 మందినీ రెగ్యులరైజ్ చేసి, వారికి ఇపిఎఫ్ వంటి సదుపాయాలను ఇచ్చి, హెచ్ఆర్ పాలసీని వర్తింపజేయాలని కోరుతున్నాను. ప్రభుత్వం ఆ విధంగా చేయనందుకు మా పార్టీ తరపున నిరసన తెలుపుతున్నాను.

గ్రామాలలో వున్న గ్రామ సేవకులకు నెల రోజులు పని చేస్తే మా ప్రభుత్వ హయాంలో రు.500 నెలకు ఇస్తే, ఇప్పుడు రు.250 ఇస్తున్నారు. హెచ్ఆర్ పాలసీని వారికి వర్తింపజేయకపోవడం చాలా అన్యాయం . ముఖ్యమంత్రి గారు హామీని గతంలో ఇచ్చారు. అట్లా చేయనందుకు మేము నిరసన తెలియజేస్తున్నాను. ఇది ఇందిరా క్రాంతి పథకం లాగ లేదు, ఇందిరా భ్రాంతి పథకంలాగ వుంది.

## నకిలీ ఆర్.సి. పుస్తకాల జారీ

ప్రశ్న నెం. 40( 9616)

సర్వశ్రీ పి. శంకర రావు(షాద్‌నగర్), పి. వీరన్న (మహబూబ్‌నగర్) – గౌరవనీయులైన రవాణా శాఖా మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ః

(అ) ఆర్‌టిఎ అధికారులతో ఉద్యోగుల ముఠా కుమ్మక్కై రాష్ట్రంలో ముఖ్యంగా హైదరాబాదులో లేని వాహనాలకు నకిలీ ఆర్‌సి పుస్తకాలను జారీ చేస్తున్న విషయం వాస్తమేనా ?

(ఆ) అట్టి నకిలీ ఆర్‌సి పుస్తకాలను సమర్పించి, బ్యాంకులను మోసం చేయడం ద్వారా ఈ ముఠాలు బ్యాంకు రుణాలను పొందుతున్న విషయం కూడా వాస్తవమేనా ?

(ఇ) అయితే ఇప్పటి వరకూ నమోదైన అట్టి కేసుల సంఖ్య ఎంత ?

(ఈ ) ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి ?

**రవాణా శాఖా మంత్రి ( శ్రీ కన్నా లక్ష్మీనారాయణ )ః**

(అ) ఆదిలాబాదు జిల్లా, మంచిర్యాలలో నకిలీ రిజిస్ట్రేషను ధృవపత్రాలకు సంబంధించిన ఒక కేసును రవాణా శాఖ కనుగొంది. పోలీసు శాఖ ఇటీవల హైదరాబాదదు, సైబరాబాదులలో నకిలీ రిజిస్ట్రేషను ధృవపత్రాలను కనుగొంది.

(ఆ) అవునండీ

(ఇ) 3 కేసులను రిజిస్టర్ చేయడమైంది.

(ఈ ) నకిలీ రిజిస్ట్రేషను ధృవపత్రాల ముఠాకు సంబంధించిన కేసులను పోలీసు శాఖ దర్యాప్తు చేస్తున్నది. ఈ కేసులలో రవాణా శాఖ ఉద్యోగుల ప్రమేయం గురించి రవాణా శాఖ దర్యాప్తు జరుపుతున్నది.

ఉ.10.30

MR. SPEAKER: Now, 10.30 A.M. Question Hour is closed. Rest of the questions deemed to have been answered. I request the Minister for Municipal administration and Urban Development to move the motion for leave to introduce the Andhra Pradesh Municipalities (Amendment) Bill, 2008".

శ్రీ ఎమ్.ఎగఫూర్ః మేము ప్రొటెస్ట్ చేస్తాము సార్.

మిస్టర్ స్పీకర్ః గఫూర్ గారూ, మీ ప్రొటెస్ట్ రిజిస్టర్ అయ్యింది.At 10.30 A.M. we will close the Question Hour. Please co-operate. CPM’s protest is registered. Nothing beyond that. That is final now. I am sorry.

# ప్రభుత్వ బిల్లు

## 2008, ఆంధ్రప్రదేశ్ పురపాలక సంఘాలు (సవరణ) బిల్లు

(ప్రతిపాదించబడినది)

SRI KONERU RANGA RAO: Speaker Sir, I beg to move:

" That leave be granted to introduce the Andhra Pradesh Municipalities (Amendment) Bill, 2008"

MR. SPEAKER: Motion moved. The question is:

" That leave be granted to introduce the Andhra Pradesh Municipalities (Amendment) Bill, 2008"

(PAUSE)

The motion is carried and the Bill is introduced.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు(కొనసాగింపు)

(సిపిఎమ్ సభ్యులచే అంతరాయం )

MR. SPEAKER: Narsimhaiah garu మీ పార్టీ తరపున నిరసన తెలుపుతామన్నారు. మీ పార్టీ నిరసన రిజిస్టరయ్యింది. we have taken very conscious decision to ensure that the agenda listed for the day has to be completed. at 10.30 sharp the question hour will be closed. మీరు ప్రొటెస్ట్ చేసినా అది రిజిస్టర్ అవుతుంది. ప్రొటెస్ట్ చేసేటప్పుడు మాట్లాడటం వల్ల ఎక్కువ టైం అయిపోతుంది. అందువల్ల మీరు ప్రొటెస్ట్ తెలిపితేచాలు. that will be registered. That is very well established practice which will be followed here also. Yes, I have made it very clear. ఇప్పుడు మీరు తెలిపిన నిరసన అసెంబ్లీ రికార్డులలో రిజిస్టర్ అయ్యింది. Any other party who want's to register the protest. It will be registered. మీరు ప్రొటెస్ట్ తెలిపి వాకౌట్ చేసేటప్పుడు మాట్లాడటం అనేది సాధ్యం కాదు. దాని వలన టైం ఎక్కువ అవుతున్నది. అందువలన పదిన్నర తరువాత It is not possible. It will not be allowed. We have to follow it. Your protest is registered Sir. I request the Minister for Municipal Administration and Urban Development to move the motion for leave to introduce the Hyderabad Metropolitan Development Authority (Amendment) Bill, 2008.

Now, kindly co-operate. It is over now. I request all the Floor Leaders మీకు బాధాకరంగా వుండొచ్చు. కాని పద్ధతులు పాటించాలి కదా? Every issue is important. మీరు మాట్లాడి ప్రొటెస్ట్ రిజిస్టర్ చేస్తామంటే పదిన్నర తరువాత మాత్రం it is not possible. మీరు ప్రొటెస్ట్ చేస్తే చాలు. That walk out will be registered. But, 10.30 sharp the curtain will fall nothing beyond that. Whether it is ఆ ప్రశ్న మధ్యలోవున్నా పదిన్నరకు క్వశ్చనవర్ క్లోజ్ అవుతుంది... Nothing more. Kindly understand. This is to ensure that the House which has to complete its agenda. మన అజెండా కూడా పూర్తి చేసుకోవాలి కదా? Nothing more. I am sorry. ప్రతి అంశానికి ఇంత సమయం అని కచ్చితంగా పాటించాలి. లేకపోతే అజెండా పూర్తి కాదు. Minister garu there is no ambiguity in this. I am very clear . At 10.30 the curtain will fall and the question hour will be closed. One hour is listed for question hour. కాని మనం రెండు గంటలు, మూడు గంటలు ఒక్కోసారి నాలుగు గంటల పాటు కూడా క్వశ్చనవర్ జరుపుకుంటున్నాము. కాని ఇప్పుడు అలా కుదరదు. After one hour the matter is closed. This is final now. పదిన్నరకల్లా క్వశ్చనవర్‌క్లోజ్

అవుతుంది. పదిన్నర తరువాత వాకౌట్ చేస్తే అది రిజిస్టర్ అవుతుంది. అంతే కాని వాకౌట్ చేసే ముందు మాట్లాడతామంటే కుదరదు. Nothing more on that. 10.30 the question hour will be closed. It will be registered. I went on record. CPM protest is registered. మీ నిరసన అసెంబ్లీ రికార్డులలో రిజిస్టర్ అయ్యింది. From today onwards the curtain will fall at 10.30. Whether you like it or not. At 10.30 we will close it. Narsimhaiah garu in the interest of the House I told. బిఎసిలో డెసిషన్‌తీసుకున్నాము.

## ప్రభుత్వ బిల్లు

## 2008, హైద్రాబాదు మహానగరాభివృద్ధి సంస్థ (సవరణ) బిల్లు

(ప్రతిపాదించబడినది)

SRI KONERU RANGA RAO: Speaker Sir, I beg to move:

> " That leave be granted to introduce the Hyderabad Metropolitan Development Authority ( Amendment) Bill, 2008"

MR. SPEAKER: Motion moved. The question is:

> " That leave be granted to introduce the Hyderabad Metropolitan Development Authority ( Amendment) Bill, 2008"

(PAUSE)

The motion is carried and the Bill is introduced.

(సిపిఎమ్ సభ్యులచే అంతరాయం కొనసాగింపు )

Narsimhaiah garu, before I take up the next bill దయచేసి సహకరించండి. మీ ఆవేదనను అర్థం చేసుకున్నాను. కాని the agenda for the day has tobe completed కదా? ఆఅఇలో అందరు ఫ్లోర్‌లీడర్స్ కలిసి తీసుకున్న నిర్ణయం కదా? So, it has to be followed. I am sorry. I am not getting any kind of support from the Floor Leaders. Not even a single day nor a single issue if I don't get the support, how do you expect the House to run. దయచేసి అర్థం చేసుకోండి I will give Tea break. I will seek your opinion again and come back. I will allow you. First I will seek your opinion. Now, Tea Break for ten minutes.

(The House then adjourned for Tea Break at 10.38 a.m.)

(After Tea-break, the House reassembled at 11.10 a.m. Sri B. Vedavyas in the Chair)

CHAIRMAN: Now, let us take up the Bills.

## ప్రభుత్వ బిల్లులు

## 2008, ఆంధ్రప్రదేశ్ ఆబ్కారీ (సవరణ) బిల్లు

(ప్రతిపాదించబడినది)

SRI K. ROSAIAH (Deputising the Hon'ble Minister for Excise & Prohibition): Chairman Sir, I beg to move:

" That leave be granted to introduce the Andhra Pradesh Excise (Amendment) Bill, 2008."

CHAIRMAN: Motion moved. The question is:

" That leave be granted to introduce the Andhra Pradesh Excise (Amendment) Bill, 2008."

(PAUSE)

The motion was carried and the Bill was introduced.

## 2008, ఆంధ్రప్రదేశ్ పురపాలక ట్రామ్ వేల (నిర్మాణం, నడుపుట, నిర్వహణ) బిల్లు

(ప్రతిపాదించబడినది)

SRI KONERU RANGA RAO: Speaker Sir, I beg to move:

" That leave be granted to introduce the Andhra Pradesh Municipal Tramways (Construction, Operation and Maintenance) Bill, 2008".

CHAIRMAN: Motion moved. The question is:

" That leave be granted to introduce the Andhra Pradesh Municipal Tramways (Construction, Operation and Maintenance) Bill, 2008"

(PAUSE)

The motion was carried and the Bill was introduced.

## ప్రకటన

## శాసనమండలిలో ఆమోదించబడిన బిల్లులను గురించి

CHAIRMAN: I have received a message from the Chairman of Andhra Pradesh Legislative Council Dr Chakrapani in accordance with the Rule 227 of the Adhoc Rules of Procedure & conduct of business in the A.P. Legislative Council I transmit a transferred copy of each of the bills as passed by the Legislative Council on 28th August 2008 and signed by me.

1. The Andhra Pradesh Advocate' Clerks' Welfare Fund Amendment Bill, 2008 (L.C.Bill No.1 of 2008).
2. The Andhra Pradesh Land Reforms (Ceiling on Agricultural Holdings) Act, 1973 (2nd Amendment) Bill, 2008 (L.C.Bill No.2 of 2008).
3. The Andhra Pradesh Universities (Amendment) Bill, 2008 (L.C.Bill No.3 of 2008).

## సంతాప ప్రతిపాదనలు

### 1. ఆంధ్రప్రదేశ్ శాసన సభ మాజీ సభ్యులు శ్రీ భీమిరెడ్డి నరసింహారెడ్డి గారి మృతిపట్ల

Chairman:

"This House places on record its deep sense of sorrow at the demise of Sri Bheemireddi Narsimha Reddy, former Member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family."

Sri Bheemireddi Narsimha Reddy was born in Karvirala Kothagudem of Tungaturthi Mandal, Nalgonda District in 1922.

The Member represented to Suryapeta Assembly Constituency in 1957 and Tungaturthi Assembly Constituency of Nalgonda District in 1967. The Member represented to the Miryalagudem Lok Sabha Constituency in 1971, 1984 and 1991. He strived hard for the welfare of the people in his Constituencies.

Sri Bheemireddi Narsimha Reddy took Leadership of the ryot and other agitations. He has conducted not only many agitations against bondage but also fought against Nizam.

He expired on 9th May, 2008.

### 2. ఆంధ్రప్రదేశ్ శాసన సభ మాజీ సభ్యులు శ్రీ పిట్టా వెంకటరత్నం గారి మృతిపట్ల

"This House places on record its deep sense of sorrow at the demise of Sri Pitta Venkata Ratnam, former Member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family."

Sri Pitta Venkata Ratnam was born in Atlapragada Kondur Village of Krishna District in 1950. He represented Thiruvur Assembly Constituency of Krishna District from 1985 to 1989. He rendered enormous services for the development of his Constituency.

He expired on 9th May, 2008.

3. ఆంధ్రప్రదేశ్ శాసన సభ మాజీ సభ్యులు శ్రీమతి టి.ఇ.ఎస్. ఆనందా బాయి గారి మృతిపట్ల

"This House places on record its deep sense of sorrow at the demise of Smt T.E.S. Ananda Bai, former Member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family."

Smt T.E.S. Ananda Bai was born in Mylavaram Village of Krishna District. She represented Gannavaram Assembly Constituency during 1972 to 1978. She rendered enormous services for the development of poor, downtrodden and weaker sections of the Society.

She expired on 17th May, 2008.

4. ఆంధ్రప్రదేశ్ శాసన సభ మాజీ సభ్యులు శ్రీ డి. అచ్యుత రామయ్య గారి మృతిపట్ల

"This House places on record its deep sense of sorrow at the demise of Sri D. Achuta Ramaiah, former Member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family."

Sri D. Achuta Ramaiah represented Ichapuram Assembly Constituency of Srikakulam District from 1994 to 1999. He rendered enormous services for the development of his Constituency.

He expired on 28th June, 2008.

5. ఆంధ్రప్రదేశ్ శాసన సభ మాజీ సభ్యులు శ్రీ సి. నారాయణ రెడ్డి గారి మృతిపట్ల

"This House places on record its deep sense of sorrow at the demise of Sri C. Narayana Reddy, former Member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family."

Sri C. Narayana Reddy was born in Reddyvaripalli Village of Anantapuram District in the year 19261950. He represented Kadiri Assembly Constituency of Anantapuram District during 1972 to 1978. He rendered enormous services for the development of his Constituency.

He expired on 7th July, 2008.

(The House then observed two minutes of silence nem-com in respect of departed Souls)

## జీరో అవర్

శ్రీ వి . నరేందర్ రెడ్డి (మహబూబాబాద్)ః అధ్యక్షా, ఈ రాష్ట్రంలోని దాదాపు 22 వేల మంది సర్పంచులు తమ కష్టాలు చెప్పుకోవాలని, తాము పడుతున్న ఇబ్బందులను మన అసెంబ్లీ దృష్టికి తీసుకరావాలనే ఉద్దేశ్యంతో నిన్న ఇందిరాపార్కు దగ్గర శాంతియుతంగా ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. వాస్తవంగా 73, 74 వ రాజ్యాంగ సవరణల ద్వారా స్థానిక సంస్థలకు సంక్రమించిన అధికారాలు, నిధులను వాటికి బదలాయింపు చేస్తామని చెప్పి, ముఖ్యంగా అధికారంలోకి వచ్చేముందు ఈ ప్రభుత్వం తన మొదటి సంతకం స్థానిక సంస్థలకు అధికారాలు, నిధుల బదలాయింపుకు సంబంధించిన ఫైలు పైనే పెడతామని చెప్పి, ఇంతకు ముందున్న పరిస్థితి

భిన్నంగా ఈరోజు సర్పంచులను ఉత్సవ విగ్రహాలుగా మార్చేశారు. ఈరోజు గ్రామ సచివాలయాలని పేరు పెట్టుకున్నాం . ఈరోజు సర్పంచుల అధికారాలను కోసి, ఓడిపోయిన సర్పంచులు, గ్రామాలలో వారికి సంబంధించిన కార్యకర్తలతో కమిటీలను వేసుకుని, సర్పంచులకు అధికారాలు, నిధులు లేకుండా లేచి, సర్పంచులకు గౌరవం లేకుండా చేసి ..

(అధికార పార్టీ సభ్యుల నుంచి తీవ్ర అభ్యంతరం )

నిన్నటి రోజున సర్పంచులు రాజకీయాలకు అతీతంగా ధర్నా చేపట్టారు. ఈరాష్ట్రంలో వున్న 22 వేల మంది సర్పంచులలో 90 శాతం మంది నిన్న ధర్నాలో పాల్గొన్నారు. ఒక్క పార్టీయే కాదు సార్, కాంగ్రెస్ పార్టీతో సహా అన్ని పార్టీలకు చెందిన సర్పంచులు ధర్నాలో పాల్గొన్నారు. ఒకసారి వారి బాధ వినవలసిన బాధ్యత ఈ ప్రభుత్వానికి లేదా సార్? ఈరోజు సర్పంచుల అధికారాలన్నీ కోసేశారు. నిధులను తగ్గించారు. జీ.ఓ. నెం . 13 ను జారీ చేసి, రూ . 90 లక్షల చొప్పున మండలాలకు ఇచ్చుకుంటూ, తద్వారా వారి కార్యకర్తలకు ఇచ్చే ప్రయత్నం చేస్తున్నారు. ఈరోజు రాజీవ్‌గాంధీ పేరు చెబుతున్నారు . మహాత్మాగాంధీ ... .....

మిస్టర్ ఛైర్మన్ ః నరేందర్‌రెడ్డిగారూ, ఇది జీరో అవర్ . జీరో అవర్‌లో డిస్‌కషన్ ఉండదు. అడగాలనుకుంటే స్పెసిఫిక్‌గా అడగండి, రెండు నిముషాలలో చెప్పండి.

శ్రీ వి. నరేందర్ రెడ్డి ః సార్, సర్పంచులు తమ ఇబ్బందులను చెప్పుకోవడానికి వచ్చారు.

ఉ.11.20

సర్పంచులు వాళ్ల ఇబ్బందులు చెప్పడానికి వచ్చారు. శాంతియుతంగా చేస్తున్న ధర్నా కార్యక్రమం మీద ఈ రాష్ట్ర ప్రభుత్వ దమనకాండ ఎలా ఉందంటే సర్పంచులను బట్టలు విప్పించి కొట్టారు. మహిళలని కూడా చూడకుండా కొట్టారు. పైశాచికంగా లాఠీఛార్జి చేశారు. పోలీసు స్టేషన్‌కు తీసుకువెళితే, మేము అందరం శాసనసభ్యులం వెళ్లి వారిని విడిపించడం జరిగింది. ఈ రోజు వారందరూ ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్నారు. ఈ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రిగారికి బాధ్యత లేదా? కాంగ్రెసు పార్టీ సర్పంచ్‌లు కూడా ఉన్నారు.

(అంతరాయం )

ఛైర్మన్ః ఇది డిస్కషన్ కాదు. జీరో అవర్. Do you want a discussion in Zero Hour? స్పెసిఫిక్ పాయింట్ అడగండి.

శ్రీ వి. నరేందర్ రెడ్డిః సర్పంచ్‌లు అంటే ఎవరు? గ్రామానికి ప్రథమ పౌరులు సర్. వాళ్లతో చర్చించవలసిన అవసరం ఉందా, లేదా? పోలీసులకు చెప్పి కొట్టించడం న్యాయమా? వారు ఈ రోజు ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్నారు. రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీల వారు చేస్తున్నారు. ప్రభుత్వం స్పందించవలసిన అవసరం ఉంది. దమనకాండకు బాధ్యులైన అధికారులు క్షమాపణ చెప్పవలసిన అవసరం ఉంది. వారిని చర్చలకు పిలవాలి. స్థానికసంస్థలకు అధికారాలు బదిలీ చేయాలి. ముఖ్యమంత్రిగారు రెస్పాండ్ కావాలి. వారికి జవాబు చెప్ప వలసిన అవసరం ఉంది. నిన్న జరిగిన లాఠీ ఛార్జికి ప్రభుత్వం క్షమాపణ చెప్పవలసిన అవసరం ఉంది.

( అంతరాయం )

శ్రీ జె.సి. దివాకర్ రెడ్డిః నోట్ చేసుకున్నాను.

ఛైర్మన్ః జీరో అవర్‌లో ప్రొసిజర్ ఏమిటి? మినిస్టరుగారు నోట్ చేసుకున్నారు. జీరో అవర్‌లో ప్రొసిజర్ ఏమిటో మీకు తెలుసు. మీకు తెలియకపోతే మీ లీడర్సును అడగండి. మీరందరూ సీనియర్ లెజిస్లేటర్స్.

(ఈ దశలో టిడిపి సభ్యుల నుండి అంతరాయం)

శ్రీ జె.సి. దివాకర్ రెడ్డిః ఇది ఒక్క నిమిషంలో చెప్పే సమాధానం కాదు. ఎలాబరేట్‌గా చెప్పవలసినది. జీరో అవర్‌లో సాధ్యం కాదు. మరొక ఫార్మ్‌లో రమ్మనండి. వారిని నోటీసు ఇవ్వమనండి. We are prepared to give replies.

ఛైర్మన్ః మీరు అడిగారు. మినిస్టరుగారు వేరే ఫార్మ్‌లో రమ్మని చెప్పారు. మీరు రెయిజ్ చేయడమే తప్ప, పూర్తి సమాధానం రాదు. కూర్చోండి.

( సర్పంచ్‌లపై రాష్ట్ర ప్రభుత్వం దమన కాండ నశించాలి అని టిడిపి సభ్యులు నినాదాలు చేశారు.)

జీరో అవర్‌లో ఈ విధంగా చేయడం పద్ధతి కాదు. ప్లీజ్ సిట్ డౌన్.

(అధికార పక్ష సభ్యుల నుండి అంతరాయం )

( ఈ దశలో టిడిపి సభ్యులు పోడియం వద్దకు వచ్చి సర్పంచ్‌లపై రాష్ట్ర ప్రభుత్వం దమన కాండ నశించాలి, ముఖ్యమంత్రిగారు సమాధానం చెప్పాలి అని నినాదాలు చేశారు.)

ఒక్క నిమిషం ఆగండి. మంత్రిగారు చెబుతానని అంటున్నారు. సుబ్బారాయుడుగారు, మీరు సీనియర్ మెంబర్, జీరో అవర్‌లో ప్రొసిజర్ తెలుసు. I am sorry , I won't allow all of you. You know that we are in Zero Hour. I am sorry. No, I will not allow it. ుకు ప్రొసిజర్ తెలియకపోతే మీ లీడర్‌ను అడగండి.

(టిడిపి సభ్యులు పోడియం వద్ద నుండి వెళ్లి వారి వారి సీట్లలో కూర్చున్నారు.)

శ్రీ కె. ప్రతాపరెడ్డిః అధ్యక్షా, గత నాలుగుసంవత్సరాల పోరాటంతో మా నియోజక వర్గ హెడ్‌క్వార్టర్‌లో డిగ్రీ కళాశాల మంజూరు అయింది. ఆ కళాశాలకు కావాలసిన స్థలం కాని పౌర జీవనం కొరకు నిధులు కాని మంజూరు కాలేదు. చాలీచాలని అకామడేషన్‌తో, కూలిపోయే స్థితిలో ఉన్న బిల్డింగులో జూనియర్ కాలేజి నడుస్తుంది. అదే బిల్డింగులో ఇప్పుడు డిగ్రీ కాలేజి కూడా నడుపుతున్నారు. దీని వల్ల విద్యార్థులకు ఇబ్బంది అవుతుంది. అందువల్ల లెక్చరర్స్ చాలా కష్టాలు పడుతున్నారు. విద్యా రంగంలో అనాదిగా తెలంగాణా ప్రాంతాలకు అన్యాయం జరుగుతున్న విషయం మీకు, మాకు ప్రజలకు అందరికీ తెలుసు. చేర్యాలలో సాంఘిక సంక్షేమపాఠశాల ఉంది. అందులో వెయ్యి మంది విద్యార్థులు చదువుతున్నారు. గత 8 సంవత్సరాల నుండి బిల్డింగ్ స్థలం కొరకు అడిగితే రెండు సంవత్సరాల క్రితం 6 ఎకరాల స్థలం ఇచ్చారు. బిల్డింగుకు నిధులు మంజూరు చేశారు. 2006వ సంవత్సరంలో రెడ్యానాయక్‌గారు వచ్చి ఆ బిల్డింగుకు శిలా ఫలకం వేయడం జరిగింది. కాని ఇప్పటి వరకు తట్టెడు మట్టి కూడా తీయించలేదు. ఏ పనులు జరగడం లేదు. చేర్యాలలో

వారు రెంటెడ్ బిల్డింగ్‌లో ఉన్నారు. సోషల్ వెల్ఫేర్‌లో పిల్లలు అనేక వ్యాధులకు గురి అవుతున్నారు. జూనియర్‌కాలేజికి కొత్త బిల్డింగ్‌కు సంబంధించి ఇంతవరకు నిధులు మంజూరు చేయలేదు. అది కూలి పోయే స్థితిలో ఉంది.

ఉ 11.30

అది కూలిపోయే సూచనలు వున్నాయి. మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. చేర్యాల జూనియర్ కళాశాల భవన నిర్మాణానికి వెంటనే నిధులు మంజూరు చేసి, భవన నిర్మాణం చేపట్టాలని చెప్పి కోరుతున్నాను. అదే విధంగా డిగ్రీ కళాశాలకు స్థల సేకరణ చేసి వెంటనే దానికి కావలసిన నిధులు మంజూరు చేయాలని చెప్పి కోరుతున్నాను. దీనితో పాటు సాంఘిక సంక్షేమ పాఠశాల అధ్యక్షా. ఎస్.సి పిల్లలు, బీద తల్లిదండ్రుల యొక్క పిల్లలు దాదాపు వెయ్యి మంది చాలా చిన్న అకామిడేషన్‌తో, అనేక ఇబ్బందులతో వాళ్లు చదువుతున్నారు. కాబట్టి వెంటనే రెడ్యా నాయక్ గారు ఆనాడు మంత్రిగా వచ్చి శిలాఫలకం వేసినటువంటి బిల్డింగ్‌కు కావలసిన నిధులు సరిపోలేదని మళ్లా ఎక్కువ చేస్తామని అన్నారు. కావలసిన నిధులు మంజూరు చేసి వెంటనే సాంఘిక సంక్షేమ పాఠశాల నిర్మాణం చేయాలని చెప్పి, విద్యార్థుల ఇబ్బందులు తొలగించాలని చెప్పి మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాము.

శ్రీ డి.యస్. రెడ్యా నాయక్ : అధ్యక్షా, గౌరవ సభ్యులు ప్రతాప రెడ్డి గారు చెప్పిన విషయం నోట్ చేసుకున్నాను. ఇది సోషల్ వెల్‌ఫేర్ డిపార్టుమెంట్‌కు సంబంధించిన పాఠశాల. తప్పకుండా మంత్రిగారితో మాట్లాడుతాము. ఇప్పటికే రెండు, మూడు సార్లు టెండర్లు పిలిచారు. ఇది జీరో అవర్ కాబట్టి ఎక్కువ చెప్పకుండా తప్పక చూస్తాము.

శ్రీ జె. రంగారెడ్డి (మిర్యాలగూడ): అధ్యక్షా, ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలల్లో పనిచేస్తున్నటువంటి కాంట్రాక్టు లెక్చరర్లకు సంబంధించిన సమస్య ఇది. రాష్ట్రంలో 713 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు వున్నాయి. 181 డిగ్రీ కళాశాలలు వున్నాయి. ఈ కళాశాలల్లో ఆరు వేల మంది గత రెండు సంవత్సరాల నుండి జీవో యంయస్ నెం.142, 143 ప్రకారం కాంట్రాక్టు లెక్చరర్లుగా పనిచేస్తున్నారు. వీళ్లకు ఉద్యోగ భద్రత లేదు. తరువాత వీళ్లకు రెగ్యులరైజేషన్ చేసుకోనేటువంటి పరిస్థితి లేకుండా పోయింది. పూర్తిగా విద్యా సంవత్సరంలో పని చేయనటువంటి పరిస్థితి వస్తూ వుంది. చాలాసార్లు ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కూడా మా సమస్యలు పరిష్కరించమని చెప్పి ప్రభుత్వానికి తెలపడం జరిగింది. ప్రభుత్వ బడ్జెట్‌లో కూడా వీళ్లు చేసేటటువంటి పోస్టులు అన్నీ కూడా శాంక్షన్ తీసుకున్నటువంటి పోస్టులు. ప్రభుత్వానికి అదనంగా ఆర్థిక భారం పడేటటువంటి అవకాశాలు లేవు. అందుకనే ఈ ఆరు వేల మంది కాంట్రాక్టు లెక్చరర్స్ యొక్క సమస్యలు పరిష్కారం చేసినట్లయితే వీరు లక్షలాది మంది పేద విద్యార్థులకు, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు సేవలు అందిస్తున్నారు. అందుకనే వీళ్ల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని చెప్పి మరియు వీళ్లను రెగ్యులరైజ్ చేయాలని చెప్పి కోరుతున్నాము. వీళ్లకు చట్ట ప్రమాణమైనవి వీళ్లకు వర్తింపజేయాలి. వీళ్లకు సంబంధించినటువంటి సమస్యలు పరిష్కారం కావడం లేదు కాబట్టి ఈ రోజు చాలా పెద్దయెత్తున వేలాది మంది రాష్ట్రం నలుమూలల నుండి కూడా ఈ కాంట్రాక్టు లెక్చరర్స్ ''ఛలో అసెంబ్లీ'' కార్యక్రమాన్ని పెట్టుకొని ఈ రోజు ఇందిరా పార్కు దగ్గర ధర్నా చేయడం జరుగుతా వుంది. వీళ్ల సమస్యలు చాలా న్యాయమైనటువంటి సమస్యలు. అందుకని గౌరవ ముఖ్యమంత్రి గారు, ప్రభుత్వం వెంటనే సానుకూలంగా స్పందించి వీళ్ల న్యాయమైనటువంటి సమస్యలను పరిష్కారం చేయడానికి తగినటవంటి చర్యలు

తీసుకోవాలని చెప్పి ఈ సందర్భంగా కోరుతున్నాను. ఎందుకంటే బడ్జెట్‌లో కూడా వీళ్లు పనిచేసేటటువంటి పోస్టులు అన్నీ కూడా పర్మిషన్ తీసుకోవడం జరిగింది. కాబట్టి అదనంగా ప్రభుత్వానికి ఏ రకమైనటువంటి భారం లేదు. కాబట్టి వీళ్లు అడిగేటటువంటి డిమాండ్స్ అన్నీ కూడా చాలా న్యాయమైనవి. లక్షలాది మంది పేద విద్యార్థులకు వీళ్లు విద్యను బోధిస్తున్నారు కాబట్టి మీరు దయచేసి ఏ మాత్రం కూడా నిర్లక్ష్యం చేయకుండా, కాలయాపన చేయకుండా వీళ్ల సమస్యలను పరిష్కారం చేయడానికి ప్రభుత్వం సానుకూలంగా స్పందించి, ముందుకు వచ్చి వెంటనే వాళ్ల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని చెప్పి ఈ సందర్భంగా మేము గౌరవ ముఖ్యమంత్రి గారికి, ప్రభుత్వానికి తెలియజేస్తున్నాము. అదే విధంగా వీళ్లు వేల సంఖ్యలో ధర్నాకు వచ్చారు కాబట్టి ఇక్కడ నుండి మంత్రిగారు ప్రత్యేకంగా అక్కడకు వచ్చి వాళ్లను ఉద్దేశించి మీ సమస్యలను కూడా పరిష్కారం చేస్తామని హామీ ఇస్తే చాలా బాగుంటుంది. ప్రభుత్వానికి మంచి పేరు వస్తుంది. దయచేసి ఆ రకమైన నిర్ణయం తీసుకొని వాళ్ల సమస్యలను పరిష్కరిస్తూ, వాళ్లను ఉద్దేశించి ఆ రకమైన హామీ ఇవ్వాలని కూడా నేను కోరుతున్నాను.

( అంతరాయం)

శ్రీ యం.ఏ. గఫూర్ : మినిస్టరు గారు లేరు సార్. ఇది లాంగ్ పెండింగ్ ఇస్యూ సార్.

శ్రీ డి.యస్. రెడ్యా నాయక్ : గౌరవ సభ్యులు రంగారెడ్డి గారు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. తప్పకుండా చర్యలు తీసుకుంటాము.

جناب ممتاز احمد خاں: جناب اسپیکر صاحب ! مائناریٹیز اسکالرشپس کی کل آخری تاریخ ہے، ہماری حکومت سے گذارش ہے کہ اس کی آخری تاریخ کو extend کیا جائے اس لئے کہ گذشتہ مہینہ میں ایم آر اوز کی جانب سے Income Certificate حاصل کرنے کا جو condition لگایا گیا ہے، بارش کی وجہ سے سارے ایم۔آر۔اوز۔ دوسرے کاموں میں مصروف ہیں۔ ہر۔ایم۔آر۔او۔ آفس پر ہزاروں لوگ انکم سرٹیفکیٹ کے لئے ٹھہرے ہوئے ہیں، ان کو وقت پر Income Certificate جاری نہیں کیا جارہا ہے۔ ہماری حکومت سے گذارش ہے کہ ایم ایل ایز اور ایم پیز کی دستخط کو قبول کرتے ہوئے، ان کے فارمس کو قبول کیا جائے۔ آج سے دو مہینے پہلے بھی مرکزی حکومت کی جانب سے اسکالرشپس کا جو اعلان ہوا تھا تو اس وقت جس طرح سے Self Declaration پر ان کے فارم قبول کئے گئے تھے، اسی طرح اب بھی فوراً قبول کیجئے۔ اسی طرح فارمس داخل کرنے کی آخری تاریخ جو 30.08.2008 رکھی گئی ہے، اس کو extend کرنا بے حد ضروری ہے، ورنہ کافی طلباء متاثر ہوں گے۔

جناب محمد فرید الدین: اسپیکر صاحب! معزز رکنِ اسمبلی نے جو کہا ہے، میں نے اس کو نوٹ کر لیا ہے، متعلقہ وزیر سے کہہ کر اس پر ایکشن لیا جائے گا۔

శ్రీ ఆర్. రవీంద్ర కుమార్ : అధ్యక్షా, ఇది పర్యాటక మరియు సాంస్కృతిక శాఖ మంత్రిగారికి సంబంధించిన ఇస్యూ. ఈ రోజు ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా ఆంధ్రప్రదేశ్ ప్రజా నాట్యమండలి ఆధ్వర్యంలో వేలాది మంది కళాకారులు వాళ్లకు వున్న సమస్యల మీద ''ఛలో అసెంబ్లీ'' కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకొని హైదరాబాదుకు రావడం జరిగింది. ముఖ్యంగా ఈ రోజు మనిషి జీవితానికి గాలి, నీరు, తిండి ఎంత అవసరమో అదే విధంగా మనిషి మానసిక వికాసానికి, సామాజిక పురోగతికి కళలు కూడా అంతే అవసరమని చెప్పి మనమందరమూ కూడా భావిస్తున్నాము. ముఖ్యంగా ఈ రోజు ఆంధ్ర రాష్ట్రములో వున్న ఈ కళాకారులు దాదాపుగా గ్రామీణ ప్రాంతాలలో వుండే కళాకారులు. వారి యొక్క సమస్యలను పరిష్కారం చేయాలని చెప్పి ఈ రోజు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకొని ఈ క్రింది డిమాండ్స్, ఈ విధమైన డిమాండ్స్ మీద వారు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నారు. వాళ్లకు కావలసిన రాజ్యాంగ సూత్రాలకు అనుగుణమైన రాష్ట్ర సమగ్ర సాంస్కృతిక విధానాన్ని ప్రకటించాలని, దానితోపాటు సంఖ్యతో నిమిత్తం లేకుండా ఈ రాష్ట్రంలో వున్న వృత్తి కళాకారులకు అందరికీ కూడా పెన్షన్‌లు దాదాపు ఇప్పటికే నెలకు 500 రూపాయల పెన్షన్‌లు వారికి ఇస్తున్నాము. ఆ 500 రూపాయలు కాకుండా వెయ్యి రూపాయలు పెన్షన్ ఇచ్చే విధంగా ఏర్పాటుచేయాలి. అదే విధంగా మహిళలు. మహిళా కళాకారులకు సంబంధించి యాభై సంవత్సరములు లోపు వున్న వారికి కూడా పెన్షన్‌లు ఇవ్వాలనే డిమాండ్‌తో, అదే విధంగా పేద కళాకారులకు ఇళ్ల స్థలాలు, రంగస్థల వృత్తికళా సంస్థలకు, కళాకారులకు రుణ సౌకర్యం కల్పించే విధంగా సాంస్కృతిక రంగానికి ప్రతి సంవత్సరమూ బడ్జెట్‌లో వంద కోట్ల రూపాయలు బడ్జెట్ ఎలొకేట్ చేయాలి. జిల్లా కేంద్రాలన్నింటిలో కూడా కళాకారులు కళలు ప్రదర్శించడానికి గానీ, లేకుంటే నేర్చుకోడానికి గానీ ట్రెయినింగ్ సెంటర్ లాంటి ఆడిటోరియంలను ఏర్పాటు చేయవలసిన అవసరం వుంది. దానితో పాటు జానపద కళల పరిరక్షణ కొరకు జిల్లా గ్రామీణ ప్రాంతాలలో కూడా ప్రదర్శనలు, శిక్షణా శిబిరాలు నిర్వహించవలసి వుంది. అదే విధంగా నంది నాటక పోటీల అనుచిత నిబంధనలను తొలగించి, జానపదులకు కూడా అవకాశం కల్పించాలి. యూనివర్శిటీలన్నింటిలో కూడా సంగీత, నృత్య కళాశాలల్లో థియేటర్ ఆర్ట్స్ కోర్సులు ఏర్పాటు చేయాలి. ప్రభుత్వం నిర్వహించే కార్యక్రమాల్లో, దేవాలయ ఉత్సవాలలో విధిగా పౌరాణిక, జానపద నాటకాలు ప్రదర్శించేటట్లుగా చేయాలి. దానితోబాటు క్రీడా రంగానికి సంబంధించి కల్పించే సౌకర్యాలన్నీ సాంస్కృతిక రంగానికి కల్పించాలి. ఉన్నత పాఠశాలల్లో, జిల్లా స్థాయి కళాశాలల్లో, యూనివర్శిటీలల్లో కూడా సాంస్కృతిక పోటీలను ప్రతి సంవత్సరమూ నిర్వహించాలని చెప్పి ఈ రోజు ఆంధ్రప్రదేశ్ ప్రజా నాట్య మండలి ఆధ్వర్యములో వేలాది మంది కళాకారులు, వృత్తి కళాకారులు, జానపద కళాకారులు వేలాది మంది తరలివచ్చి వారి సమస్యలు పరిష్కారం చేయాలని ఇలాంటి ప్రధానమైనటువంటి డిమాండ్స్‌తో, సాంస్కృతిక రంగాలన్నిటినీ కూడా రంగస్థలం, జానపద, సాంప్రదాయక మొదలకు కళలను మరియు సాహిత్యం ఒకే శాఖలుగా పరిగణించి దానికి ఒక ప్రత్యేకమైన మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలి. దీనికి సంబంధించిన సమస్యలను ఎప్పటికప్పుడు అధ్యయనం చేయడానికి, ఈ సమస్యలను పరిష్కారం చేయడానికి ప్రత్యేకమైన ఒక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేసి, ఈ సమస్యలన్నింటిని కూడా పరిష్కారం చేయాలని చెప్పి ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం కోసం ఈ రోజు వేలాది మంది ఆంధ్ర ప్రదేశ్ ప్రజా నాట్య మండలి కళాకారులు ''ఛలో అసెంబ్లీ'' కార్యక్రమం ఏర్పాటు చేసి ఇందిరా పార్కు దగ్గర ధర్నా ప్రదర్శన కూడా ఏర్పాటు చేసుకున్నారు.

ఉ.11. 40

ఈ కళాకారులకు సంబంధించిన సమస్య పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేకమైన చర్య తీసుకోవాలని తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మి: గౌరవసభ్యులు రంగస్థల కళాకారుల గురించి తెలిపిన విషయాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. ఈ విషయాన్ని సంబంధిత మంత్రి గారి దృష్టికి తీసుకెళ్లి దాని మీద చర్య తీసుకునేటట్లు చేస్తానని తెలియజేస్తున్నాను.

శ్రీ జి. కిషన్‌రెడ్డి: అధ్యక్షా, ఈ ప్రభుత్వం వచ్చినతరువాత పేద ప్రజలకు తెల్ల కార్డుల మీద ఇస్తున్నటువంటి కిరోసిన్ కోటాను తగ్గించడం జరిగింది. ఎన్.డి.ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు కేవలం ఉన్నత కుటుంబాలకే కాదు, పేద కుటుంబాలకు కూడా వంట గ్యాస్ సిలెండర్ ఉండాలనే దృక్పథంతో బి.పి.ఎల్ ఫ్యామిలీస్‌కు దీపం పథకం క్రింద వంట గ్యాస్ సిలెండర్స్ ఇవ్వడం జరిగింది. వంట గ్యాస్ సిలెండర్స్ ఉండడమే నేరమన్నట్లు ఈ ప్రభుత్వం వంట గ్యాస్ సిలెండర్స్ ఉన్న వారికి కిరోసిన్ కోటాను కట్ చేస్తుంది. దీపం పథకం క్రింద వంట గ్యాస్ సిలెండర్స్ తీసుకున్న బి.పి.ఎల్ ఫ్యామిలీస్‌కు రెండు లీటర్ల కిరోసిన్‌ను ఇస్తున్నారు. ఒక పక్కేమో రెండు రూపాయలకే కిలో బియ్యం అంటున్నారు. రెండు లీటర్ల కిరోసిన్ ఇస్తే వాడు నెల రోజు ఏ విధంగా బతుకుతాడు? దీపం పథకం క్రింద సిలెండర్ దొరకని పేద కుటుంబాల వారు గ్యాస్ ఏజెన్సీల ద్వారా సిలెండర్ కొనుకుంటున్నారు. వారికి మొత్తానికే కిరోసిన్ ఇవ్వడం లేదు. రాష్ట్రంలోని అన్ని నగరాలలో ఇది పరిస్థితి ఉంది. తెల్లకార్డులున్న వారికి హైదరాబాదులో 18 లీటర్లిచ్చే కిరోసిన్‌ను 15 లీటర్లు చేశారు. మళ్లీ 15 లీటర్ల నుండి పది లీటర్లు చేశారు. ఇప్పుడు పది లీటర్ల నుండి రెండు లీటర్లు చేశారు. ఈరోజు గ్రామాలలోని, బస్తీలలోని ప్రజలు చాలా బాధ పడుతున్నారు. కాబట్టి ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టిలో పెట్టుకొని తెల్ల కార్డున్న పేద వాడికి కనీసం పది లీటర్ల కిరోసిన్ ఇవ్వాలని కోరుతున్నాను. మన పక్క రాష్ట్రమైన తమిళ్‌నాడులో తెల్లకార్డున్న వాడికి పది లీటర్ల కిరోసిన్‌ను ఇస్తున్నారు. మన రాష్ట్రంలో రెండు లీటర్ల కిరోసిన్‌ను ఇస్తున్నారు. ప్రభుత్వ ప్రమేయం లేకుండా బయట సిలెండర్ కొనుకున్నటువంటి వారికి ఒక్క లీటర్ కూడా కిరోసిన్‌ని ఇవ్వడం లేదు. వంటగ్యాస్ బుక్ చేసుకోవడానికి 21 రోజులు గ్యాప్ పెట్టారు. గతంలో మా ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఫోన్ చేస్తే చాలు సిలిండర్ వచ్చేది. ఇప్పుడు పేద ప్రజలు సిలెండర్‌ను భుజం మీద పెట్టుకొని దుకాణానికి వెళ్లినా 21 రోజుల బుక్ చేసుకోమని చెబుతున్నారు. బుక్ చేసుకున్నాకా, మీరు బుక్ చేసుకున్నారు కదా మేము పంపిస్తాము అని మళ్లీ వారం రోజులు చేస్తున్నారు. ఒక్క వైపు వంట గ్యాస్ కొరతతో మరొక వైపు కిరోసిన్ కొరతతో పేద ప్రజలు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. ఈ ప్రభుత్వం ఒక వైపు రెండు రూపాయలకే కిలో బియ్యం అంటున్నారు, మంచినూనె, కందిపప్పు ఇస్తామంటున్నారు. కాని, వంటచేసుకోవడానికి మాత్రం ఏమీ లేదు. కాబట్టి ఈ ప్రభుత్వం వంట గ్యాస్, కిరోసిన్ కొరతను, కోతను రద్దు చేయాలని కోరుతున్నాను.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్: గౌరవసభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రి గారికి ఈ విషయాన్ని తెలియజేస్తాను.

శ్రీ ఎల్. రాజారావు: అధ్యక్షా, ప్రభుత్వ పాఠశాలలలో చదుకునే విద్యార్థులకు తెలుగు చదువుతోబాటు ఇంగ్లీష్ విద్యను అందించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఇటీవల ఇంగ్లీష్ మీడియం పాఠశాలలను ఏర్పాటు చేసింది. ప్రభుత్వ పాఠశాలలలో ఎక్కువగా ఎస్.సి, ఎస్.టి, బి.సి, మైనారిటీలకు చెందిన పేద విద్యార్థులు చదువుకుంటున్నారు. ఈ పాఠశాలలు ఏర్పాటు చేసి రెండు నెలలు అవుతుంది. కాని, పాఠ్యాంశాలను బోధించడానికి ఉపాధ్యాయులు లేరు. టెక్స్ట్‌బుక్స్ కూడా ఇంకా సప్లై చెయ్యలేదు. ఇంగ్లీష్ మీడియం స్కూల్స్‌లో బుక్స్ ఇవ్వకపోవడం, ఉపాధ్యాయులను నియమించకపోవడం వల్ల విద్యార్థులకు ఇటు తెలుగు చదువు రావడం

లేదు, అటు ఇంగ్లీషు చదువు రావడం లేదు. అన్ని విషయాలలో వారు ఇబ్బందులు పడుతున్నారు. నిరుపేద విద్యార్థులు ఈ రకంగా ఇబ్బందులు పడడం న్యాయం కాదు. ఈరకంగా ప్రభుత్వం జాప్యం చెస్తే అది విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడినట్లు అవుతుంది. కాబట్టి ఇంగ్లీషు మీడియం పాఠశాలలలో వెంటనే ఉపాధ్యాయులను నియమించాలని, టెక్స్ట్‌బుక్స్‌ను సరఫరా చెయ్యాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను.

శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మి: అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రి గారి దృష్టికి తీసుకెళ్లి టీచర్స్‌ని అపాయింట్ చేసే విధంగా, పుస్తకాలను సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకునేటట్లు చేస్తామని తెలియజేస్తున్నాను.

MS. CHRISTINE LAZARES: Panel Speaker sir, over the recent years there has been huge attacks on the Christian Community and today all the Christian schools have been closed in protest of the murder of young priest viz., Father Thomas from the CMI, Kerala. So many atrocities have happened on the Christian Community in the last four years and I myself on the Floor of the House have asked for the protection of minorities on par with the Scheduled Castes and Scheduled Tribes Atrocities Act. Through you, I request the Hon'ble Chief Minister once again to please protect our Churches, Mosques and other places of worship as per the Temple Protection Bill. The Christian Community has been facing lot of problems due to large-scale arson, looting and murder of our priests. Many of our older people have been threatened and they are approaching us for seeking protection. I would like to bring to the notice of this august House that over nine Pastors have been killed in the last two years and their widows are moving from pillar to post asking for relief. Through you, I request the Hon'ble Chief Minister to please see that this Bill on atrocities on minorities is enacted in A.P. Legislative Assembly.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్: అధ్యక్షా, నోట్ చేసుకున్నాను. ప్రభుత్వం తగు చర్య తీసుకుంటుంది.

శ్రీ కొమిరెడ్డి రాములు: అధ్యక్షా, గత మూడు రోజుల నుండి ఈ ఇష్యూ వస్తుంది. నేను ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలుపుతున్నాను. మెట్‌పల్లి, కరీంనగర్, నిజామాబాద్ నుండి దుబాయ్‌కి కొంత మంది కార్మికులు వెళ్లారు. వారు రత్నాపూర్, ఇస్సాపూర్, మేడిపల్లి గ్రామాలకు చెందిన వారు. వారు అక్కడ ఫైర్ యాక్సిడెంట్‌లో చనిపోయారు. వారు చాలా పేదవాళ్లు. వారు మరణించిన తరువాత ఆ డెడ్ బాడీలను తీసుకురావడానికి ముఖ్యమంత్రి గారు స్వయంగా కేంద్రప్రభుత్వానికి లేఖ రాసారు. ఇవ్వాళ నేను, మా మిత్రులు ఆయనను కలిసిన తరువాత మృతుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా కూడా ఇస్తామని చెప్పారు. కాని దానికి సంబంధించిన మంత్రి, చందాలు వసూలు చేస్తేనే డెడ్ బాడీస్ వస్తాయని పేపర్‌లో స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఈ విధంగా కించపరచడం మంచిది కాదు. వాళ్ల డెడ్‌బాడీస్‌ను తొందరగా తెప్పించాలని, వారి కుటుంబాలకు

ఎక్స్‌గ్రేషియా ఇప్పించాలని, ఆ కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని అందించడం కోసం భూమి గాని ఉద్యోగం గాని ఇప్పించడానికి ఏర్పాటు చెయ్యాలని మీ ద్వారా కోరుతున్నాను.

అధ్యక్షా, ఎన్.ఆర్.ఐలు ఉన్నారు. ఎన్.ఆర్.ఐలకు సంబంధించిన పోర్ట్‌ఫోలియో షబ్బీర్ అలీ గారి దగ్గర ంది. గల్ఫ్ దేశాలకు లేబర్ వెళ్తున్నారు, కాబట్టి వారికి ఒక పోర్ట్‌ఫోలియో పెట్టి, ఒక డిపార్ట్‌మెంట్ పెట్టాలని కోరుతున్నాను. రీజనల్ పాస్ పోర్ట్ ఆఫీసులో బాల భాస్కర్ అని ఒకతను పనిచేస్తున్నాడు. వారు నకిలీ వీసాల మీద, నకిలీ పాస్‌పోర్టుల మీద గల్ఫ్ దేశాలకు వెళ్లారని స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఈ విధంగా కన్‌ఫ్యూజ్ చెయ్యడం మంచిది కాదు. బాలభాస్కర్‌ను ఈ హౌస్‌కు పిలిపించి గాని లేక గవర్నమెంట్ ముందుకు పిలిపించి ఎక్స్‌ప్లనేషన్ అడగాలని కోరుతున్నాను.

శ్రీ టి. జీవన్‌రెడ్డి: అధ్యక్షా, చేసిన సూచనను పరిగణనలోకి తీసుకోవడం జరుగుతుంది. బాధిత కుటుంబాలను ఆదుకోడానికి తప్పకుండా ప్రభుత్వం పూర్తి చర్యలు తీసుకుంటుంది. వారి డెడ్ బాడీలను తీసుకురావడానికి గౌరవ ముఖ్యమంత్రి గారు కేంద్రప్రభుత్వానికి ఇప్పటికే లేఖ కూడా రాసారు. వారి కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా ఇవ్వడం జరుగుతుంది అట్లాగే డెడ్ బాడీస్‌ను కూడా తెప్పించడం జరుగుతుంది.
ఉ.11.50

శ్రీమతి ఎస్.స్వర్ణ సుధాకర్ : అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డిగారు అధికారంలోకి వచ్చిన తరువాత గొర్రెల కాపరులకు ఎన్నడూ లేనంత మేలు జరుగుతున్నదనడంలో ఎట్టి సందేహం లేదు. ఈ శాఖకు నిధులు కూడా ఎక్కువగా మంజూరు చేయడంవలన గొర్రెలు, మేకలకు కావలసిన వ్యాధి నిరోధక టీకా మందులను కూడా ఎక్కువగా సరఫరా చేయడం జరుగుతున్నది. కానీ చాలావరకు గొర్రెలకాపరులు గొర్రెల మందలను మేతకొరకు ఇతర ప్రాంతాలకు తీసుకవెళుతున్నందున అటువంటివాటికి మందులు ఇవ్వడానికి తమ ప్రాంతాలకు సంబంధించినవి కావని అక్కడివారు, స్థానికంగా వారు ఉండడం లేనందున్న మందులు ఇవ్వలేమని స్థానిక డాక్టర్లు చెప్పడంవలన అటువంటివారికి ఎక్కువ అన్యాయం జరుగుతున్నది. దయచేసి మంత్రిగారు ఈ విషయమై దృష్టి పెట్టి అటువంటి వారందరికీ న్యాయం చేయాలని కోరుతున్నాను.

శ్రీ మండలి బుద్ధ ప్రసాద్ : అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. తప్పనిసరిగా చర్య తీసుకుంటాం .

శ్రీమతి డి.కె.అరుణ (గద్వాల) : అధ్యక్షా, గద్వాల నియోజక వర్గంలో దాదాపు పద్నాలుగు సంవత్సరాల కిందట ఒక పీజీ కాలేజిని స్థాపించారు. ఆ కాలేజీలో ఎంసీఏ కోర్సును కూడా ప్రవేశపెట్టారు. ఆ కళాశాలలో చదివి ఉన్నత స్థానంలో ఉన్నవారు అనేకమంది ఉన్నారు. కానీ గత ఏడెనిమిది సంవత్సరాల క్రితం సాఫ్ట్‌వేర్ రంగంలో నెలకొన్న మాంద్యంవలన తరువాత విద్యార్థులు చేరకపోవడంవలన ఎంసీఏ కోర్సును రద్దుచేసి ఎంబీయే కోర్సును ప్రవేశపెట్టారు. ఈ కళాశాల 17 ఎకరాల విస్తీర్ణంలో అన్ని మౌలిక సౌకర్యాలతో ఉంది. కానీ కళాశాలలో ఎంసీయే కోర్సు సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సు కావడంవల్ల ఆ కళాశాలలో కౌన్సిలింగ్‌లో చాలా తక్కువ మంది విద్యార్థులు రావడంవలన తీసుకోలేదు. గత సంవత్సరం కౌన్సిలింగ్‌లో ఆ కళాశాలను చూపించలేదు. గత సంవత్సరం ఈ విషయాన్ని నేను ప్రభుత్వ దృష్టికి తీసుకరావడంతో సెకండ్ కౌన్సిలింగ్‌లో ఆ కళాశాలను చేర్చారు. ఆ కళాశాలలో ఎంసీఏ కోర్సు సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సు కావడంతో తక్కువ మంది విద్యార్థులు ప్రవేశం

పొందడంతో వారిని మహబూబ్‌నగర్‌కు ట్రాన్స్‌ఫర్ చేశారు. ఈ సంవత్సరంలో మహబూబ్‌నగర్ జిల్లాకు ప్రత్యేకంగా విశ్వవిద్యాలయం ఇచ్చారు కాబట్టి సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సును పెయిడ్ బడ్జెట్‌కిందకు మార్చి పీజీ కళాశాలను యూనివర్సిటీ కిందకు తీసుకరావాలని, అఫిలియేషన్ ఇచ్చి రన్ చేయాలని కోరుతున్నాను. ఆ కళాశాలలో పీజీ కోర్సులను కూడా ఇంట్రడ్యూస్ చేయాలని కోరుతున్నాను. ముఖ్యంగా ముఖ్యమంత్రిగారిని కోరేదేమంటే వెనుకబడిన ప్రాంతమైన మహబూబ్‌నగర్ జిల్లాలో ఒక మూలనున్న మా గద్వాల ప్రాంతంలోని ఈ కళాశాలను మహబూబ్‌నగర్ విశ్వవిద్యాలయానికి అనుబంధంగా నడిపించాలని కోరుతున్నాను.

శ్రీమతి నేదురుమల్లి రాజ్యలక్ష్మి : అధ్యక్షా, గౌరవసభ్యురాలు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. ఈ విషయాన్ని సంబంధిత మంత్రిగారి దృష్టికి తీసుకవెళ్లి తగిన చర్యలు చేపట్టడం జరుగుతుందని మీద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ గుమ్మడి నర్సయ్య (ఎల్లందు): అధ్యక్షా, నేను ప్రస్తావిస్తున్న అంశం గృహనిర్మాణ శాఖకు సంబంధించింది. ఇందిరమ్మ ఆదర్శ గ్రామాలు మొదటి, రెండవ దశలో ఎంపిక చేసిన విషయం విదితమే. ఇప్పటిదాకా ఇందిరమ్మ ఆదర్శ గ్రామాల పేరుతో లబ్ధిదారులకు ఇండ్లను మంజూరు చేస్తున్నారు. కానీ వారు ఇండ్లు కట్టుకుంటున్నదీ, లేనిదీ, ఆ తరువాత వాటి నిర్మాణంలో ఉన్న ఇబ్బందులను పరిష్కరించడానికి ఏమి చేయాలో ప్రభుత్వం ఆలోచించడంలేదని కనపడుతున్నది. నేను ఎండీఓ, తహశీల్దారు, ఆర్డీవో నుంచి కలెక్టర్‌వరకు అందరికీ విజ్ఞప్తి చేశాను. అయినా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నట్లుగా ఉంది. వారు సమస్య పరిష్కారం చేయడం లేదు. ప్రభుత్వం మంజూరు చేసిన ఇండ్లలో కేవలం ఇరవై ఐదు శాతం మాత్రమే మొదలైనవి. ఇంకా డెబ్బై ఐదు శాతం పునాదులవరకే పరిమితమైనాయి. అందుకు గల కారణాలను చూసినపుడు, వారు చెబుతున్నదేమంటే హౌసింగ్ శాఖ వారు బిల్లులు మంజూరు చేయడంలేదని చెబుతున్నారు. ప్రభుత్వం మహిళల పేరుతో ఇండ్లను మంజూరు చేస్తున్నందున ఆ ఇండ్లను పూర్తిచేయడానికి పావలా వడ్డీ పథకంకింద ఇరవై వేల రూపాయలను రుణంగా మంజూరు చేస్తున్నామని చెబుతున్నారు. కానీ లోన్ మంజూరు చేసేందుకు బ్యాంక్‌వారు తిరస్కరిస్తూ, సహకరించనందువలన ఇండ్లు అలాగే ఉండిపోతున్నాయి. వాటిని పూర్తి చేసేందుకు ప్రభుత్వం ఏమి ఆలోచించిందో సమాధానం చెప్పాలి. బ్యాంకర్లు ప్రభుత్వంతో ఏమి ఒప్పందం కుదుర్చుకున్నారు? రుణాలు మంజూరు చేసేందుకు బ్యాంకర్లు ఒప్పుకున్నారా? లేదా? ఒప్పుకుంటే బ్యాంకులవారు లబ్ధిదారులను ఎందుకు ఇబ్బంది పెడుతున్నారు? ప్రభుత్వం మంజూరు చేసిన ఇరవై ఐదు వేల రూపాయలు కాకుండా ఇరవై వేల రూపాయలు వస్తున్నాయి. దానితో వారు ప్రైవేట్‌గా అప్పులు చేయకుండా బ్యాంకు లోన్‌తో ఇండ్లు పూర్తి చేసుకుందామనే ఆశలో ఉన్నారు. కానీ బ్యాంకులు తిరస్కరించడంతో లబ్ధిదారులు ఇబ్బంది పడుతున్నారు. కావున వాటిని పూర్తి చేయడానికి ప్రభుత్వంవైపునుంచి ఏమి చర్యలు తీసుకుంటారో తెలియజేయాలి. ఆ ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలి. మూడవ విడత ఇందిరమ్మ గృహాలు ఇంతవరకు మంజూరు కాలేదు. మొదటి, రెండవ దశల్లో మంజూరైనవారికి రుణం పొందడంలో ఇబ్బందులున్నందువల్ల ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకవస్తున్నాను. ఆ విషయంలో తక్షణం చర్య తీసుకోవలసిన అవసరముందని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ డి.ఎస్.రెడ్యానాయక్ : అధ్యక్షా, ఈ విషయమై తప్పకుండా తగు చర్య తీసుకుంటాం .

శ్రీ ద్రోణంరాజు శ్రీనివాసరావు (విశాఖపట్నం): అధ్యక్షా, 2004 సంవత్సరంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అంతకు ముందు యాభై వార్డులతో ఉన్న విశాఖ మున్సిపల్ కార్పోరేషన్‌లో గాజువాక మున్సిపాలిటీతో సహా చుట్టుపక్కలఉన్న 32 గ్రామాలను విలీనంచేసి 72 వార్డులతో విశాఖ మహానగరంగా రూపకల్పన చేయడమే కాకుండా దాని అబివృద్ధి కొరకు జెఎన్ఎన్‌యూఆర్ఎం పథకంకింద కోటాను కోట్ల రూపాయలు విశాఖ నగరానికి మంజూరుచేసి రోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజి కానీ, ఇతర గృహనిర్మాణాలతోబాటు నగరంలో మౌలిక సదుపాయాల కల్పనకు నిధులు కేటాయించడంతో నగరం శరవేగంగా అభివద్ధి చెందుతుంది. కానీ నా నియోజకవర్గంలో కూడా ముప్పై ఏడు కోట్ల రూపాయలతో అండర్‌గ్రౌండ్ డ్రైనేజి ఏర్పాటుకు ముఖ్యమంత్రిగారు శంకుస్థాపన చేశారు. ఆ నిర్మాణం పూర్తి చేసి, ప్రారంభోత్సవం కూడా చేశాం. అట్లాగే నా నియోజకవర్గంలోని ఎస్ఎల్ కెనాల్‌కు 3.5 కోట్ల రూపాయల ఖర్చుతో ఆధునీకరించే కార్యక్రమం కూడా పూర్తయింది. కానీ దురదృష్టమేమంటే, దేశానికే తలమానికంగా ఉన్న విశాఖపట్నం పోర్టు ట్రస్టు నా నియోజకవర్గ ప్రజలకు శాపంగా మారింది. ఎందుకంటే, అక్కడ కన్వేయర్ బెల్ట్‌నుంచి ఐరన్ ఓర్‌వలన వెలువడే కాలుష్యం ప్రజలను పట్టి పీడిస్తున్నది. దానితో ఆ పరిసర ప్రాంతాలవారు తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నారు. మత్స్యకారులు, ఇతర వర్గాల ప్రజలు కూడా ఊపిరితిత్తులు, చర్మ, కళ్ల సంబంధ వ్యాధులతో చాలా బాధలు పడుతున్నారు. కావున, పోర్టు ట్రస్టు అధికారులతో, కేంద్ర ఉపరితల రవాణామంత్రిత్వ శాఖతో మాట్లాడి ఈ సమస్యకు శాశ్వతమైన పరిష్కారం చూపి, క్లోజ్‌డ్ బెల్ట్ ఏర్పాటుకు ప్రతిపాదనలు తయారుచేయించి, ఆమోదింపజేసి, అక్కడ ప్రజలను మరలా ఆరోగ్యవంతులుగా చేయవలసిన అవసరముందని తెలియజేస్తున్నాను. ఇప్పటికే ఆ ప్రాంత ప్రజల ఆరోగ్యం క్షీణించడంతో ఆ ప్రాంత ప్రజలు ఆందోళన చెందుతున్నారు. కావున సంబంధిత మంత్రిగారు, ముఖ్యమంత్రిగారు కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడాలి. పోర్ట్ ట్రస్టు ఛైర్మన్‌ను హైదరాబాదుకు పిలిపించి ఏమి చేర్యలు తీసుకోబోతున్నారో, శాశ్వత చర్చలు ఏవిధంగా చేపట్టబోతున్నారో తెలుసుకొని, ఆ ప్రాంత ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించవలసిందిగా కోరుతూ, ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కోనేరు రంగారావు : అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. సంబంధిత అధికారులకు ఆదేశాలిచ్చి, ఆ కార్యక్రమం తొందరగా పూర్తిచేయడానికి ప్రయత్నం చేస్తామని తెలియజేస్తున్నాను.

డా.ఎస్. శైలజానాథ్ (శింగనమల): అధ్యక్షా, ఈ అంశం గృహనిర్మాణశాఖకు సంబంధించింది. ఇందిరమ్మ గృహనిర్మాణం పేరుమీద ప్రభుత్వం లక్షలాది ఇండ్లను మంజూరు చేస్తున్నది. అందుకు రాష్ట్ర ప్రభుత్వానికి, ప్రత్యేకించి మా నాయకులు రాజశేఖరరెడ్డిగారికి ధన్యవాదాలు. ఈ పథకం అమలులో కొన్ని సమస్యలున్నాయి. శింగనమల నియోజకవర్గంలో మంజూరు చేసిన ఇండ్లలో ఇప్పటికి ముప్పై శాతం ఇండ్లు కూడా పూర్తికాకపోవడం గమనించాం . నిశితంగా పరిశీలిస్తే పూర్తి కాని ఇండ్లలో సుమారు 80 శాతం ఎస్సీ, ఎస్టీలకు సంబంధించినవి ఎక్కువగా ఉన్నాయి. లింటిల్ లెవల్‌వరకు వచ్చి ఆగిపోయినవి చాలా ఉన్నాయి. ఆగిపోవడానికి గల కారణాలు రెండు పసిగట్టడం జరిగింది. ఒకటి మంజూరుచేసిన నిధులు చాలకపోవడం, రెండవది సిమెంట్ రాష్టర్లు సరిగా సరఫరా చేయలేకపోవడంతో సమస్యలు వస్తున్నాయి. ఈ సమస్యపై గృహనిర్మాణ శాఖ ప్రత్యేకించి ఆలోచించాలి. డబ్బులున్నవారు అదనంగా డబ్బులు వెచ్చించి కట్టుకుంటున్నారు. కానీ పేదవారైన మాల, మాదిగలు కట్టుకోలేకపోతున్నారు. కావున ప్రభుత్వం దయచేసి ఏవిధంగా ఇండ్లు పూర్తిచేయాలో ఆలోచించాలని కోరుతున్నాను. అంతేగాకుండా ఎస్సీ, ఎస్టీలకు అదనంగా ఇరవై ఐదు వేల

రూపాయలు ఇవ్వగలిగితే వారు కూడా ఇండ్లు పూర్తిగా నిర్మించుకొనే అవకాశముంటుంది. కావున గృహనిర్మాణ శాఖామంత్రిగారు అదనపు ఆర్థిక సహాయమందించేందుకు ఆలోచించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ మహ్మద్ ఫరీదుద్దీన్ ః గౌరవసభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రికి తెలియజేసి తగు చర్యలు తీసుకొంటాం .
మ.12.00

శ్రీ పి.శ్రీనివాసులురెడ్డి (కోవూరు) ః అధ్యక్షా, నేను తమరి ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసేదేమంటే మా కోవూరు నియోజక వర్గంలో ప్రధానంగా మండల కేంద్రములో ఉన్నటువంటి కమ్యూనిటీ హెల్తు సెంటర్‌ని వైద్య విధాన పరిషత్తులో కలపాలని గతంలో అనేక సార్లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయడం జరిగింది. ఆనాడు పెద్దలు రోశయ్య గారు ఆరోగ్య శాఖ ఇన్‌ఛార్జి మంత్రిగా ఉన్నప్పుడు ఇదే అసెంబ్లీలో వారి దృష్టికి తీసుకు వచ్చినప్పుడు 2005 వ సంవత్సరంలో వారు స్పష్టమైన హామీ ఇచ్చారు. ఎట్టి పరిస్థితుల్లో సంవత్సరం లోపల ఈ కమ్యూనిటీ హెల్తు సెంటర్‌ని వైద్య విధాన పరిషత్తులో కలిపి 50 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేయడానికి తప్పకుండా చర్యలు తీసుకొంటామని హామీ ఇవ్వడం జరిగింది. ఈరోజు ఒకటిన్నర లక్షల జనాభా ఉన్న మండల కేంద్రంలో గ్రామీణ ప్రాంతంలో ఉన్న పేద ప్రజలకు సరియైన వైద్య సౌకర్యం అందక కనీసం ఎవరన్నా మరణిస్తే, లేదా యాక్సిడెంట్ జరిగి చనిపోతే మార్చురీ చేయడానికి కూడా ఇబ్బంది ఉంది. చిన్న, చిన్న ఆపరేషన్లు కనీసం ఫ్యామిలీ ప్లానింగ్ ఆపరేషన్‌కి కూడా చాలా ఇబ్బందులు ఉన్న పరిస్థితులు ఉన్నాయి.

ప్రియతమ రాష్ట్ర ముఖ్యమంత్రి గారు ఆరోగ్యశ్రీ పథకం ప్రవేశ పెట్టారు. ఈ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా పేదల అసమర్థతను తొలగించే విధంగా పేదలకు అత్యాధునికమైన వైద్యం అందించాలనే ఉద్దేశంతో, కార్పోరేట్ వైద్యాన్ని అందించే ప్రయత్నంలో లక్షలాది రూపాయలు ఖర్చు పెట్టి పేదల కోసం ఆరోగ్య సంజీవనిని ప్రవేశ పెట్టిన అపర భగీరథుడు రాష్ట్ర ముఖ్యమంత్రి గారికి తమరి ద్వారా మనవి చేసేదేమంటే గ్రామీణ ప్రాంతంలో ఉన్నటువంటి ఒకటిన్నర లక్షల జనాభా కలిగినటువంటి కమ్యూనిటీ హెల్తు సెంటరు యొక్క వైద్య సౌకర్యాలు కల్పించడం కోసం దీన్ని వైద్య విధాన పరిషత్తులో కలిపి, నిధుల లేమితో చాలా ఇబ్బందులు పడుతున్న పరిస్థితిని గమనించి దీన్ని వైద్య విధాన పరిషత్తులోకి కలపమని గౌరవ ముఖ్యమంత్రి గారికి మరియు సంబంధిత మంత్రి గారికి తెలియజేస్తున్నాను.

శ్రీ పిన్నమనేని వెంకటేశ్వరరావు ః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకొన్నాను. గౌరవ మంత్రి గారికి చేరవేయడం జరుగుతుంది.

## ప్రకటన

## 1-9-08 తేదీ సాయంత్రం చర్చకు చేపట్టు బిల్స్‌కు అమెండ్‌మెంట్ ఇచ్చు గడువు గురించి

CHAIRMAN: I am to announce to the House that the following Bills will be taken up by the Assembly in the evening sitting on Monday, the 1st September, 2008 and the amendments to the Bills will be received upto 5.00 PM on Saturday, the 30th August, 2008.

1. The Andhra Pradesh University of Law Bill, 2008 (LA.Bill No. 26 of 2008)
2. The Andhra Pradesh Municipalities (Amendment) Bill, 2008 (LA.Bill No. 27 of 2008)

3. The Andhra Pradesh Metropolitan Development Authority (Amendment) Bill, 2008 (LA.Bill No. 29 of 2008)
4. The Andhra Pradesh Excise (Amendment) Bill, 2008 (LA.Bill No. 29 of 2008)
5. The Andhra Pradesh Municipal Tramways (Construction, Operation and Maintenance) Bill, 2008 (LA. Bill No. 30 of 2008)
6. The Andhra Pradesh Advocates' Clerks' Welfare Fund (Amendment) Bill, 2008 (LC.Bill No. 1 of 2008) (As passed by the Legislative Council).
7. The Andhra Pradesh Land Reforms (Ceiling on Agricultural Holdings) (Second Amendment) Bill, 2008 (LC.Bill No. 2 of 2008) (As passed by the Legislative Council.)
8. The Andhra Pradesh Universities (Amendment) Bill 2008 (LC.Bill No. 3 of 2008) (As passed by the Legislative Council.)

## అర్జీల సమర్పణ

శ్రీ టి.హరీష్‌రావు : అధ్యక్షా, ఈ పిటీషన్ తెలంగాణా......

ఛైర్మన్ : మీరు పిటీషన్‌ను మెన్షన్ చేసి pass on చేయండి.

శ్రీ టి.హరీష్‌రావు : అదే చెబుతున్నాను సార్. తెలంగాణా గవర్నమెంట్ కాంట్రాక్ట్ లెక్చరర్ల అసోసియేషన్ ఇచ్చిన పిటీషన్ ఇది. కాంట్రాక్ట్ లెక్చరర్ల రెగ్యులరైజేషన్ విషయంలో గత 9 సంవత్సరాల నుంచి పని చేస్తున్నారు. అందులో చాలా మంది వయో పరిమితి కూడా దాటి పోయింది. వాళ్లు రు.6000, రు.7000 ల చాలీ చాలని వేతనంతో చాలా ఇబ్బందులు పడుతున్నారు. గతంలో గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రజా ప్రస్థానంలో రెగ్యులరైజ్ చేస్తామని వాళ్లకు హామీ ఇవ్వడం జరిగింది. ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని, సానుభూతితో ఈ కాంట్రాక్టు లెక్చరర్లందరినీ రెగ్యులరైజ్ చేయాలని మీ ద్వారా కోరుతున్నాను.

ఛైర్మన్ : గవర్నమెంట్ రిసొల్యూషన్ ముఖ్యమంత్రి గారు ...

## ప్రభుత్వ తీర్మానము

## వెనుకబడిన తరగతుల వారికి శాసనసభలో 33 1/3 శాతం రిజర్వేషన్ కల్పించుట గురించి

డా.వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి : అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వెనుకబడ్డ కులాల సంఖ్య గణనీయంగా ఉంది. కొన్ని లెక్కల ప్రకారం 48 శాతం, కొన్ని లెక్కల ప్రకారం, 50 నుంచి 51 శాతం కూడా వెనుకబడ్డ కులాలకు సంబంధించిన సంఖ్య ఉన్నా, వారికి అనుకున్న మేరకు రాజకీయమైన అధికారం రాలేదనే ఒక భావన సమాజంలో ఉంది. వారిని అందరినీ కూడా అన్నీ రకాలుగా సమాజంలో ముందుకు రావాలంటే ఆర్థికంగా ముందుకు రావాలి, విద్యా పరంగా ముందుకు రావాలి, సాంఘికంగానూ ముందుకు రావాలి, దానితో పాటు రాజకీయంగా కూడా ముందుకు రావలసిన అవసరం ఉంటుంది. ఈ విధంగా రాజకీయంగా ముందుకు రావడానికి కొన్ని ప్రాంతాల్లో సంఖ్య ఉన్నా వారికి కావలసినంత అనుకూలత లేక పోవడం వల్ల వారు తగినంత సంఖ్యలో అసెంబ్లీకి రావడానికి ఇబ్బంది ఉంది. పంచాయతీ రాజ్ సంస్థల్లో వారికి తగువిధమైన రిజర్వేషన్లు ఇచ్చాము కాబట్టి వారి presence వారి ఉనికి పంచాయతీరాజ్ సంస్థల్లో బాగానే ఉంది. పంచాయతీ రాజ్

సంస్థల్లో వారికి రిజర్వేషన్లు ఇవ్వబడ్డ తరువాత, వారికి రాజకీయమైన ప్రాధాన్యత పెరిగిన తరువాత ఇటువంటి పరిస్థితి అసెంబ్లీలో కూడా రాగలిగితే బాగుంటుందనే అభిప్రాయం కాంగ్రెస్ పార్టీకి చాలా గట్టిగా ఉంది. దీన్ని దృష్టిలో పెట్టుకొని ఒక మంచి తీర్మానం తీసుకు వచ్చి అసెంబ్లీలో ప్రవేశ పెట్టి తీర్మానం మనం పాస్ చేసుకొని కేంద్ర ప్రభుత్వానికి పంపించి తగు విధంగా రాజ్యాంగ పరమైన సవరణ తీసుకు వచ్చి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో ఈ విధమైన రిజర్వేషన్లు ఏర్పాటు చేయమని కోరాలనే ఆలోచన మాకుంది.
మ.12.10

డా. వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి : ఇంతకుముందు 1996 వ సంవత్సరం డిసెంబరు 13 వ తారీకున ఇటువంటి తీర్మానమే చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించడం జరిగింది. కానీ దురదృష్టవశాత్తు అక్కడ దీనికి సంబంధించిన ఫాలో–అప్ జరగకుండాపోయింది. మళ్లీ ఒకసారి మనదగ్గర నుంచి తీర్మానం పంపించి, దీనికి సంబంధించిన ఫాలోఅప్ మళ్లీ చేసుకునే ప్రయత్నాన్ని చేసుకోవాల్సిన అవసరముందని ప్రభుత్వం భావిస్తోంది. ఆ భావనలో భాగంగానే రాష్ట్ర ప్రభుత్వం ఈ తీర్మానాన్ని ప్రతిపాదిస్తోంది.

Sir, I beg to move:

" That this House unanimously resolves to recommend to Government of India for providing 33 1/3 % reservation for Backward Classes in the constituencies of Andhra Pradesh Legislative Assembly and to bring necessary Amendment to the Constitution of India".

MR. CHAIRMAN: Resolution moved.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, ఏదో ఒక తీర్మానాన్ని తీసుకువచ్చినంత మాత్రాన... నేను ఈ తీర్మానాన్ని ఆహ్వానిస్తున్నాను. మా పార్టీ ఏకగ్రీవంగా సహకరిస్తాం, పాస్ చేయాలని కూడా కోరుతున్నాం. అయితే ఇక్కడేమంటే, 1996 లో తీర్మానం పెట్టాం, మేముండగానే పెట్టాం. 1996 లో పెడితే, ఆ రోజుకు ఈ రోజుకు చూస్తే, there is a difference in the Resolution. The Resolution then moved by us is like this. "This House unanimously resolves to recommend to Government of India to reserve 33 1/3% seats to Backward Communities in Assembly and Parliament and therefore requests to recommend to Government of India to bring necessary amendment to the Constitution of India." ఆరోజు పార్లమెంట్‌కు కూడా రికమెండ్ చేస్తే, ఈ రోజు పార్లమెంట్‌కు వదిలేసి, అసెంబ్లీకే రికమెండ్ చేసారు. ఇది కరెక్టు కాదు. పార్లమెంట్‌కు కూడా యాడ్ చెయ్యాలని చాలా స్పష్టంగా మేము చెబుతున్నాం. ఇది, ఒక తీర్మానం పాస్ చేసినంత మాత్రాన పెద్ద ఇన్నోవేషన్ తీసుకువస్తున్నామని అనుకోకూడదు. ఒకవేళ మీకు చిత్తశుద్ధి వుంటే 4 సంవత్సరాల 3 నెలలు మీ పార్టీ అధికారంలో వుంది, లాస్ట్ సెషన్ వుంది, ఇది లాస్ట్ సెషను. మీరు ఆరోజు తీసుకువచ్చి అక్కడ పాస్ చేపిస్తే చాలా బాగుండేది. 1996 నుంచి ఇప్పటికి 12 ఏళ్లయిపోయింది కాబట్టి, అక్కడనే మీరు ఫాలోఅప్ చేసుంటే బాగుండేది గాని, ఏదో కాలేదని చెప్పి మీరు మాట్లాడుతున్నారు. దీనికి మేము చెప్పే అమెండ్‌మెంట్ చాలా స్పష్టంగా.. దీనికి అమెండ్‌మెంట్ పార్లమెంట్‌లో కూడా పెట్టాలి. పార్లమెంట్‌లో కూడా యాడ్ చెయ్యమనండి. ఈ రోజు ఆంధ్రప్రదేశ్‌లోనూ, భారతదేశంలోనూ వుండే బ్యాక్‌వర్డ్ క్లాసెస్ వారందరికీ రిజర్వేషన్లు రావాల్సిన అవసరముంది. ఏదో కానిస్టిట్యూషన్ వచ్చి ఏదో ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీకే రిజర్వేషన్లు ఇవ్వరు...

డా. వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి : చంద్రబాబు నాయుడు గారూ.. ఒక్క నిమిషం. అధ్యక్షా, దీని గురించి నేను కొంతమంది న్యాయకోవిదులతో మాట్లాడటం జరిగింది . ఇంతకుముందు ఆ రిజల్యూషన్ కాపీ చూసి, ఆ రిజల్యూషన్ ఫలానా రోజున ఇదే హౌస్‌లో తీర్మానం చేసామని చెప్పి నేను కూడా మెన్షన్ చేసాను. దానికి సంబంధించి న్యాయకోవిదులు చెప్పిన విషయమేమంటే, పార్లమెంట్‌కు రిజర్వేషన్లు పెట్టమని చెప్పి అడగడానికి స్ట్రైట్‌గా మన సభకు హక్కు వుండదు. కాబట్టి మన సభకు కావాల్సిన విధంగా అడిగితే బాగుంటుంది. ఇంకొకటి కూడా వాళ్లు చెప్పిందేమంటే మనం అన్ని రాష్ట్రాలకు సంబంధించి మాట్లాడకుండా వుంటే బాగుంటుంది, ఎందుకంటే ఉత్తర ఈశాన్య రాష్ట్రాల్లో చాలాచోట్ల బ్యాక్‌వర్డ్ క్లాస్ జనాభా చాలా తక్కువగా వుంటుంది, అక్కడ ఎక్కువగా షెడ్యూల్ ట్రైబ్స్ జనాభా వుంటుంది కాబట్టి, అన్ని రాష్ట్రాలకు సంబంధించినది అనకుండా, పార్లమెంట్‌కు సంబంధించినది అనకుండా, కేవలం ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించినదని చెప్పి ఈ తీర్మానం ప్రవేశపెడితే, తొందరగా పాస్ కావడానికి ఎక్కువగా అవకాశం వుంటుందనే న్యాయకోవిదుల సలహా మేరకు పెట్టాము.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల): అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రవేశపెట్టినటువంటి తీర్మానం మా సభా ప్రతిపక్ష నాయకులు చెప్పినట్లుగా సమంజసంగానే వుంది. మేము న్యాయకోవిదుల సలహా తీసుకున్నామన్నారు. న్యాయకోవిదుల సలహా చాలా చక్కనిదే, మనమంతా గుర్తించినదే, మనకందరికీ బాగా తెలుసు. రాజ్యాంగాన్ని సవరిస్తే తప్ప మనమేమీ చెయ్యలేము. మనం కేవలం రికమెండ్ చేసే అధికారం గలవాళ్లమే. మన రాష్ట్రం నుంచి కూడా పార్లమెంట్ సభ్యులుగా పోవాలి. ఎమ్మెల్యేలుగా రిజర్వేషన్ ఇచ్చి, ఎంపీలుగా రిజర్వేషన్ కోరే అధికారమే లేదా మనకు? రాజ్యాంగంలో మార్పు తీసుకురావడానికి వాళ్లు చర్చిస్తారు, న్యాయకోవిదులు అక్కడావున్నారు, అనుభవజ్ఞులున్నారు, చర్చిస్తారు. రికమెండ్ చేయడానికి, కోరడానికి కూడా మనం శాసన సభ్యులకు మాత్రమే కోరి, పార్లమెంటు సభ్యులకు రిజర్వేషన్ కోరకుండా వుండేటువంటి ప్రత్యేకతేమిటి? అదెక్కడి సలహా? రాజ్యాంగబద్ధంగా లేదే! రాజ్యాంగబద్ధంగా మనం కోరడమనేది ఈ అసెంబ్లీకున్న సర్వసత్తాహక హక్కు. ఇవ్వకపోనివ్వండి వాళ్లు. వాళ్లు ఏమన్నా అభ్యంతరాలు పెడితే చర్చిద్దాం. కానీ మా స్పష్టమైన అభిప్రాయమేమంటే ఈ భారతదేశంలో బలహీన వర్గాల తరువాత, ఎస్సీల తరువాత, బీసీలు బ్రహ్మాండంగా వున్నారు. 40, 45 శాతం వున్నారు. యావత్ భారతదేశంలో బీసీలకు కూడా 33 శాతమనండి, నాలుగు ఎక్కువనండి, తక్కువనండి, అది వేరే విషయం, చర్చిద్దాం. కానీ బీసీలకు యావత్ భారతదేశంలో పార్లమెంట్‌లో, అసెంబ్లీలో రిజర్వేషన్ కొరకు కాన్‌స్టిట్యూషన్ అమెండ్‌మెంట్ చేయకతప్పదు. అలాంటి కోరిక కోరితే కూడా తప్పేమీ లేదు. మనం కోరిక చట్టబద్ధంగా కోరడం కాదు, రాజ్యాంగబద్ధంగా కోరడం కాదు, శాసనసభకు అధికారముంది, మనం సంపూర్ణంగా కోరుతున్నాం, న్యాయబద్ధంగా కోరుతున్నాం, కాబట్టి కోరిక కోరడానికి కూడా న్యాయకోవిదుల సలహాయిచ్చి పరిమితం చేసే పరిస్థితి అవసరం లేదు. ఆ విధంగా మనం అపార్థానికి గురవుతాం. దయచేసి మొత్తం భారతదేశం గురించి మనం కోరే పని లేదు గాని, మన ఆంధ్ర దేశంలో ఎమ్మెల్యేలతోబాటు, పార్లమెంట్ సభ్యులకు కూడా తగిన ప్రాతినిధ్యం వుండి తీరాల్సిందే, అది కోరాల్సిందే.

(ఈ దశలో తెలుగుదేశం పార్టీ, లీడర్ శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు మాట్లాడేందుకు లేచి నిలబడ్డారు)

చంద్రబాబు నాయుడు గారూ.. ఒక్క నిమిషం.. ముఖ్యమంత్రి గారు మాట్లాడతారు.. మిమ్మల్ని కాదు.. మిమ్మల్ని కూర్చోమంటున్నాను.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : అంతా మీ ఇష్టమేనా? ఏంటి సార్ ఇది?

డా.వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి : ఏందా దౌర్జన్యం, చంద్రబాబు గారూ... ఏందా దౌర్జన్యం...దబాయింపులు?

SRI. N. CHANDRA BABU NAIDU : I am raising my objection. ముఖ్యమంత్రి గారు కామెంట్ చేసారు. మీరు మైకు ఇవ్వండి.

మిస్టర్ ఛైర్మన్ : మీరు కూర్చోండి. సీఎం గారు మాట్లాడటం అయిపోయాక మీరు మాట్లాడండి.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : నేను మాట్లాడనండీ, నేను అభ్యంతరం చెబుతున్నానండీ...

మిస్టర్ ఛైర్మన్ : ఏమిటో చెప్పండి.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : కాదండీ, నేను ఇక్కడ కూర్చున్నాను..మీరు లేవమన్నారు, నన్ను మాట్లాడమన్నారు. నేను లేచాను. లేచిన తరువాత... మీరు సీఎం గారిని చూసారు....చూస్తూనే నన్ను కూర్చోమన్నారు. సీఎం గారు ఏం కామెంట్ చేస్తున్నారు? ఇక్కడ కూడా దౌర్జన్యమా అని కామెంట్ చేస్తున్నారు. దౌర్జన్యం నాది కాదండీ, మీదండి.

డా. వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి : అవును... చంద్రబాబు నాయుడు గారూ... Leader of the House will definitely get the priority. No.No... వుండండి.

మిస్టర్ ఛైర్మన్ : నేను మిమ్మల్ని (శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారిని ఉద్దేశించి) మాట్లాడమన్నాను. కానీ దయచేసి మీరు కూర్చోండి. సీఎం గారు అయిపోయిన తరువాత మాట్లాడుదురు గాని.

(శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి మైకు ఇవ్వాలంటూ తెలుగుదేశం పార్టీకి చెందిన గౌరవ సభ్యులు చైర్మన్‌ను అభ్యర్థించసాగారు)

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : కాదండీ మీరు నా పేరు పిలిచారు. నేను లేచాను. లేచిన తరువాత సీఎం గారిని చూసారు, కూర్చోండి అన్నారు. ఇక్కడ నేనేమంటానండీ. మీరు చెప్పారు, నేను ఆలోచించి కూర్చునే సమయంలో ముఖ్యమంత్రి గారు కామెంట్ చేయడమేంటండీ ? మనం ఎక్కడకి పోతున్నామండీ? దానికి కామెంట్ చేయాల్సిన అవసరముందా? అదే నేను అభ్యంతరంగా తీసుకుంటున్నాను.

డా. వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి : స్పీకర్‌ను, ఛైర్‌ను ఉద్దేశించి మాట్లాడేటప్పుడు కొంచెం ఎక్కువ మర్యాదిచ్చి మాట్లాడితే బాగుంటుందని అన్నాను. దౌర్జన్యంగా ఎందుకు మాట్లాడుతున్నారని అన్నాను.

డా. నాగం జనార్ధనరెడ్డి ః మీరు చాలా మంచి మర్యాదలు చెబుతారు సార్.

(అధికార పక్ష సభ్యుల నుంచి అభ్యంతరం)

కోపంతో చూడకండి సార్ మీరు.

డా. వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి ః నాకెక్కడ కోపముంది? అందులో.. మిమ్మల్ని చూసి కోపగించుకుంటే మేము బతకగలుగుతామా? నో...నో... మిమ్మల్ని చూసి కోపగించుకుని, కోపంగా చూసి మేము మళ్లా బతకగలుగుతామా సార్. కానేకాదు .... మేము చాలా మెత్తనివాళ్లము, చాలా చిన్నవాళ్లము, మిమ్మల్ని చూసి కోపగించుకుని, గుడ్లెర్ర చేసేటంతటివాళ్లం కాదు మేము. అధ్యక్షా, మాకున్న లీగల్ ఒపీనియన్ అట్లా వుంది, లేదూ... రాజేశ్వరరావు గారు చెప్పినట్లు అడిగేదాంట్లో పెద్ద ఇబ్బందేమీ వుండదు.

మ. 12.20

మాకు వున్న లీగల్ ఒపినియన్ అట్లా వుంది. లేదు, రాజేశ్వరరావు గారు చెప్పినట్లు అడిగేదానిలో పెద్ద ఇబ్బంది ఏమీ వుండదు. మాకు వున్న లీగల్ ఒపినియన్ ఏమి చెప్పారంటే ముఖ్యంగా నార్త్-ఈస్టరన్ స్టేట్స్‌లో ఎస్టీ పాపులేషన్ ఎక్కువ వుంటారు కాబట్టి, బీసీ రిజర్వేషన్ పార్లమెంట్‌కు కూడా కలిపి పెడితే, ambiguity పెంచితే, కాకుండా పోవడానికి అవకాశాలు ఎక్కువ వుంటాయని చెప్పారు. అందువలన బీసీ రిజర్వేషన్ మొత్తం పార్లమెంట్‌కు వర్తించే విధంగా మనం ప్రయత్నం చేస్తే ఇదే జరగకుండా పోవడానికి అవకాశం వుంటుంది. But, అయినా రాజేశ్వరరావు గారు సామెత చెప్పినట్లు అడిగే దానిలో దారిద్ర్యం ఎందుకని? అడిగేదానికి పెద్ద ఇబ్బంది వుండకూడదు, అడిగే దానిలో దారిద్ర్యం ఎందుకని చెప్పి ఆయన అనుకుంటే మాకు అభ్యంతరం ఏమీ లేదు. పార్లమెంట్‌కు కూడా పెడదాం.

SRI CH. RAJESHWAR RAO: I move the Amendment to include 'Parliament' also. అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారు ఆమోదించినందులకు చాలా సంతోషం. దానికి నేను oral amendment కూడా మూవ్ చేస్తున్నాను. దానిని యాక్సప్ట్ చేస్తే సరిపోతుంది.

MR. SPEAKER: O.K.

శ్రీ నారా చంద్రబాబునాయుడు: మా పార్టీ ప్రతిపాదించినట్లుగా పార్లమెంట్‌లో కూడా బీసీ లకు రిజర్వేషన్లు పెట్టమని గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు రికమండ్ చేయమని చెప్పాం. వారు ఆమోదించడం జరిగింది. ఇంతకు ముందు కూడా శ్రీ వి.పి. సింగ్ గారి ప్రభుత్వం మొట్టమొదటిగా సెంట్రల్ సర్వీస్‌ల్లో మండలి కమీషన్ రిపోర్ట్ ప్రకారం 27 శాతం రిజర్వేషన్లు పెట్టారు. ఆ రోజు కూడా నార్త్ ఈస్టరన్ స్టేట్స్ వున్నాయి. ఆ రోజు కూడా ఆల్ ఇండియా లెవల్లో రిజర్వేషన్లు పెట్టారు తప్ప మరొకటి కాదు. ఇప్పుడు కూడా ఏదైతే వున్నదో దీనికి పార్లమెంట్‌కు కూడా అని ఎమండ్‌మెంట్ పెడితే బాగుంటుంది. ఆ విధంగా పార్లమెంట్‌లో కూడా రిజర్వేషన్లు పెట్టమని అంటే సరిపోతుంది. ఎమండ్‌మెంట్ చేయమని చెపుతూ దీనిని తెలుగుదేశం పార్టీ తరఫున పూర్తిగా బలపరుస్తున్నాం. స్వాగతిస్తున్నాం.

శ్రీ డి. శ్రీనివాస్: అధ్యక్షా, ప్రధానంగా రాష్ట్ర ముఖ్యమంత్రి డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారిని, వారి కౌన్సిల్ ఆఫ్ మినిస్టర్స్‌ను నేను హృదయ పూర్వకంగా అభినందిస్తున్నాను. కేబినెట్‌లో ఒక రిజల్యూషన్ పెట్టి, ఈ రాష్ట్రంలో వున్న అసెంబ్లీ నియోజక వర్గాల్లో 33 1\3 శాతం అసెంబ్లీ నియోజక వర్గాలను వెనుకబడిన తరగతుల వారికి రిజర్వేషన్ చేయాలనే ప్రతిపాదనను ఆమోదించి, ఈ రోజు అసెంబ్లీ ముందు ఉంచినందులకు వారిని హృదయపూర్వకంగా అభినందిస్తూ, పార్లమెంట్‌కు కూడా అనే సమస్య వచ్చింది. ముఖ్యమంత్రి గారు దానికి కూడా అంగీకరించారు. ఎందుకంటే, వాస్తవంగా చూస్తే 1996 లో తెలుగుదేశం పార్టీ హయాంలో కూడా ఈ రకమైన రిజల్యూషన్ పాస్ చేశారు. కానీ, ఆ రిజల్యూషన్‌లో మొత్తం దేశంలో బీసీలకు 33 1/3 శాతం ఇవ్వాలనే మాట పొందుపరిచారు. దీనిపై కొన్ని చోట్ల వచ్చిన డిస్కషన్స్ ద్వారా అర్థమయింది ఏమిటంటే వెనుకబడిన తరగతుల యొక్క పాపులేషన్ అన్ని రాష్ట్రాలలో ఒకే విధంగా లేదు. It differs from state to state. కొన్ని రాష్ట్రాలలో బీసీల సంఖ్య చాలా తక్కువగా వుంది . ఈ యొక్క అవసరం మన రాష్ట్రంలోనే అధికంగా వుంది కనుక మన ప్రజల తరపున, మన రాష్ట్రం తరపున మన ప్రభుత్వం, మన అసెంబ్లీ, ఈ రాష్ట్రంలో వున్న అన్ని రాజకీయ పక్షాలూ, ఇది కేంద్ర ప్రభుత్వం తీసుకోవలసిన నిర్ణయం కనుక వారిపైన సమిష్టిగా ఒత్తిడి తెచ్చినట్లయితే, ఆ ప్రెజర్‌ను వారు వేర్వేరు అసెంబ్లీల్లో కూడా ఎక్కడెక్కడైతే వెనుకబడిన తరగతుల పాపులేషన్‌కు అనుగుణంగా వున్నాయో ఆ అసెంబ్లీలు కూడా రియాక్ట్ కావడానికి అవకాశం వుంటుంది. ఇది కేవలం ఒక్క అసెంబ్లీ తీర్మానంతో సరిపోయేది కాదు. This shall be certainly an eye-opener to all Assemblies of all other States where BC population is quite high. ఆ రకంగా జరిగినప్పుడు దీనిపై కేంద్ర ప్రభుత్వం ఆలోచన చేయక తప్పదు. ప్రధానంగా ఈ అంశంపైన కాంగ్రెస్ పార్టీలో చాలా కాలంగా ఏమి చర్చ జరుగుతుందంటే, ఎక్కడైనా కాని బీసీలకు మనం సీట్లు ఇచ్చే ప్రయత్నం చేసి, సాధ్యమైనంత వరకు వెనుకబడిన తరగతుల వారిని accommodate చేస్తూ పోయినప్పటికి కూడా, వెనుకబడిన తరగతుల్లో కూడా సమర్ధులైన వారు చాలా మంది వున్నా కూడా కొన్ని శక్తులు వారిని ఓడించాలనే ఉద్దేశ్యంతో, కొన్ని రాజకీయ పక్షాలు విపరీతంగా డబ్బు వున్న వారిని నిలపెట్టి అన్ని రకాలుగా మాల్ ప్రాక్టీసెస్ చేసి, ప్రలోభ పెట్టి వారిని ఓడించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. అందుకని రాజ్యాంగ పరంగా ఈ రిజర్వేషన్ల సదుపాయం కలిగినట్లయితే ..

(డా. నాగం జనార్ధన రెడ్డి గారి నుంచి అంతరాయం)

జనార్ధనరెడ్డి గారూ, Please listen something... వెనుకబడిన తరగతులు అని అంటే మీరెప్పుడైనా టాలరేట్ చేశారా? kindly cooperate. కనుక, ఈ పరిస్థితులలో ఖచ్చితంగా కాంగ్రెస్ పార్టీ వెనుకబడిన తరగతుల వారిని రాజకీయ పరంగా ప్రోత్సహించాలనే భావనతో మేము చర్చించుకున్న తరువాత ఈ నిర్ణయం తీసుకున్నాం. వాస్తవంగా కూడా ప్రభుత్వానిది గొప్ప నిర్ణయం. కేబినెట్‌లో నిర్ణయం తీసుకొని, ఈ రోజు రాష్ట్ర అసెంబ్లీకి తీసుకురావడం జరిగింది. ఇక్కడ కూడా రాజేశ్వరరావు గారు ఒక ప్రతిపాదన చేశారు. నేను వారితో ఏకీభవిస్తున్నాను. ముఖ్యమంత్రిగారు కూడా అంగీకరించారు. అయితే ప్రభుత్వం చేసిన ఆలోచన ఏమిటంటే మన పరిధిలో వున్న వ్యవహారం గురించి మనం మాట్లాడదాం. Beyond that లీగల్‌గా ఏమైనా ప్రాబ్లమ్స్ వస్తాయేమో, దానిని తప్పులు పట్టే ప్రయత్నం చేస్తారేమోనని, anyway ఒక మంచి బిగినింగ్ అనే భావనతో ఆలోచన చేశాం. మన పాపులేషన్‌కు సంబంధించినది కనుక, మన రాష్ట్రానికి సంబంధించినది కనుక పార్లమెంట్ అనే మాట కూడా పొందుపరచేందుకు ఇబ్బంది ఏమి లేదు. ప్రభుత్వం ఒప్పుకున్నది కాబట్టి దానిలో సంకోచించవలసిన అవసరం లేదు. నేను ఒకటే అపీలు చేస్తున్నాను. ఈ రిజల్యూషన్ మీద ఎటువంటి

controversies లేకుండా రాష్ట్రంలో వున్న ప్రతి ఒక్క రాజకీయ పక్షం కూడా ఈ రిజర్వేషన్ల అంశానికి కట్టుబడి వుందనే మెసేజ్ కేంద్ర ప్రభుత్వానికి మనం పంపించినట్లయితే వాస్తవంగా వెనుకబడిన తరగతుల వారి యొక్క రాజకీయపరమైన ఎలివేషన్ కొరకు మనందరమూ సిద్ధంగా వున్నామనే సంకేతాన్ని పంపించిన వారమౌతాము కనుక దీని మీద నేను ఇంకా విస్తృతంగా మాట్లాడకుండా, అన్ని పక్షాలను కోరుకునేది ఏమిటంటే unanimous గా ఎక్కువ డిస్కషన్ లేకుండా అంటే ఎటువంటి controversies లేకుండా మరల మీడియా ద్వారా ఆ చర్చ వచ్చింది, ఈ చర్చ వచ్చింది అనేది కాకుండా ఒక మంచి స్పిరిట్‌తో unanimous గా పాస్ చేస్తే బాగుంటుందని కోరుకుంటూ మరొకసారి రాష్ట్ర ముఖ్యమంత్రి గారిని , రాష్ట్ర ప్రభుత్వాన్ని హృదయపూర్వకంగా అభినందిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

DR. Y.S. RAJASEKHAR REDDY: I may be permitted to move an Amendment to the Resolution already moved.

Sir, I beg to move:

"That the words "and Lok Sabha" be added after the words "Andhra Pradesh Legislative Assembly" and before the words "and to bring necessary".

MR. SPEAKER: Amendment moved. The question is:

"That the words "and Lok Sabha" be added after the words "Andhra Pradesh Legislative Assembly" and before the words "and to bring necessary"

(PAUSE)

The Motion was adopted and the Amendment was carried.

మ. 12.30

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు సమస్య తీవ్రతను అర్థం చేసుకొని అందరి అభిప్రాయాలను గౌరవించినందుకు ధన్యవాదాలు. ఇందులో ఒకటి, రెండు అంశాలు మనకు అర్థం కావలసిన అవసరం ఉంది. లీగల్‌గా 27 శాతం జాతీయ స్థాయిలో ఉద్యోగాలలో రిజర్వేషన్ ఇవ్వడమనేది ఎవరి దయాదాక్షిణ్యాలతో రాలేదు. Article 340 of the Constitution is very clear – వెనుకబడ్డ వర్గాలకు సంబంధించినటువంటి అభ్యున్నతి అనేది అవసరము అని ఉంది. దురదృష్టవశాత్తు వెనుకబడ్డ వర్గాలలో 96 కులాలలో ఇప్పటికీ 90 కులాలవారు ఇప్పటికీ చట్టసభలలో అడుగుపెట్టనేలేదు. ఇబ్బందులలో రజకులు ఎస్సీల కంటే ఏమన్నా తక్కువ ఉన్నారా? మహబూబ్‌నగర్ జిల్లాలో గొర్రెలు తోలుకునేవాళ్లను చూస్తే చలించిపోతాము. వీరి అప్‌లిఫ్ట్‌మెంట్ అనేది కాన్‌స్టిట్యూషనల్‌గా ఎంతో అవసరం. అయితే కొంతమేర ఉద్యోగాలలో, చట్టసభలలో మేలు జరగడం మేము కాదనలేము, కానీ సంపూర్ణంగా వీరి అప్‌లిఫ్ట్‌మెంట్ జరగాలి. ఇంకా ఒకటి, రెండు విషయాలు చెప్పాలి సార్. మనం ఇప్పుడు నాలుగు సంవత్సరాలు దాటి ఎన్నికల సంవత్సరంలో ఉన్నాము. దీనిని ఇప్పుడు పెడితే ఆపద మొక్కులులాగా, మొక్కిన మొక్కులు చల్లగా ఉంటే నేను ముత్యాలమ్మకు, మారెమ్మకు అన్నీ అర్పిస్తా అన్నట్లు, బీసీలేమన్నా క్షుద్రదేవతలా అధ్యక్షా. ఇదేదో మొదటి సంవత్సరమే తెచ్చి ఉంటే హర్షించేవాళ్లం. అణగారిన వర్గాలకు అన్యాయం జరుగుతోంది అనడం అక్షర సత్యం. దీని విషయంలో అన్ని రాజకీయపక్షాలు ఆలోచించవలసిన అవసరం ఉంది. ప్రత్యేకంగా ముఖ్యమంత్రిగారికి విజ్ఞప్తి చేసేదేమంటే ఈ రిజల్యూషన్‌ను మేమందరం హర్షిస్తున్నాము, ఆమోదిస్తున్నాము. అయితే ఢిల్లీకి ఆల్ పార్టీ డెలిగేషన్ ఒకటి తీసుకెళ్లి ప్రధానమంత్రితో ఇతర రాజకీయ పక్షాలతోనూ ఇది ఖచ్చితంగా ఇవ్వాలని

చిత్తశుద్ధితో ప్రయత్నం చెయ్యాల్సిన అవసరం ఉందని తెలియచేస్తున్నాను. పార్లమెంటులో అణు ఒప్పందాన్నే మనం ఆమోదింపచేసుకున్నాము. పట్టుబడితే ఇది పెద్ద లెక్క కాదు. రాజకీయ పరిస్థితి బాగుండాలంటే ఆర్థిక పరిస్థితి, సామాజిక పరిస్థితి మెసులుబాటుగా ఉండాలి. గాంధీగారు కలలుకన్న గ్రామ రాజ్యంలో ముఖ్యంగా చేతి వృత్తుల వాళ్ల ఫెడరేషన్ ఏర్పడింది. తరువాత రజక ఫెడరేషన్ ఏర్పాటైంది. గాంధీగారు రాట్నం వడికే సందర్భంలో నేత కార్మికుల ఇబ్బందులను గమనించినప్పుడు వారి ఆర్థిక పరిపుష్టి కోసం ఆర్థిక సంస్థలు ఏర్పడ్డాయి. మీరు వచ్చిన తరువాత గొర్రెల పెంపకందారుల సంస్థ ఏర్పడింది. అయితే ఆ ఫెడరేషన్‌కు అకౌంట్‌లేక వచ్చిన రు.25కోట్లు యానిమల్ హస్బెండరీలో వేస్తున్నారు. నేనదేమంటే ఈ కులాలకు సంబంధించి చాలా చేశారు. ఎస్సీలతోబాటు విద్యావకాశాలు కల్పించారు. అందుకు అభినందనలు తెలియచేస్తున్నాను. కానీ, ఆర్థిక పరిపుష్టి పెరగడం కోసం ఎన్ని కోట్లు కేటాయించారో చూస్తే గతంలో కంటే నామమాత్రంగానే ఉంది. చేనేత కార్మికులకు రు. 300 కోట్లు బడ్జెట్ అలొకేషన్ ఉంది. కానీ ఈ కులాలకు బడ్జెట్ అలొకేషన్ లేకపోవడం వల్ల కునారిల్లుతున్నాయి. కాబట్టి ఆల్‌పార్టీ డెలిగేషన్ ను తీసుకుని చిత్తశుద్ధితో కృషి చేయండి. చాలా రాజకీయ పార్టీలు మేము బీసీలకు 100 శాతం సీట్లు ఇస్తామని ఛాలెంజ్ చేస్తున్నాయి. ఉదాహరణకు మా జిల్లాలోనే తీసుకుంటే నేను తప్ప సింగిల్ సీటు లేదు. ఇది అత్యంత బాధాకరంగా ఉంది. ఆపదమొక్కులుగా కాకుండా, చిత్తశుద్ధితో ప్రయత్నం చేయండని మనవి చేస్తున్నాను.

శ్రీ చాడ వెంకటరెడ్డి : అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు వెనుకబడిన కులాలకు సంబంధించి 33 1/3 శాతం శాసనసభలో అలాగే అమెండ్‌మెంట్ ద్వారా పార్లమెంట్‌లో కూడా రిజర్వేషన్ ఉండడానికి ప్రతిపాదన చేస్తూ తీర్మానం చేయడం జరిగింది. దీనికి సంబంధించి సిపిఐ పార్టీ నుండి సంపూర్ణంగా బలపరుస్తున్నాము. నాలుగు సంవత్సరాల తరువాత ఆఖరులో ఈ రిజల్యూషన్ వచ్చింది. దాదాపు 12 సంవత్సరాల క్రితం తీర్మానమైంది కానీ పార్లమెంట్‌లో దానికి సవరణ రాలేదు. మహిళలకు సంబంధించిన బిల్లుపై పార్లమెంట్‌లో తర్జనభర్జన జరుగుతూ వివిధ రాజకీయ పార్టీల మధ్య సమన్వయం కొరవడి ఆమోదం పొందలేకపోతోంది. అలాగే ఇవాళ మరొకసారి మనం మంచి ఉద్దేశ్యంతో ఈ తీర్మానం చేసుకున్నాము. ప్రపంచంలో ఎక్కడాలేని కులాలు, మతాలు మన భారతదేశంలో ఉన్నాయి. వీటన్నింటికీ సంబంధించి కేంద్రప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లడానికి ఆల్‌పార్టీ డెలిగేషన్ ద్వారా ముందుకు వెడితే బాగుంటుంది. ఈ విషయంలో ప్రభుత్వం తీర్మానం పెట్టాము అయిపోయింది అని కాకుండా, చిత్తశుద్ధితో వ్యవహరించవలసిన అవసరం ఉంది. స్థానిక సంస్థలలో ఉన్న రిజర్వేషన్ వల్ల కొంత ఊరట ఉన్నప్పటికీ, శాసనసభలలో, పార్లమెంట్‌లో కూడా రిజర్వేషన్ ఉండడం సబబుగా ఉంటుందని తెలియచేస్తూ ఈ తీర్మానాన్ని సంపూర్ణంగా బలపరుస్తున్నాను.

మ.12.40

శ్రీ ఇ.రాజేందర్: అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు బి.సి.లకోసం 33.3 శాతం రిజర్వేషన్ కావాలని చెప్పి ప్రతిపాదన ఏదయితే పెట్టినారో దానిని తెలంగాణా రాష్ట్ర సమితి పూర్తి స్థాయిలో ఆమోదిస్తున్నాము. ఈ రాష్ట్రంలో బడుగుబలహీనవర్గాలకు సంబంధించినటువంటి వారు దాదాపు 70 శాతం పైనే ఉన్నారు. ఈ రాష్ట్రంలో 93 బిసి కులాలు వుంటే దాదాపు 80 బిసి కులాలపైనే చట్ట సభలలో అడుగు పెట్టలేనటువంటి దుస్థితి వుంది. ఈ రాష్ట్రంలోని కొన్ని జిల్లాలలో బిసి ఎంఎల్ఏ లేని సందర్భం వుంది. గత కొద్ది రోజులుగా మన పరిస్థితులు మారాలంటే, మన దుఖం పోవాలంటే, మనకు న్యాయం జరగాలంటే, చట్ట సభలలో మనం అడుగుపెడితే తప్ప మన బ్రతుకు మారదు అనేటటువంటి నిర్ణయం అనేకమంది బిసిలు ఆలోచిస్తున్నటువంటి

తరుణంలో ఈ ప్రతిపాదన రావడం గొప్ప అవకాశంగా మేము దానిని భావిస్తున్నాము. ఇప్పటికే మా పార్టీ పరంగా లోకల్ బాడీస్‌లో రిజర్వేషన్లు వస్తే గొప్ప ఎలివేషన్ వచ్చింది. ఇవాళ ఎలివేషన్ రావడానికి ఆస్కారం వుంది. ఇంతకు ముందు డి.శ్రీనివాస్ చెప్పినట్లు చాలా జిల్లాలలో సీట్లు ఇచ్చినప్పటికి కూడా ఇప్పుడు ఉన్న మారిన పరిస్థితులలో వాళ్లు గెలవలేకపోతున్నారు అనేది సత్యం కాబట్టి ఇవాళ ఈ విధంగా ఉండడంవల్ల వాళ్లు నేరుగా వచ్చేటటువంటి ఆస్కారం కల్గినందుకు సంతోషిస్తున్నాను. తప్పకుండా 1996లోగా మెకానికల్‌గా కాకుండా ఈ రాబోయే ఎన్నికల ముందు దానిని రాజ్యాంగ సవరణ ద్వారా అమలుచేసే ప్రయత్నం చేస్తే తప్పకుండా ఆ వర్గాలకు సంబంధించిన ప్రజానీకం హర్షించే ఆస్కారం వుంది . దాని కోసం అన్ని పార్టీల వాళ్లు కృషి చేసి దీనిని సాధించాలని చెప్పి నేను మనవిచేస్తున్నాను. నాకు ఉన్నటువంటి అభిప్రాయం ఏమంటే ఒకవేళ కనుక పార్లమెంటుని ఇన్‌క్లూడ్ చేయడం ద్వారా అసెంబ్లీ సెగ్‌మెంట్సులో కూడా రిజర్వేషన్లు ఆగిపోయి టెక్నికల్ యాస్పెక్టు కనుక అక్కడ వస్తే పార్లమెంటుకు వేరు అసెంబ్లీకి వేరువేరుగా పంపి, అసెంబ్లీకి మాత్రమే తప్పకుండా ఆమోదించుకొనే ప్రయత్నం చేయాలని చెప్పి కోరుతూ, మరొకసారి దీనిని బలపరుస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి.కిషన్‌రెడ్డి: అధ్యక్షా, ఒక ప్రధానమైనటువంటి సామాజిక వర్గానికి సంబంధించి రాజకీయపరమైనటువంటి చట్ట సభలో రిజర్వేషన్ విషయంలో ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానానికి భారతీయ జనతా పార్టీ తరుపున మేము పూర్తిగా సమర్ధిస్తున్నాము. ఇది 1996లో ఒకసారి మనం చేసినప్పటికి అది మళ్లీ రిపీట్ కాకూడదని చెప్పి నేను కోరుతున్నాను. ఎందుకంటే ఈ రోజు మనకు స్వాతంత్ర్యం వచ్చి 61 సంవత్సరాలు గడుస్తున్నది. బిసిలకు రాజ్యాధికారంలో జనాభా ప్రకారం వాటా దక్కటం లేదనే విషయాన్ని మనం ఈ సందర్భంగా గుర్తుపెట్టుకోవలసిన అవసరం వుంది. అన్నీ కులాలకు వాళ్ల, వాళ్ల జనాభా ప్రాతిపదికన వాటా దక్కాల్సిన అవసరం వుంది. ఎస్.సి., ఎస్.టి.లకు రిజర్వేషన్లు ఉన్నాయి, ఆ రిజర్వేషన్ ప్రకారం వాళ్లకి కొంత లాభం జరుగుతావున్నది. ఈరోజు ఎస్.సి.ల నుంచి రాష్ట్రపతి కాగల్గారు, సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి వరకు కూడా చేరుకో గల్గారు. కాని దురదృష్టవశాత్తు బిసిలకు రాజకీయ రిజర్వేషన్ చట్టసభల్లో లేని కారణంగా ఈ రోజు ఆ వర్గాలు వారు చట్టసభల్లోకి ప్రవేశించే పరిస్థితులు లేవని ఈ సందర్భంగా నేను తెలియచేస్తున్నాను. అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో 50 శాతం రిజర్వేషన్ పెట్టాలని డిమాండ్ చాలా రోజుల నుంచి వస్తున్నది. కాని ఇప్పుడు 33 శాతం రిజర్వేషన్ కోసం అసెంబ్లీ తీర్మానం చేసి పంపిస్తున్నాము. దేశ జనాభాలో 54 శాతం బిసిలు ఉన్నారు. ఈ రోజు దేశంలో 3,500 కులాలు వుంటే అందులో 3,450 కులాలు పార్లమెంటు గేటులోపలకి వెళ్లలేదు. పెద్దలు రాజేశ్వరరావుగారు చెప్పినట్లు ముఖ్యమంత్రిగారు ప్రతిపాధించినటువంటిది అక్కడ పార్లమెంటులో కూడా తప్పనిసరిగా అమలు జరగాల్సిన అవసరం వుంది. ఈ రాజు 28 రాష్ట్రాలలో పార్లమెంటుకు సంబంధించినటువంటి లెక్కల ప్రకారం 18 రాష్ట్రాల నుంచి బిసి కులానికి సంబంధించిన పార్లమెంటు సభ్యులలో ఒక్క వ్యక్తి కూడా పార్లమెంటు లోపల అడుగు పెట్టలేని పరిస్థితి వుంది. తమిళనాడు, ఉత్తరప్రదేశ్, బీహార్ రాష్ట్రాల నుంచి మినహా మిగతా అనేక రాష్ట్రాలలో బిసిలకు సంబంధించి నామ మాత్రం అయినటువంటి ప్రాతినిధ్యం వున్నటువంటి విషయాన్ని ఈ సందర్భంగా మనం గుర్తు పెట్టుకోవలసిన అవసరం వుంది. ఈ రోజు 545 మంది పార్లమెంటు సభ్యులలో బిసిల ప్రాతినిధ్యం కేవలం 96 మందే, ఇది కూడా బీహార్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల నుంచి ఎక్కువగా వున్నారు. మిగతా రాష్ట్రాల నుంచి ప్రాతినిధ్యం లేదు. ఇప్పుడు రాష్ట్ర అసెంబ్లీ గురించి ఆలోచిస్తే 294 అసెంబ్లీ స్థానాలలో 33శాతం రిజర్వేషన్ ప్రకారం 100 స్థానాలలో వుండాలి. ఈ రోజు అసెంబ్లీలో 49 మంది మాత్రమే అన్ని రాజకీయ పార్టీలు కలసి బిసి శాసన సభ్యులు ఉన్నారు. ఈ రాష్ట్రంలో నెల్లూరు, ప్రకాశం, కర్నూలు, కడప, మెదక్ జిల్లాల నుంచి ఒక్క బిసి శాసన

సభ్యుడు లేని పరిస్థితి ఈ శాసన సభలో ఉన్నది. ఇంకా 6 జిల్లాల నుంచి నల్గొండ,ఖమ్మం, చిత్తూరు, పశ్చిమ గోదావరి, అదిలాబాద్, మహబూబ్‌నగర్ నుండి, ఒక్కొక్కరే ఈ 12వ చట్ట పభలో ఉన్నారు. ఎన్నికైన 49మంది బిసిలలో శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్టణం, జిల్లాలకు చెందిన వారు మాత్రమే ఎక్కువగా వున్నారు. మిగతా జిల్లాల నుంచి ఒక్కరు, ఇద్దరు మాత్రమే ఉన్నారు. ఈ రోజు ప్రభుత్వం నిర్ణయించిన 96 బిసి కులాలలో 80 కులాల వరకు ఈ శాసన సభలో ఏ రకమైన ప్రాతినిధ్యం లేని విషయం మీ దృష్టికి తీసుకొని వస్తున్నాను. ఈ రకమైన రిజర్వేషన్ ద్వారా కొంత న్యాయం జరుగుతుంది. పేద వాళ్లకు న్యాయం జరగాలంటే, నీతి నిజాయితికి న్యాయం జరగాలంటే, ఎన్నికల సంస్కరణలు రాకుండా ఈ రిజర్వేషన్ ద్వారా మనం ఏమి సాధించలేమని గుర్తు పెట్టుకోవలసిన అవసరం వుంది. ఈ రాజకీయాలలో మధ్య తరగతి కుటుంబాల నుంచి వచ్చినటువంటి వాళ్లు , పేద కుటుంబాల నుంచి వచ్చినటువంటి వాళ్లు నిజంగా ప్రజలకు సేవ చేయాలనేటటువంటి ఆలోచన ఉన్నటువంటి వ్యక్తులు ఈ రోజు రాజ కీయాలలో నిలబడలేనటువంటి పరిస్థితి. ఇటీవల జరిగిన ఎన్నికలు కర్నాటకలో చూశాము. మన రాష్ట్రంలో జరిగినటువంటి స్థానిక సంస్థల ఎన్నికల్లో చూశాము. కోట్లాది రూపాయలు ఒక్క సర్పంచి ఎన్నికల్లో ఖర్చు పట్టిన సంఘటనలు మనకు ఉన్నాయి. ఈ రోజు బిసి, ఎస్.సి. కులాలు కొన్ని వర్గాల చేతుల్లో డబ్బులకు ఆశపడి వాళ్ల చేతుల్లో కీలుబొమ్మలుగా మారేటటువంటిప్రమాదం వున్నది. కాబట్టి ఎన్నికల సంస్కరణలు రావాలి. చట్ట సభలో ఖచ్చితంగా రిజర్వేషన్ను అమలు చేయాలి. అప్పుడే ఈదేశంలో సామాజికమైనటువంటి మార్పు వస్తుంది. దీనిని బట్టి ఆ రకంగా ఆలోచన చేయవలసిన అవసరం వుంది. ఈ రకమైన రిజర్వేషన్ పెట్టడం ద్వారా ఆ కులాల నుంచి పార్లమెంటుకి, శాసనసభకి, వాళ్ల కులానికి సంబధించినటువంటి వ్యక్తి వచ్చినట్లయితే వాళ్ల ఆత్మగౌరవం పెరుగుతుందని భావన వాళ్ల లోకి రావడానికి అవకాశం వుంటుంది. కాబట్టి మనందరం కూడా ఆలోచన చేయవలసిన అవసరం వుంది. స్వాతంత్ర్యం లభించి 60 సంవత్సరాలు పూర్తి అయినప్పటికి కూడా 65కోట్ల బిసి ప్రజలు సాంఘిక, ఆర్థిక, సామాజిక, రాజకీయ, జీవన మౌలిక విధానంలో ఏ రకమైన ప్రగతిలేదనే విషయాన్ని మనం గుర్తు పెట్టుకోవలసిన అవసరం వుంది.

మ.12.50

శ్రీ జి. కిషన్ రెడ్డిః కాబట్టి మనం అందరం కూడా దీని పైన బీసీలకు సాధికారత రావాలంటే, ఆలోచన చేయవలసిన అవసరం వుంది. మరొక్క ప్రధానమైన విషయం ఈ రోజు మనం గుర్తు పెట్టుకోవలిసిన అవసరం వుంది. ఈ ప్రభుత్వం వచ్చినప్పుడు నాలుగున్నర సంవత్సరాల క్రితం మొట్టమొదటి శాసన సభ సమావేశాలు జరిగినప్పుడు మేము చెప్పాం. అయ్యా, బీసీల గురించి ఆలోచన చేయండి. కాని, రిజర్వేషన్స్ ఈ రోజు తెచ్చాం. అనేకమైనటువంటి కులాలు వున్నాయి. ఒక్క రాజకీయ రిజర్వేషన్‌లతో సమస్య పరిష్కారం కాదు. నిజంగా ఆ కులాలు అభ్యున్నతి జరుగాలంటే రిజర్వేషన్‌లతో పాటు, ఆ యొక్క చేతి వృత్తుల వారు ఎవరైతే వున్నారో, బీసీ కులాల వారు ఎవరైతే వున్నారో వారి అభ్యున్నతి కోసం బడ్జెటులో స్పష్టంగా నిధులు కేటాయించవలసిన అవసరం వుంది. ఈ రోజు బలహీన వర్గాలకు సంబంధించి బడ్జెటులో మనం నిధులు ఎంత కేటాయించామో ఒకసారి ఈ ప్రభుత్వం గుండె మీద చేయి పెట్టుకొని ఆలోచన చేయవలసిందిగా నేను కోరుతున్నాను. ఈ రోజు అనేకమైనటువంటి కులాలకు ఈ ప్రభుత్వం ఇచ్చినటువంటి నివేదిక ప్రకారం, ఎంత వరకు మీరు బడ్జెటులో నిధులు కేటాయించారు? ఏ ఏ బీసీ కులాలకు మీరు ఆర్థికపరమైనటువంటి సహాయం అందచేశారు? ఆయా చేతి వృత్తుల వారిని ఏ రకంగా ఆదుకున్నారు? నాలుగున్నర సంవత్సరాలలో గాని, గత 61 సంవత్సరాలలో గాని ఏ రకంగా ఆ కులాలకు న్యాయం జరిగిందో కూడా ఆలోచన చేయవలసిన అవసరం వుంది. ఏడ్చే వాని కన్నులను తుడిస్తే లాభమా? నిజంగా ఎందుకు ఏడుస్తున్నాడు? వాని మనుసులో ఏమి

వుంది? వాని బాధ ఏమి వుంది? వానికి శ్రమ వచ్చిందా అని అలోచన చేయాలి తప్ప, నీవు ఏదో కళ్లు తుడిస్తే లాభం లేదు. ఈ బీసీ కులాలకు నిజంగా న్యాయం జరుగాలంటే వాని కడుపులో మంట ఏమిటో ప్రభుత్వం అర్థం చేసుకొని స్పంధించవలసిన అవసరం వుంది. నిజంగా బలహీన వర్గాలకు న్యాయం జరుగాలంటే ఒక పంచవర్ష ప్రణాళిక ఈ దేశంలో, ఈ రాష్ట్రంలో పూర్తిగా బలహీన వర్గాలకు అంకితం చేసి, చేతి వృత్తులకు అంకితం చేసి ఆ యొక్క వర్గాలను ఆదుకోవలసిన బాధ్యత వుంది. సామాజికమైనటువంటి, రాజకీయమైనటువంటి, ఆర్థికపరమైనటువంటి న్యాయం బీసీ వర్గాలకు జరగాలంటే నిజంగా ఆ రకమైనటువంటి దృక్పదం వుండాలి. ఒక రాజకీయ రిజర్వేషన్‌లతోటి ఎన్నికల సంస్కరణలు లేకుండా, ఆర్థిక పరమైనటువంటి సహాయం లేకుండా, ఓట్ల కోసం ఈ యొక్క రిజర్వేషన్స్ పెట్టిన మాత్రనా వారికి న్యాయం జరుగదు. కాబట్టి ఈ రాజకీయ రిజర్వేషన్స్‌తో పాటు బడ్జెటులో కూడా ఆయా వర్గాలకు జనాభా ప్రాతిపదికన కేటాయింపులు జరుగాలి. అప్పుడే బీసీ వర్గాలకు న్యాయం జరుగుతుంది. ఈ యొక్క తీర్మానానికి భారతీయ జనతా పార్టీ తరపున మద్ధతు ప్రకటిస్తున్నాం.

శ్రీ కొమిరెడ్డి రాములుః అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు ప్రవేశపెట్టిన ఈ తీర్మానాన్ని సంపూర్ణంగా బలపరుస్తున్నాను. అయితే ఈ తీర్మానం ఇంతకు ముందు 1996వ సంవత్సరంలో పార్లమెంటులో కార్యరూపం దాల్చలేదు. దయచేసి, ఇప్పుడైనా అన్ని పార్టీల నాయకులందరూ కలిసి ఏదైతే పార్లమెంట్‌లో ఇటువంటి బిల్లు రిజోల్యూషన్ తీసుకొని వచ్చే ప్రయత్నం చేయాలి. ఈ resolution ఏదైతే వుందో, అది రెకమెండేషనరి resolution లోకసభలో పాసు కావాలి. అప్పటి వరకు ఈ resolution కాపీగానే వుండిపోతుంది. కనుక ఇది ముఖ్యమంత్రి గారు ఇక్కడ వున్నటువంటి ప్రధాన పార్టీలు అన్ని కూడా డిల్లీలో పర్‌ష్యూ చేసి ఈ సారి వచ్చేందుకు ప్రయత్నం చేయాలని నేను మనవి చేస్తున్నాను. అధ్యక్షా, పార్లమెంట్‌లో ఏదైతే 545 మంది సభ్యులు వుంటే, కేవలం 96 మంది బ్యాక్‌వర్డ్ క్లాసెస్ సభ్యులు వున్న కాడ ఈ resolution వస్తుంది. ఈ బిల్లు పాసు అవుతోంది. వచ్చే ఎన్నికలలో బీసీలకు రిజర్వేషన్ సీట్లు వస్తాయని అంటే విద్యార్థులు గాని, లెక్చరర్స్ గాని, ప్రొఫెసర్స్ గాని ఎవరూ దీన్ని పెద్ద సిరియస్‌గా తీసుకోరు. ఎందుకంటే ఈ resolution అక్కడ పాసు అవుతుందని ఎవరూ అనుకోరు. కనుక ఇక్కడ వున్న ముఖ్య నేతలు దీన్ని చాలా సిరియస్‌గా తీసుకోవాలని మీ ద్వారా మనవి చేస్తున్నాను. గ్రామ పంచాయితీలలో, మండల పరిషత్తులలో ఈ యొక్క రిజర్వేషన్స్ ఏదయితే వచ్చిందో, నిజంగానే ఈ రాష్ట్రం ముఖ చిత్రం మారింది. ఈ రాష్ట్రంలో ఎవరైతే చిన్న కులాల వారు వున్నారో, గ్రామ పంచాయితీలలో సర్పంచులు, వార్డు సభ్యులు అనుకొండి. ఇట్లా జరిగింది. కాని అసెంబ్లీలో మాత్రం నేను కూడా ఒక బ్యాక్ వర్డ్ క్రిందుకు వస్తాను. కరీంనగర్ జిల్లాలో చూసినట్లైతే తెలుగు దేశం పార్టీ తరపున సాన మారుతి గారు, టిఆర్‌యస్ పార్టీ తరపున రాజేందర్ గారు, నేను తప్ప ఇంకా సభ్యులు ఎప్పుడు గెలువ లేదు. గెలిచిన వాళ్లు కూడా పెద్ద పెద్ద పదవులకు ఎప్పుడు కూడా పోలేదు. నేను ముఖ్యమంత్రి గారికి ముఖ్యంగా మిగతా నాయకులందరికి మనవి చేసేదేమిటంటే దీన్ని సిరియస్‌గా తీసుకోండి. చాడ వెంకట రెడ్డి గారు ఏదైతే చెప్పారో, all parties diligation తీసుకొని పోయి అక్కడ కన్విన్స్ చేసేందుకు, సార్, అక్కడ కన్విన్స్ చేసిన గాని ఇది వస్తోందని నేను అనుకోవడం లేదు. ఎందుకోసం అంటే 545 మంది సభ్యులలో, కేవలం 96 మంది సభ్యులు వున్నారు. 96 మంది ఎప్పుడు పర్‌స్యూ చేస్తారు? ఇది ఎప్పుడు వస్తుంది? మా గ్రామములో ఎర్ర బస్సులో ప్రయాణికులు నిండి పోయిన తర్వాత, కొత్త వాళ్లు బస్సులో ఎక్కడానికి ఇంకా సీట్లు లేవు సీట్లు లేవు అని అంటారు. ఆ విధంగా కాకుండా ఈ రిజర్వేషన్స్ వచ్చేందుకు ప్రయత్నం చేద్దాం. లేకపోతే రానప్పుడు కూడా పొలిటికల్ పార్టీలు కూడా టికెట్లు ఇచ్చేటప్పుడు వీళ్లందరికి ఎక్కువ టికెట్లు ఇచ్చి, వచ్చే అసెంబ్లీలోకి వంద మందిని వచ్చే విధంగా ప్రయత్నం

చేయాలని మీ ద్వారా మనవి చేస్తున్నాను. నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదములు తెలుపుకుంటున్నాను.

మ.1.00

SRI AKBARUDDIN OWAISI: Hon'ble Chairman Sir, right from independence till the year 1990, throughout the country, there wasn't any prominent leadership for Backward Classes except for Sri Ram Manohar Lohiya. Later, in the year 1990, Backward Class Leadership emerged in this country by the name of Sri Lalu Prasad Yadav and Mayawati. Now if we have to see the State's population also, the BC, SC, ST and minorities constitute the majority of population in the State. But if we have to see the Leadership of these BC, SC, ST and minorities, we can say it is just benami. Now, the reason for moving this Resolution is that, to empower BCs in the field of politics and a proper representation to be given to them. But again, we are all the parties come forward and supporting the Resolution. Sir, I have details of right from the year 1950 till 2004 of the political parties, who had given tickets to the BCs in the then elections when it was in the years 1950 or 1962, 1967, 1972 or even 1978. Hardly 9 to 10 persons of Backward Class community were given ticket by all the major political parties.

One more important thing which needs to be clarified over by the Hon'ble Leader of this House here is that in this Resolution, the Muslims have not been mentioned. If the answer is that the B.C. 'E' category is this Resolution also requests Muslims, then I request that it should be clearly mentioned in this Resolution. All the Backward Classes of 'A, B, C, D & E' categories would be given representation where B.C. 'E' have never been given proper representation. The state of Muslims also has been worst in B.C.

If we have to see now in the year 2004, Assembly, the total number of Muslim M.L.As. is 11 while the population is 8.91% and that the representation of the Muslims should have been 26. Now if we have to go in to details, 42 Lok Sabha Seats are there in Andhra Pradesh and only 2 Muslims have a representation. In 22 Districts of A.P., Zilla Parishad not even single Chairman is of Muslim community in the entire State. In 1096 mandals President, only 4 Muslims are there. In 1096 Zilla Parishad Members, in that, only 13 Muslims are there. Out of 14670 Mandal Parishad Members, only 251 Muslims are there. In the State of Andhra Pradesh, again 21,914 sarpanches are there. In that, only 214 are Muslims. I am bringing to your kind notice, because, Muslims need reservation. Then I give details Sir, in the year 1950 total strength of the House was 175. Then the population of Muslims was 7.75% and representation was only 11 that was 6.29%. The actual representation should have been 14. In the year 1955 and 1957 also, the total strength of the A.P. Legislative assembly was 301. In that, only 12 Muslims were there while actually, there should have been 23. In the year 1962, the total strength of this House was 300, the population of Muslims was 7.75% and thus the actual strength should have been 23, but only 8 Muslim M.L.As got elected. In the year 1967, the total strength of this House was 287, the population of Muslims was 7.55% and thus the actual strength should have been 22, but only 7 Muslim M.L.As got elected. In the year 1972, the total strength of this House was 287, the population of Muslims was 8.09% and thus the actual strength should have been 23, but only 12 Muslim M.L.As got elected. In the year 1978, the total strength of this House was 294, and thus the actual strength should have been 20, but only 8 Muslim M.L.As got elected. In the year 1983, the actual strength of the Muslim M.L.As. should have been 25, but only 8 Muslim M.L.As got elected and so also in the year 1985, the actual strength of the Muslim M.L.As. should have been 25, but only 8 Muslim M.L.As got elected. In the year 1989, the actual strength of the Muslim M.L.As. should have been 25, only 9 Muslim M.L.As. got elected with reference to the percentage of population. In the year 1994, the actual strength of the Muslim M.L.As. should have been 25, only 9 Muslim M.L.As.

got elected. In the year 1999, the actual strength of the Muslim M.L.As. should have been 26, only 10 Muslim M.L.As. got elected. In the year 2004, it is the same situation.

Sir, though I support this Resolution, again I need a clarification of what I mentioned about Muslims and amendment should be brought to the Resolution. Better mention that "Backward Classes 'A, B, C & D' and muslims come under that" also be included in the Resolution.

డా. వై.యస్.రాజశేఖర్ రెడ్డిః అధ్యక్షా, అక్బరుద్దీన్ ఓ.వై.సి గారు అడిగిన మేరకు Muslims are definitely in backward class list. దీనికి సంబంధించి రిజల్యూషన్‌లో ఏ, బి, సి, డి అని అట్లా క్లాసిఫికేషన్ చేస్తూ మెన్షన్ చేయడం అంతగా బాగుంటుందని నాకు అనిపించడం లేదు. But still, as a matter of clarification, we can definitely say that the 'reservation for backward classes includes Muslims also' The Muslims as on date are also part of Backward Classes.

SRI AKBARUDDIN OWAISI: Sir, if that is also included in this Resolution, it would be nice since we have also moved the similar resolution in the Parliament.

DR Y.S. RAJASEKHAR REDDY: So, I will make another small amendment to it. "This House unanimously recommends to the Government of India for providing 33 1/3 % reservation for Backward Classes including Muslims in the Constituencies of the A.P. Legislative Assembly and Lok Sabha and to make necessary amendments to the Constitution of India." Is it O.K., Akbar?

SRI AKBARUDDIN OWAISI: Thank you Sir.

శ్రీ జంగా కృష్ణమూర్తి(గురజాల)ః అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రివర్యులు చట్ట సభల్లో వెనుకబడిన తరగతులకు ప్రవేశపెట్టిన రిజర్వేషన్ల ప్రతిపాదనను బలపరుస్తూ వారిని అభినందిస్తున్నాను. భారతదేశం విభిన్న సంస్కృతులు, వివిధ మతాలు, వివిధ జాతులు కలిసినటువంటి అతి పెద్ద దేశం. అంతేకాకుండా అనేకమైనటువంటి సామాజిక అనుకూలతలు గల దేశం భారతదేశం. అత్యధిక జనాభా గల బడుగు, బలహీన వర్గాలకు సంబంధించిన వారికందరికీ సామాజికంగా, ఆర్థికంగా, సాంఘికంగా సమానమైనటువంటి న్యాయం జరిగినప్పుడు మాత్రమే భారతదేశం యొక్క స్వతంత్ర్య బలానికి సార్థకత ఉంటుంది. అయితే అధ్యక్షా, ఈ రోజున ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి డా.వై.యస్.రాజశేఖర్ రెడ్డి గారు ప్రవేశపెట్టిన తీర్మానానికి ఒక చిత్తశుద్ధి ఉంది. ఈ విషయం ఎందుకు చెబుతున్నానంటే, ఈ రాష్ట్రంలో దాదాపుగా నాలుగు సంవత్సరాల నాలుగు నెలల కాలం పాటు చూసినట్లయితే బడుగు, బలహీన వర్గాలకు సంబంధించి అనేక సంక్షేమ కార్యక్రమాలను ఈ రాష్ట్రంలో ప్రవేశపెట్టడం జరిగిందని మనవి చేస్తు న్నాను. ఈ రోజున ఎస్సీ, ఎస్టీ వర్గాలకు సంబంధించినటువంటి అన్ని సదుపాయాలను బిసి వర్గాలకు కల్పించడం జరిగింది. విద్యాపరంగా చూసినట్లయితే ఎస్సీ, ఎస్టీ వర్గాలకు కల్పించబడిన విద్యాపరమైన అవకాశాలు మొత్తం కూడా బి.సి వర్గాలకు కల్పించారని మనవి చేస్తున్నాను. అంతేకాకుండా ఒక చారిత్రాత్మక నిర్ణయం కూడా ఈ రాష్ట్రంలో తీసుకోవడం జరిగింది. దాదాపుగా రాష్ట్రంలోని అన్ని నియోజక వర్గాలలో బాలికలకు సంబంధించిన బి.సి హాస్టళ్లలో వసతి సౌకర్యం కూడా రాష్ట్ర ముఖ్యమంత్రి, డా.వై.యస్.రాజశేఖర్ రెడ్డి గారు కల్పించారని సభాముఖంగా మనవి చేస్తున్నాను. ఎందుకంటే ఈ రోజున చట్ట సభలకు సంబంధించే కాకుండా స్థానిక సంస్థల్లో కూడా రిజర్వేషన్స్ కల్పిస్తూ ఆ రోజున కాంగ్రెస్ పార్టీ హయాంలో అప్పటి ప్రధాని కీ.శే. రాజీవ్ గాంధీగారు ప్రవేశపెట్టిన విషయం మనవి చేస్తున్నాను. అంతేకాదు, ఈ తీర్మానం చిత్తశుద్ధితో ప్రవేశపెట్టిన తీర్మానం. ఈ విషయం ఎందుకు మనవి చేస్తున్నానంటే, డా.వై.యస్.రాజశేఖరరెడ్డి గారు ఏ మాట అంటే ఆ మాట మీద నిలబడే వ్యక్తి. ఏదైనా వాగ్దానం చేస్తే దానిని

తు.చ తప్పకుండా నిలుపుకునే వ్యక్తి డా.వై.యస్.రాజశేఖరరెడ్డి గారు. వారు ఈ రోజు ఈ రాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాల ప్రజల హృదయాల్లో ఉండిపోయారు. కనుక ఈ రోజున ప్రవేశపెట్టిన తీర్మానం కూడా చిత్తశుద్ధితో ప్రవేశపెట్టబడింది. తప్పకుండా కాంగ్రెస్ పార్టీ హయాంలోనే చట్ట సభల్లో కూడా బి.సి వర్గాలకు రిజర్వేషన్స్ వస్తాయనే నమ్మకం మాకు ఉందని చెపుతూ ఈ తీర్మానాన్ని నేను మనస్ఫూర్తిగా బలపరుస్తున్నాను.
ము.1.10

శ్రీ ఎల్. రాజారావు(పాడేరు) : అధ్యక్షా, దేశ జనాభాలో సగ భాగం ఉన్నటువంటి వెనుకబడిన తరగతులకు చట్ట సభల్లో 33 1/3 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ ముఖ్యమంత్రిగారు తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. అరవై ఏళ్ల స్వతంత్ర భారత దేశ చరిత్రలో శాసనసభల్లో కాని, పార్లమెంటులో కాని వారి జనాభా సంఖ్యకు అనుగుణంగా బి.సి.లకు సీట్లు ఇచ్చి, వారు అడుగు పెట్టే అవకాశం ఇప్పటి వరకు లభించకపోవడం బాధాకరం. ఈ పరిస్థితుల్లో ఇప్పటికైనా ఈ ప్రభుత్వం వారి జనాభాను దృష్టిలో పెట్టుకుని రిజర్వేషన్ కల్పిస్తూ సభలో ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బి.ఎస్.పి. తరఫున సంపూర్ణంగా బలపరుస్తున్నాను. అదే విధంగా ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టిన గౌ.ముఖ్యమంత్రిగారిని నేను అభినందిస్తున్నాను.

అధ్యక్షా, అదే విధంగా రాష్ట్రంలో కాపులు కూడా అధిక సంఖ్యలో ఉన్నారు. రాష్ట్రంలో కొన్ని చోట్ల వాళ్లు బి.సి.లుగా ఉంటే, మరి కొన్ని ప్రాంతాల్లో ఓ.సి.లుగా ఉన్నారు. కాబట్టి అందర్నీ బి.సి.లుగా గుర్తిస్తూ ఈ సభలో మరొక తీర్మానం చేస్తే బాగుంటుందని నేను అభిప్రాయపడుతున్నాను. అదే విధంగా అధ్యక్షా, బి.సి. జాబితాలో కొండ కుమ్మర్లు అనే కులానికి చెందిన వారు కూడా ఉన్నారు. మా విశాఖపట్టణం జిల్లాలో 11 మండలాల్లో వీరు అధికంగా ఉంటారు. ముఖ్యంగా పాడేరు నియోజకవర్గంలో ఎక్కువ మంది ఉన్నారు. స్థానికంగా వారిని ట్రైబల్స్‌గా గుర్తిస్తున్నప్పటికీ, ప్రభుత్వం మాత్రం అధికారికంగా వాళ్లను బి.సి.లుగానే గుర్తిస్తోంది. ఇందిరాగాంధీ ఈ దేశ ప్రధాన మంత్రిగా ఉన్నప్పుడు ఆ ప్రాంతానికి వచ్చిన సందర్భంగా కొండ కుమ్మర్లు చేసే థింసా నృత్యంలో ఆమె కూడా పాల్గొని, వారిని ఎస్టీలుగా గుర్తిస్తామని హామి ఇచ్చారు. అదే విధంగా తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కూడా వారిని ఎస్టీలుగా పరిగణిస్తామని హామీ ఇచ్చారు. ఆ ప్రాంతానికి ప్రధానమంత్రులు కాని, ముఖ్యమంత్రులు కాని ఏ ముఖ్య వ్యక్తులు వచ్చిన వారితో కలిసి థింసా నృత్యం చేస్తారు. ఇప్పుడూ ఎటూ ఆల్ పార్టీస్ డెలిగేషన్ తీసుకుని వెళ్లి మాట్లాడుతారు కాబట్టి కాపుల్ని బి.సి.లుగా గుర్తిస్తూ, బి.సి. జాబితాలో ఉన్న కొండ కుమ్మర్లను బి.సి. జాబితా నుండి తొలగించి ఎస్.టి.లుగా గుర్తించే విధంగా ఇక్కడ తీర్మానాలు ఆమోదించి, కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకుని వెళ్లి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నాను.

ప్రభుత్వం ప్రస్తుతం ఈ తీర్మానాన్ని ఏ విధంగా అయితే ఉత్సాహంతో, ఎంతో మంచి ఆలోచనతో, సదుద్దేశ్యంతో ప్రవేశపెట్టిందో అంతే ఉత్సాహంతో, చిత్తశుద్ధితో అది అమలు జరిగే విధంగా ప్రయత్నం చేయవలసిన అవసరం ఉంది. కాబట్టి రాబోయే పార్లమెంటు,అసెంబ్లీ ఎన్నికల్లో ఈ రిజర్వేషన్‌ను ఖచ్చితంగా పాటించి, బి.సి.లు అధిక సంఖ్యలో ఈ చట్ట సభల్లో అడుగు పెట్టే విధంగా కృషి చేయాలని కోరుతూ, నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.

శ్రీ కె. అచ్చన్నాయుడు (హరిశ్చంద్రాపురం) : అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు చట్ట సభల్లో అంటే శాసనసభలో, పార్లమెంటులో, ముందు శాసనసభ అన్నారు, మేము ఒక ప్రతిపాదన చేసిన తర్వాత, పార్లమెంట్ అనే పదాన్ని కూడా ఇన్‌క్లూడ్ చేసి ఈ రోజు 33 1/3 శాతం బి.సి.లకు రిజర్వేషన్ కల్పిస్తూ ప్రవేశపెట్టిన తీర్మానాన్ని తెలుగుదేశం పార్టీ తరఫున సంపూర్ణంగా బలపరుస్తున్నాను.

నేను ముఖ్యమంత్రిగారిని, ఈ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వారికి చిత్తశుద్ధి ఎంతవరకు ఉందని నేను ప్రశ్నిస్తున్నాను. మీరు రాష్ట్రంలో గాని, కేంద్రంలో గాని అధికారంలోకి వచ్చి నాలుగున్నర సంవత్సరాలైంది. మీకు బలహీన వర్గాలపైన చిత్తశుద్ధి ఉంటే ఇప్పుడు ఇంత ఆదరాబాదరాగా పెట్టేవారు కాదు. 1996 లోనే చంద్రబాబునాయుడుగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు బి.సి.లకు రిజర్వేషన్ కావాలని చెప్పి ఆ రోజున తీర్మానం చేసిన సంగతి మీ అందరికీ తెలుసు. మీరు నాలుగున్నర సంవత్సరాల కిందటే ఈ తీర్మానం చేసి ఉంటే ఎవరైనా కొంత వరకు మిమ్మల్ని నమ్మేవారు. కాని ఈనాడు ఈ తీర్మానం ఎందుకు పెట్టారంటే మా ఘనత అని చెప్పుకోవడం కోసమే. కాని ఆ ఘనత గురించి చెప్పుకునే హక్కు మాకు మాత్రమే ఉంది. అసలు మా పార్టీ పుట్టిందే బలహీనవర్గాల కోసం. మీరు ఆదరాబాదరాగా తీసుకుని వచ్చారు. జరుగుతుందో లేదో తెలియదు. జరిగితే దేవుడికి దణ్ణం. అసలు ఇప్పుడు ఈ తీర్మానం ఎందుకు పెట్టారంటే, తెలుగుదేశం పార్టీ రిజర్వేషన్ శాతంతో సంబంధం లేకుండా, ఆంధ్ర ప్రదేశ్ శాసనసభకు జరిగే రాబోయే ఎన్నికల్లో 100 సీట్లు ఇస్తామని ధైర్యంగా ప్రకటించడమే. ఆ విధంగా ధైర్యంగా చెప్పిన పార్టీ తెలుగుదేశం పార్టీయే. ఈ తీర్మానం మీద ఇందాక పి.సి.సి. అధ్యక్షులు, గౌ.శాసనసభ్యులు డి. శ్రీనివాస్‌గారు మాట్లాడినపుడు నేను ఆశించాను మేము కూడా 100 సీట్లు ఇస్తామని చెపుతారామోనని. కాని ఏవో కాకమ్మ కథలు మాత్రం చెప్పి కూర్చొన్నారు. మీరు అధికారంలోకి వచ్చి నాలుగున్నర సంవత్సరాలైంది. మరో ఆరు నెలల్లో ఎన్నికలు జరగబోతున్నాయి. ఆరు మాసాల తర్వాత మీరు అధికారంలో ఉండరు. ఈ నాలుగున్నర సంవత్సరాలు మీరు మౌనంగా ఉండి, ఇప్పుడు ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టడం బట్టే తెలుస్తోంది మీకు బలహీన వర్గాల పట్ల ఉన్న ప్రేమ. బలహీనవర్గాల మీద ఏ మాత్రం మీకు చిత్తశుద్ధి ఉన్నా, రాబోయే ఎన్నికల్లో బి.సి.లకు 100 సీట్లు ఇస్తామని ధైర్యంగా చెప్పండి. మీకు ఏ మాత్రం ధైర్యం ఉన్నా, ముఖ్యమంత్రిగారు, ఆ వెనక సీట్లో ఉన్నా పి.సి.సి. అధ్యక్షులు మీరిద్దరూ మాట్లాడుకుని చెప్పండి ధైర్యంగా వంద సీట్లు ఇస్తామని. అలా చెప్పకుండా, కేవలం తీర్మానం ఆమోదించినంత మాత్రాన బలహీనవర్గాలకు ఏమీ న్యాయం జరగదు.

(ఈ దశలో మైక్ కట్ చేయబడింది)

ఛైర్మన్ : కూర్చోండి అచ్చన్నాయుడుగారు. సారయ్యగారు మాట్లాడండి.....

డా.ఎన్. జనార్ధన రెడ్డి : రెండు నిమిషాలు ఇవ్వండి సార్, కన్‌క్లూడ్ చేస్తాడు.

ఛైర్మన్ : చెప్పిందే చెపుతున్నారు. అంతా రిపిటీషన్. ఒక నిమిషంలో పూర్తి చేయండి.

శ్రీ కె. అచ్చన్నాయుడు : మాట్లాడటానికే అవకాశం ఇవ్వట్లేదు, ఇక సీట్ల ఎట్లా ఇస్తారు సార్?

(సభలో నవ్వులు )

నేను అనేది ఏమిటంటే, బలహీనవర్గాల్ని మీరు ఇప్పటికే మోసం చేశారు. మళ్లీ మీరు మోసం చేయవద్దు. బలహీనవర్గాలకు న్యాయం చేసేందుకు మేము ముందుకు వచ్చాము. మీదొక రాజకీయ పార్టీ మీరు కూడా ముందుకు రండి. ఇటువంటి తీర్మానాలు చేసినంత మాత్రాన బలహీనవర్గాలు నమ్మే పరిస్థితి లేదు. ఈ రాష్ట్రంలో ఎవరికైనా రిజర్వేషన్ కల్పించబడింది అంటే, అది ఒక్క తెలుగుదేశం పార్టీ ఘనతే అని మేము గొప్పగా చెప్పుకుంటున్నాము. మహిళలకు 9 శాతం ఇచ్చాము, స్థానిక సంస్థల్లో 20 శాతం బలహీనవర్గాలకు ఇవ్వడం వల్ల రాష్ట్రంలో బలహీన వర్గాల్లో రాజకీయ చైతన్యం వచ్చింది కాబట్టే ఈ రోజు బలహీనవర్గాలకు 100 సీట్లు ఇవ్వడానికి మేము నిర్ణయం తీసుకున్నాము. కాబట్టి మీకేమైనా చిత్తశుద్ధి ఉంటే, ముఖ్యమంత్రిగారు సభలోకి వచ్చి బి.సి.లకు 100 సీట్లు ఇస్తామని ప్రకటిస్తేనే దానికి సార్థకత వస్తుంది తప్ప తీర్మానం వల్ల ఉపయోగం ఉండదని మనవి చేస్తున్నాను.

శ్రీ బొత్సా సత్యనారాయణ : అధ్యక్షా, చట్ట సభల్లో బి.సి.లకు 33 1/3 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని చెప్పి గౌ.ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలహీనవర్గాలకు చెందిన ప్రతినిధిగా నేను సంపూర్ణ మద్ధతు తెలుపుతున్నాను. చాలా మంది సభ్యులు మాట్లాడుతూ చాలా విషయాలు చెప్పారు. ప్రధాన ప్రతిపక్షమైన తెలుగుదేశం పార్టీకి చెందిన సభ్యులు మాట్లాడుతూ రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బి.సి.లకు 100 సీట్లు ఇస్తామని ఇంతకు ముందే మేము ప్రకటించామని చెప్పడం జరిగింది.

మ.1.20

చాలా సంతోషం వారి మాటలకు. అయితే మాటలలో తప్ప చేతలలో కనిపించవనే విషయాన్ని తమరి ద్వారా సభ దృష్టికి తీసుకువస్తున్నాను. నిన్న కాక మొన్న ఎన్నికలు జరిగాయి. తెలంగాణా ప్రాంతంలో ఒక ప్రత్యేకమైన పరిస్థితులలో ఎన్నికలు జరిగితే ఆ ఎన్నికలలో మా సోదరులు యాదవ్ గారికి ఒక్కరికే సీటు ఇచ్చారు తప్ప మిగిలిన వారిలో ఏ వర్గాల వారికి ఇచ్చారో ప్రజలందరికీ తెలుసు. ఇప్పుడు 100 సీట్లు ఇస్తామని అంటున్నారు.

( తెలుగుదేశం సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

ఎందుకంటే ఈవాళ వారు చెబుతున్నారు. తెలుగుదేశం పార్టీ పరిస్థితి మన రాష్ట్రంలో ఏమిటంటే, అది ఒక దివాళా తీసిన పార్టీ. ఎవరూ దానికి కనీసం అప్లికేషన్ పెట్టే పరిస్థితి కూడా లేదు. ప్రజా పార్టీ అని ఒక పార్టీ పెట్టారు మన కె.ఎ.పాల్ గారు. వారు 200 సీట్లు ఇస్తామని అంటున్నారు. కాని దరఖాస్తులు పెట్టుకునే వారుంటే ఇవ్వవచ్చు. అసలు దరఖాస్తులు పెట్టుకునే వారే లేరు.

మనం సందర్భానుసారంగా మాట్లాడితే బాగుంటుంది తప్ప జరిగిన కార్యక్రమాల గురించి వారు మాట్లాడుతున్నారు. మొన్న రాజ్య సభ ఎన్నికలు జరిగాయి. వారి పార్టీలో ఎంతో మంది నాయకులు వున్నారు. ఒకే ఒక సీటు వారికి వస్తే అది ఎవరికిచ్చారో అందరికీ తెలుసు. ఆ సీటును ఎందుకు బలహీన వర్గాల వారికి ఇవ్వలేదని నేను అడుగుతున్నాను. మీరు మీ పార్టీకి ఒక బలహీన వర్గాలకు చెందిన నాయకుడిని అధ్యక్షుడిగా చేయగలరా అని అడుగుతున్నాను.

( తెలుగుదేశం సభ్యుల నుంచి అంతరాయం )

కాబట్టి సందర్భానుసారంగా ఇక్కడ ఏ చర్చ జరుగుతోందో, దానికి అనుగుణంగా మాట్లాడాలి తప్ప మీరేమి చేసారని ఛాలెంజ్ చేస్తే అది పద్ధతి కాదు. మీరు ఏమి చేస్తేఅక్కడున్నారో, మేము ఏమి చేస్తే ఇక్కడున్నామో అందరికీ తెలుసు. గౌరవ ముఖ్యమంత్రి గారి నాయకత్వంలో మేము ఎన్నో మంచి కార్యక్రమాలను చేసాము. ఎప్పుడూ లేని విధంగా బిసిలకు స్కాలర్‌షిప్‌లను ఈ రాష్ట్రంలో ఇవ్వడం జరిగింది. ఇది మా ప్రభుత్వం చేసిందని గర్వంగా చెప్పుకోగలిగేలా చేసాము.

బిసి సంక్షేమం కోసం ఇంతకు ముందు మీ హయాంలో బడ్జెట్‌లో చేసిన కేటాయింపులను చూసుకుంటే, అర కొర నిధులను కేటాయించిన పరిస్థితులు వున్నాయి. ఈనాడు ఈ ప్రభుత్వం బిసి విద్యార్థులకు ఎక్కువగా స్కాలర్‌షిప్‌లను ఇచ్చి ప్రతి బిసి విద్యార్థి చదువుకునే పరిస్థితిని ఈ ప్రభుత్వం కల్పించింది. భారతదేశంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మిగిలిన రాష్ట్రాలకు మార్గదర్శకంగా తయారైంది.

( మైక్ కట్ చేయబడింది )

శ్రీ బస్వరాజు సారయ్య(వరంగల్) : అధ్యక్షా గౌరవ ముఖ్యమంత్రి గారు ఈ రాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాల వారిలో శాసన సభలో ఎప్పుడూ అడుగు పెట్టని వారికందరికీ రాజ్యాంగపరమైన, చట్టపరమైన హక్కు కల్పించే విధంగా ఈనాడు ఈ తీర్మానం పెట్టినందుకు మా సంతోషాన్ని తెలియజేస్తూ, ఈ రాష్ట్రంలో వున్న అన్ని వెనుకబడిన కులాల ప్రజల తరపున ముఖ్యమంత్రి గారికి మా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

నేను రజక కులానికి చెందిన వ్యక్తిని. దక్షిణ భారత దేశంలో ఆ కులానికి చెందిన ఏకైక శాసన సభ్యుడిననే విషయాన్ని సభ దృష్టికి తీసుకువస్తున్నాను. అంతే కాక నేను జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిని. దక్షిణ భారత దేశంలో ఏ రాజకీయ పార్టీ కూడ రజకులకు రాజకీయాలలో అవకాశం కల్పించలేదు. అటువంటి అవకాశం కల్పించిన ఘనత కేవలం కాంగ్రెస్ పార్టీకే దక్కింది. గతంలో కాసు బ్రహ్మానందరెడ్డి గారు ముఖ్యమంత్రిగా వున్నపుడు బడుగు బలహీన వర్గాలకు ఉద్యోగ రీత్యా, విద్యారీత్యా, అవకాశం కల్పించిన ఘనత కూడా కాంగ్రెస్ పార్టీ వారికే దక్కింది. వెనుకబడిన కులాలలో వున్న 95 కులాలలలో 90 కులాల వారికి ఈ సభలో ప్రవేశించే అవకాశం దొరకని పరిస్థితి వుంది. అటువంటి వారికందరికీ ఈ సభలో ప్రవేశించడానికి అవకాశం కల్పించాలనే ఉద్దేశ్యంతో ఈ ప్రభుత్వం ఈ విధమైన తీర్మానాన్ని పెట్టి నాంది పలికింది. గతంలో తెలుగుదేశం ప్రభుత్వం తీర్మానం చేసిందని చెప్పారు. మరి ఎందుకు రిజర్వేషన్లను కల్పించలేదని అడుగుతున్నాను. అభ్యర్థులకు ఆ ప్రకారంగా టికెట్లను ఎందుకు ఇవ్వలేదని అడుగుతున్నాను.

కేవలం మాటలు కాక చేతలలో చేసి చూపించే ప్రభుత్వం వైెస్ రాజశేఖర రెడ్డి గారి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వమని, బిసిలకు అందరికీ తమకు న్యాయం జరుగుతుందనే నమ్మకం ఈ ప్రభుత్వం మీద వున్నదని కూడా తెలియజేస్తున్నాను. మరి తెలుగుదేశం ప్రభుత్వం విషయానికి వస్తే వారి పార్టీ ఉపనాయకుడు దేవేందర్ గౌడ్ గారు పార్టీని వదిలిపెట్టి బయటకు వెళ్లిపోయిన పరిస్థితిని కల్పించిన విషయాన్ని కూడా మరచిపోరాదని సభ దృష్టికి తీసుకువస్తున్నాను.

( మైక్ కట్ చేయబడింది )

శ్రీ టి. శ్రీనివాస్ యాదవ్(సికింద్రాబాదు) ః అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని మేము బలపరుస్తున్నామని మేము ముందరే చెప్పడం జరిగింది. ఈ రోజు ఒక ప్రధానమైన సమస్య, ఈ రాష్ట్రంలో 52 శాతం వెనుకబడిన తరగతులకు చెందిన వారికి సంబంధించిన ప్రధానమైన సమస్యను గురించి ముఖ్యమంత్రి గారు తీర్మానం పెడితే, హౌజ్‌లో అసలు సీరియస్‌నెస్ లేనే లేదు. ముఖ్యమంత్రి గారు తీర్మానం పెట్టి బయటకు వెళ్లిపోయారు. పిసిసి అధ్యక్షుల వారు మాట్లాడారు, బయటకు వెళ్లిపోయారు. 8 మంది మంత్రులు మాత్రమే ఇక్కడ వున్నారు, కావాలంటే కౌంట్ చేసుకోండి. 40 మంది శాసన సభ్యులు మాత్రమే వున్నారు.

మా బిసిలకు సంబంధించిన అంశంపై వారికున్న సీరియస్‌నెస్ ఎంతో చూడండి. మంత్రి సత్యనారాయణ గారు ఎదురుదాడి చేస్తున్నారు. ఒక ప్రధానమైన తీర్మానాన్ని అసెంబ్లీలో ప్రవేశపెట్టినపుడు వినడానికి ఓపిక వుండాలి. సభ్యులు ఏమి చెబుతున్నారో ఆ విషయాలను విని వాటి గురించి మాట్లాడాల్సిన అవసరం వుంటుంది. మీరు రాజ్య సభకు ఎంతమందికి ఇచ్చారు, మీరు మొన్న జరిగిన ఎన్నికలలో బిసిలకు ఎన్ని సీట్లు ఇచ్చారని కాదు. దయచేసి ఒకసారి ఆ లిస్ట్‌ను చదివి వినిపించమంటారా ? ఈ రాష్ట్ర క్యాబినెట్‌లో కాని, అసెంబ్లీలో కాని, అసెంబ్లీ కమిటీలలో కాని, ముఖ్యమంత్రి గారి కార్యాలయంలో కాని, ఆర్‌టిసి జోనల్ చైర్మన్స్ కాని, అదే విధంగా నామినేటెడ్ పదవులు కాని, ..........

చైర్మన్ ః వద్దులెండి.

శ్రీ టి. శ్రీనివాస్ యాదవ్ ః కనీసం ముఖ్యమంత్రి గారికి మా మీద ఎంత సానుభూతి వుందనే విషయంపై ఈ రోజు ప్రధానంగా ఒక్క లైన్ మాత్రమే చదివి వినిపిస్తాను. దయచేసి అందరూ ఆలకించాలని సభ్యులందరినీ కోరుతున్నాను. నామినేటెడ్ పదవులకు సంబంధించి మర్రి శశిధర్ రెడ్డి, బి.కరుణాకర రెడ్డి, ఇట్లా మొత్తం 18 మందిలో 14 మంది ఆ వర్గానికి చెందిన వారున్నారు.

కాబట్టి ఈ రోజు భారతదేశ రాజకీయాలలో ఇది ప్రధానమైన తీర్మానం, మా వెనుకబడిన తరగతుల వారికి సంబంధించింది. కాబట్టి 4 మాటలు మాట్లాడనీయండి. భారత దేశ చరిత్రలో దివంగత నేత ఎన్‌టి రామారావు గారు వచ్చిన తరువాతనే మాకు ఇక్కడకు వచ్చి మాట్లాడడానికి అవకాశం వచ్చింది. ఈ రోజు ఈ రాష్ట్రంలో వున్న ఏ పార్టీలో వారున్నప్పటికీ కాని, అది ఎన్‌టి రామారావు గారు పెట్టిన భిక్ష అని నేను తెలియజేస్తున్నాను.

**మ. 1.30**

చైర్మన్ః శ్రీనివాస్ యాదవ్ గారూ, కంక్లూడ్ చేయండి........... ఓన్లీ కంక్లూడింగ్ స్పీచ్ ప్లీజ్.........

శ్రీ టి శ్రీనివాస్ యాదవ్-ఈరోజు నేను గౌరవ ముఖ్యమంత్రి గారిని, కేబినెట్ సభ్యులను కోరేదేమంటే ఇక్కడున్న ఆల్ పార్టీస్ కానివ్వండి, మీ పార్టీకానివ్వండి అందరం కలిసి డిల్లీకి వెళదాము. అందుకు మేము సిద్ధంగా వున్నాము. మేం అన్ని విధాలుగా సహకరించడానికి సిద్ధంగా వున్నాము. మీరు ఏదో రాజకీయ లబ్ధి కోసం ఇది ప్రవేశపెట్టారు. రేపు జరిగే ఎలక్షన్లలో దీనిని ఇంప్లిమెంట్ చేయడానికి మీకు ధైర్యముందా?

రెండోది, మీరు ఈ రోజు చేస్తున్నారు. మేం వరంగల్‌లో జరిగిన బీసీల సభలో మా అధ్యక్షుల వారు బీసీలకు వంద సీట్లు ఇస్తామని చెప్పారు. మంత్రి గారు కార్పోరేషన్స్ మొదలైన వాటి గురించి, ఆర్థికపరమైన అనేక విషయాలు చెబుతున్నారు. కాని ఒకసారి బడ్జెట్ కేటాయింపులు చూసుకోమని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఈ రోజు మంత్రి గారు చెప్పారు. అదేవిధంగా ముఖ్యమంత్రి గారు కూడా ఇప్పుడు వచ్చారు. కాబట్టి చివరిగావారిని నేను రిక్వెస్ట్ చేసేదేమంటే ముఖ్యమంత్రి గారూ మీకు ఢిల్లీలో చాలా ఇన్‌ఫ్లుయన్స్ వుంది. కేంద్రంలో మీ యుపిఎ ప్రభుత్వం ముంది. మన రాష్ట్రానికి సంబంధించి ఏడుగురు మంత్రులుంటే అందులో ఒక్కరు కూడా బీసీలు లేరు. అందువల్ల మీరు ఇన్‌ఫ్లుయన్స్ చేసి కనీసం ఇద్దరినైనా బీసీలను కేంద్రంలో మంత్రులుగా నియమించడానికి చర్యలు తీసుకోమని రిక్వెస్ట్ చేస్తున్నాను. మీరు ఏదో రాజకీయాల కోసం కాలయాపన చేయడం కాదు. మేము 1996వ సంవత్సరంలోనే ప్రవేశపెట్టడం జరిగింది. మేమంతా మీతో ఢిల్లీకి రావడానికి సిద్ధంగా వున్నాము. అందువల్ల రేపు జరగబోయే ఎలక్షన్లలో దీనిని ఇంప్లిమెంట్ చేయాలని ఈ సందర్భంగా గౌరవ ముఖ్యమంత్రి గారిని మీ ద్వారా రిక్వెస్ట్ చేస్తున్నాను.

శ్రీ పీతాని సత్యనారాయణ(పెనుగొండ): అధ్యక్షా, ఈ రోజు ముఖ్యమంత్రి గారు ప్రవేశపెట్టిన చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్స్‌కు సంబంధించిన అంశాన్ని నేను పూర్తిగా సమర్థిస్తున్నాను. సుమారు 50 శాతానికి పైగా వున్న బీసీ వర్గాలకు స్థానిక సంస్థల వరకే రిజర్వేషన్స్ వుండేవి. ఈ రోజు వాటిని చట్టసభలకు కూడా వర్తింపచేయాలన్న కేబినెట్ నిర్ణయం హర్షించదగ్గ విషయం. కేబినెట్ నిర్ణయ మేరకు బీసీ వర్గాలకు చట్ట సభల్లో రిజర్వేషన్స్ ప్రవేశపెట్టడం కొరకు ఈరోజుఒక తీర్మానం గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రవేశ పెట్టడాన్ని ఎంతో హర్షించవలసిన విషయగా నేను భావిస్తున్నాను. ప్రధానంగా బీసీవర్గాలలో వున్న 93 కులాలలో ఏవో ఐదారు కులాల వారు మాత్రమే ఈ శాసనసభలో అడుగు పెట్టినప్పటికీ వారిలో ఇంకా చాలా కులాల వారు అడుగు పెట్టని పరిస్థితి వుందన్నవిషయం ఇక్కడున్నచాలా మంది శాసనసభ్యులకు తెలుసు. ఆ విషయం ఇక్కడున్న రాజకీయ పార్టీల వారందరికీ తెలిసినప్పటికీ వారికి సీట్లు ఇవ్వలేని పరిస్థితి వుంది. అందుకు ప్రధాన కారణం వారికి ఆర్థిక స్తోమత లేకపోవడమే. అలాంటి వారి ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని వారు కూడా చట్ట సభల్లో ప్రవేశించాలన్న మంచి భావనతో కాంగ్రెస్‌పార్టీ నుంచి ఈ ఆలోచన చేసిన గౌరవ ముఖ్యమంత్రి గారిని, కాంగ్రెస్ పార్టీని నేను అభినందిస్తున్నాను.

1996లోనే మా పార్టీ చేసిందని, ఈ నాలుగున్నర సంవత్సరాల తరువాత ఇప్పుడు మీకు గుర్తుకొచ్చిందా అని గౌరవ సభ్యులు అచ్చెన్నాయుడు గారన్నారు. అప్పట్లో చంద్రబాబు నాయుడు గారు కేంద్రంలో చక్రం తిప్పారు. మరి అప్పుడు వారు కేంద్రంలో ఈచట్టం చట్టం తీసుకొచ్చే విషయంలో ఎందుకు చిత్తశుద్ధి ప్రదర్శించలేదని నేను అడుగుతున్నాను. మా గౌరవ ముఖ్యమంత్రి డాక్టర్‌వై.ఎస్.రాజశేఖరరెడ్డి గారి ఆలోచన మేరకు కేబినెట్ లో 33 శాతం బీసీలకు కేబినెట్ మంత్రులుగా ఇచ్చిన ఘనత మా కాంగ్రెస్ పార్టీదేనని నేను ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. రాబోయే ఎన్నికలలో బీసీలకు వంద సీట్లు మీరు ఇస్తామంటున్నారు. తప్పకుండా ఇవ్వండి. ఆ విధంగా ఇచ్చి మీరు కూడా కాంగ్రెస్‌పార్టీకి ధీటుగా నిలబడమని కోరుతున్నాను. బీసీ విద్యార్థులకు కూడా at par with SC/ST ఎస్సీ, ఎస్టీ విద్యార్థులతో సమానంగా స్కాలర్‌షిప్పుల చెల్లింపు విషయంలో కాని, ట్యూషన్ ఫీజు రీయింబర్స్‌మెంట్ విషయంలో కాని ముఖ్యమంత్రి గారు ఈ సభలో ప్రకటించినప్పుడు ఆ కార్యక్రమాన్ని అప్పుడు బలపరచిన రాజకీయ పక్షాల వారందరికీ ధన్యవాదాలు తెలుపుతున్నాను. అదే విధమైన పద్ధతుల్లో ఇప్పుడు ఈ విషయం పై కూడా అన్నిపక్షాల వారు బలపరచి దీనిని ఆచరణలోకి తీసుకువచ్చేందుకు సహకరించాలని మనవి చేస్తున్నాను. తెలుగుదేశం పార్టీ వారు

ప్రత్యేకంగా గుర్తించవలసిన విషయం ఒకటుంది. చంద్రబాబు నాయుడు గారి పక్కన మొన్నటి వరకు కూర్చున్న దేవేందర్ గౌడ్ వంటి బీసీ నాయకుడిని పొగపెట్టి బైటికి పోయేంతవరకు నిద్రపోని మీరా బీసీల గురించి మాట్లాడేది? ఒక బీసీ నాయకుడిని బైటికి పంపించిన మీకు, మీ పార్టీకి బీసీల గురించి మాట్లాడే అర్హత ఎక్కడిదని నేను ఈసందర్భంగా అడుగుతున్నాను. ఈ నాడు చట్ట సభల్లో కూడా బీసీ వర్గాల వారికి రిజర్వేషన్లు కల్పించడానికి వీలుగా తీర్మానం ప్రవేశపెట్టడానికి ముఖ్య కారకులైన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు ప్రభుత్వ రథసారధి డాక్టర్‌వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారిని ప్రత్యేకంగా అభినందిస్తున్నాను.

శ్రీ ఎన్.రఘువీరా రెడ్డిః అధ్యక్షా, ఈ దేశంలోఅసమానతలు ఇంకా తొలగలేదు. ఈ అసమానతలు తొలగడానికి గత 60 సంవత్సరాలుగా అనేకమైన ప్రయత్నాలు జరిగాయి. ఎంతవరకైతే అసమానతలు తొలగవో అంతవరకు ఈ ప్రజాస్వామ్యానికి లేక బ్రిటీష్ వారిని ఈదేశం నుండి బైటికి పంపించడానికి మనం చేసిన కృషికి అర్థముండదు. ఈ విషయాన్ని మనందరం అంగీకరించకతప్పదు. అందులోభాగమైన రా జ్యాంగం ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు, ఆ తరువాత బ్యాక్‌వర్డ్ క్లాసెస్‌కు సంబంధించి కాన్‌స్టిట్యూషనల్ ఆబ్లిగేషన్స్ కేకపోయినా భారతదేశంలోనే తొలిసారిగా మన రాష్ట్రంలో విద్యాపరంగా, ఉద్యోగపరంగా రిజర్వేషన్స్ కల్పించడం మొదలైంది. ఆ విధంగా మొదలై ఈనాటి డాక్టర్ రాజశేఖర రెడ్డి గారి ప్రభుత్వం ఏదో కొద్ది మందికని కాకుండా అర్హులైన ప్రతిఒకరికి ఇళ్లిచ్చే విషయంలో కాని, పెన్షన్స్ ఇచ్చే విషయంలో కాని లేక స్కాలర్‌షిప్పులిచ్చే విషయంలోకాని లేక ఫీజుల రీయింబర్స్‌మెంట్‌విషయంలోకాని ...... గతంలోకూడా వున్నాయి. లేవని నేనడం లేదు. కాని వాటిని ఇంకా బలోపేతం చేస్తూ, శాచురేషన్‌ప్రాతిపదికన ఈప్రభుత్వం అమలు చేస్తున్నది. ఆదాయ పరిమితిని కూడా లక్ష రూపాయలకు పెంచిన ఘనత ఈప్రభుత్వానిదే. గతంలోమెరిట్ వచ్చినా కొంతమంది విద్యార్థులు ఎమ్‌బిబిఎస్, ఎమ్‌బిఎ లేక బిఇ మొదలైన కోర్సులకు సంబంధించి ఏ ఐదు వేలో పది వేలో ప్రభుత్వం నుంచి వచ్చినా మిగతా డబ్బులు భరించలేక సీట్లు కోల్పోయిన వారిని ఎందరినో మనం చూశాము.

ఈ రోజున అలాంటి పరిస్థితి రాకుండా వంద శాతం వెనుకబడిన వర్గాల విద్యార్థులకు స్కాలర్‌షిప్పుల విషయంలో కాని, ఫీజు రీయింబర్స్‌మెంటు విషయంలో కాని రు. 30 వేలు లేక రు. 40 వేలు ఎంతడబ్బైనా భరించి వారిని బలోపేతం చేయడానికి ప్రభుత్వం చేస్తున్నచర్యలు ఈరోజున మనం చూస్తున్నాము. ఇవి ఎన్ని చేసినా, అనేకమంది చేతివృత్తుల వారికి సంబంధించి ఎన్నిచర్యలు తీసుకున్నా ఈ రోజున మనందరం ఒప్పుకోవలసిన సత్యం ఏమిటంటే రాజకీయపరమైన పదవులు చాలా ముఖ్యమైనవి.
మ.1.40

Political opportunities కు ఉన్నంత బలం దేనికీ లేదు, కోటీశ్వరులకు కూడా లేదు, మరెవ్వరికీ లేదు. వేల కోట్ల రూపాయలు సంపాదించిన వారు కూడా రాజకీయాలలోకి రావడానికి ఉత్సాహపడుతున్నారు. ఎందుకంటే రాజకీయ పదవులకు ఉన్నంత శక్తి దేనికీ లేదనే విషయాన్ని మనమంతా ఈరోజు ఒప్పుకోవాలి. స్థానిక సంస్థలలో అటువంటి అవకాశాలు వచ్చాయి. 20 శాతంతో మొదలైతే, విజయభాస్కర్‌రెడ్డిగారు ముఖ్యమంత్రిగా వున్నపుడు దాన్ని 33 శాతానికి తీసుకొచ్చారు, స్థానిక సంస్థలు బలోపేతమవుతున్నాయి. అదే విధంగా ఈరోజు చట్టసభలలో కూడా ఈ రిజర్వేషన్స్ రావలసిన అవసరం వుంది. పోయిన నెలలో గౌరవ ముఖ్యమంత్రిగారు తన అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో దీనిని తీర్మానించడం జరిగింది. ఇది పోయిన బడ్జెటు సమావేశాలలోనే రావలసి వుండే . దురదృష్టవశాత్తు, ఆరోజు అసెంబ్లీలో తీర్మానం వచ్చే అకాశం లేకుండా పోయింది, పోయిన బడ్జెటులోనే తీసుకరావాలనుకున్నాం . Any how, ఈ తీర్మానాన్ని

గౌరవ ముఖ్యమంత్రిగారు ఇప్పుడు ప్రవేశపెట్టారు. అన్ని రాజకీయ పార్టీలు ఏకగ్రీవంగా దీన్ని బలపరిచాయి, ఆ పార్టీల వాళ్లందరికీ కూడా నేను ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

శ్రీ జి. కిషన్ రెడ్డి : మేము వ్యతిరేకిస్తున్నాం . ముస్లింలకు పొలిటికల్ రిజర్వేషన్ లేదు.

శ్రీ యన్ . రఘువీరారెడ్డి : Muslims are already B.Cs. Don't forget that. కిషన్‌రెడ్డిగారూ, ముస్లింలను మీరు వ్యతిరేకించకపోతే ఇంకెవరు వ్యతిరేకిస్తారు? మీరు వ్యతిరేకించండి, మేము ఏమైనా అన్నామా? అది మీ స్వేచ్ఛ. అధ్యక్షా, ఈ తీర్మానాన్ని అందరూ సమర్థించారు. అందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మామిత్రులు అచ్చన్నాయుడుగారు, శ్రీనివాసయాదవ్‌గారూ . .......

(తెలుగుదేశం పార్టీ సభ్యులు నుంచి అంతరాయం)

ఒక పవిత్రమైన ఆశయంతో ముఖ్యమంత్రిగారు ఈ రెజల్యూషన్ పెట్టారు. ఆ అంశంపై మాట్లాడుతూ దీన్ని మనం సాధించుకోవాలనేంతవరకు బాగానే వుంది. అయితే అంతకు ముందు ప్రతిపక్షనాయకుడు ఒక మాటన్నారు. ఇది ఈరోజా ప్రవేశపెట్టేది? నాలుగున్నర సంవత్సరాలు ఏమి చేశారు? అని అన్నారు. So, ఈ మాట వారు అన్నారు కాబట్టి మేము కూడా వారికి ఒకటి గుర్తు చేయవలసిన అవసరం వుంది. దీని మీద విమర్శించాలన్నది మా ఉద్దేశ్యం కాదు గాని వారు గుర్తు చేసుకోవాలి. 1996 లో రెజల్యూషన్‌ను కాంగ్రెస్‌పార్టీతో అన్ని పార్టీలు సమర్థిస్తే, ఏకగ్రీవంగా ఆ రెజల్యూషన్ పాస్ అయినప్పటికీ మీరు 2004 వరకు .............

(అంతరాయం)

అధ్యక్షా, మా ముఖ్యమంత్రిగారైతే ఈ రాష్ట్రానికి మాత్రమే పరిమితం అవుతున్నారు. ఢిల్లీలో చక్రం తిప్పడానికి మా ముఖ్యమంత్రిగారు ఎప్పుడూ ప్రయత్నం చేయలేదు. పొరపాటున కల కూడా కనలేదు. ఆయన హద్దులు ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించినంత వరకేనని ఉన్నారు.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుంచి తీవ్ర అభ్యంతరం )

ఎందుకు ఉలికిపడుతున్నారు? మీరు ఆ మాట అనకుండా వుండివుంటే నేను ఈ మాట అనే వాణ్ణి కాదు కదా ! 1996 లో మీరు రెజల్యూషన్ పాస్ చేసినప్పటికీ.. .. ... ఆరోజు మీరు చేసిన ప్రధానిగా దేవెగౌడగారున్నారు . మళ్లీ తర్వాత బిజెపిని మీరు అధికారంలోకి తీసుకొచ్చారు. మీరు లేకపోతే ఆరోజు వాజ్‌పేయిగారు ప్రధానమంత్రి కాలేరు. అటువంటప్పుడు, మీరు ఆ ఎనిమిది సంవత్సరాలు ఎందుకు మౌనంగా వున్నారు? మీరు ఆ ఎనిమిది సంవత్సరాలు మౌనం దాల్చడానికి గల కారణాలేమిటి? మీరు చెప్పగలుగుతారా? మీరు అన్నారు కాబట్టే ఈవిధంగా మాట్లాడవలసి వస్తోంది. తీర్మానానికి లోబడి మాట్లాడి వుంటే మేము మాట్లాడవలసిన అవసరం లేదు. నాలుగున్నర సంవత్సరాలు మీరు ఏమి చేశారని వారన్నారు. మీరు 8 సంవత్సరాలు ఎందుకు మౌనం దాల్చారని అడుగుతున్నాను. రెజల్యూషన్ చేస్తే అయిపోతుందా? దాని ఫాలో అప్ ఎప్పుడైనా చేశారా? వివిధ రాష్ట్రాలకు సంబంధించినటువంటి conclaves కూడా ఆర్గనైజ్ చేశారు, మీటింగ్స్ ఆర్గనైజ్ చేశారు. అప్పుడు మిగిలిన ముఖ్యమంత్రులతో ఈ విషయంపై మాట్లాడారా? ఆనాడున్న ప్రధానులతో మీరు ఎప్పుడైనా దీనిపై మాట్లాడారా? మేము అది అనాలా? మీరు రాజకీయ లబ్ధి కోసమే అలా చేశారని అనాలా? వద్దు, ఒక మాట అని రెండు మాటలు అనిపించుకునే ప్రయత్నం చేయకండి. ఈరోజు వాళ్లు అంటున్నారు, బిసి వర్గానికి చెందిన ఒక్కరు కూడా సెంట్రల్ మినిష్టర్‌గా లేరని.

అచ్చన్నాయుడుగారూ, ఆనాడు బాలయోగిగారు చనిపోయిన తర్వాత, బిజెపితోబాటు మిగతా వాళ్లందరూ కూడా – ఎర్రన్నాయుడూ, ఇదిగో నీకు స్పీకర్ పదవి, ఇది మీ హక్కు అని అంటే, ఎర్రన్నాయుడుగారికి లోక్‌సభ స్పీకర్ అయ్యే అవకాశం ఉంటే, ఎందుకు మీ నాయకుడు ఆరోజు ఒప్పుకోలేదు ? అది మేము అడగాలా?

(ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ సభ్యులు తీవ్ర అభ్యంతరం తెలిపారు.)

అచ్చన్నాయుడుగారూ, మీరెంత తక్కువ మాట్లాడితే మీ ఆరోగ్యానికి అంత మంచిది. అధ్యక్షా, ఈరోజు వాళ్లు అంటున్నారు, వంద సీట్లు మేము బిసి లకు ఇస్తామని. ఇవ్వండి . మా సహచర మంత్రిగారు ఏమన్నారంటే – అనేక నియోజకవర్గాలలో మీపార్టీ నుంచి టిక్కెట్ల కోసం దరఖాస్తు చేసుకునే సీనే లేదని. మీరు ఇస్తారు వంద సీట్లు, వందెందుకు, ఎన్నయినా ఇస్తారు, కానీ అనేక నియోజకవర్గాలలో అభ్యర్థుల కోసం మీరు టార్చిలైటు పెట్టుకుని వెతకాలి.

(ఈ దశలో తెలుగుదేశం పార్టీ ఉపనాయకులు డాక్టర్ యన్. జనార్థనరెడ్డి తదితరులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. )

జనార్థన్‌రెడ్డన్నా, ఇది వాస్తవమే, విను . మీకు క్యాండిడేట్స్ దొరకరే. ఎందుకు ఉలిక్కిపడుతున్నారు? Shall we take a challenge అని అడుగుతున్నాను. ఈ ఎన్నికల తర్వాత కూడా మళ్లీ కాంగ్రెస్ పార్టీయే అధికారంలోకి వస్తుంది. డాక్టర్ వై.యస్. రాజశేఖర్ రెడ్డిగారు మళ్లీ ముఖ్యమంత్రి అవుతారు. ఇది ప్రజాభీష్టం .

(ఈ దశలో తెలుగుదేశం పార్టీ సభ్యులు పోడియం వద్దకు దూసుకొచ్చి, ఆవిధంగా మాట్లాడుతున్న మంత్రిని ఎందుకు, ఎలా అనుమతిస్తున్నారని అధ్యక్ష స్థానంలో వున్న ఛైర్మన్‌తో వాగ్వాదానికి దిగారు. )

అధ్యక్షా, వాళ్లు అన్ని మాటలు అనకపోయింటే, మేము ఇలా మాట్లాడవలసిన అవసరం వుండేది కాదు.

ఛైర్మన్ ః దయచేసి మీరంతా వెళ్లి కూర్చోండి. మినిస్టర్‌గారూ, మీరు కన్‌క్లూడ్ చేయండి.

(పోడియం దగ్గర వున్న టిడిపి సభ్యులు ఛైర్మన్ సూచన మేరకు వారి వారి సీట్లకు తిరిగి వెళ్లారు.)

శ్రీ యన్. రఘువీరారెడ్డి ః నేను కన్‌క్లూడ్ చేస్తున్నాను సార్.

(తెలుగుదేశం పార్టీ సభ్యులు శ్రీ కడియం శ్రీహరి తన సీటు దగ్గర నుంచి – ఎందుకు అంత అహంకారంతో మాట్లాడుతున్నారు – అని శ్రీ యన్ . రఘువీరారెడ్డిని ఉద్దేశించి అన్నారు. )

శ్రీ యన్. రఘువీరారెడ్డి ః అహంకారం ఎవరికో, అహంభావం ఎవరికో అంతా ప్రజలు చూస్తున్నారు. అయ్యా, కడియం శ్రీహరిగారూ, నేను చెబుతున్నాను, మీ పార్టీ పేరు చెబితే చివరికి ★★ * కూడా పారిపోతున్నాయి. ఏమి మాట్లాడతారు మీరు? మీ పార్టీ నాయకుని సీటు వచ్చే ఎన్నికల తర్వాత నోముల నర్సింహయ్యగారి సీటుకు మారుతుంది.

* Expunged as ordered by the Chair

(ఈ సందర్భంగా టిడిపి సభ్యులు పోడియం వద్దకు దూసుకొచ్చి, మంత్రిని నియంత్రించాలని డిమాండ్ చేశారు.)

తెలుగుదేశం పార్టీ నాయకుడు నూటికి నూరుపాళ్లు నోముల నర్సింహయ్యగారు కూర్చుంటున్న సీటు తీసుకోవలసి వుంటుంది.

ఛైర్మన్ ః ప్లీజ్ గో బ్యాక్. దయచేసి మీరంతా వెళ్లి కూర్చోండి. నేను మినిస్టర్‌గారిని ముగించమని చెబుతాను, మీరెళ్లి కూర్చోండి.

(ఛైర్మన్ సలహా మేరకు టిడిపి సభ్యులు పోడియం వదలి తమ తమ సీట్లకు వెళ్లి కూర్చున్నారు. )
మ.1.50

ఛైర్మన్ః అచ్చన్నాయుడుగారు మీరు పేరు తీశారని అన్నారు కదా , మీరు మాట్లాడండి.

శ్రీ కె. అచ్చన్నాయుడుః అధ్యక్షా, బలహీన వర్గాల మంత్రి రఘువీరారెడ్డిగారికి అహంభావము. రాష్ట్రంలో బలహీన వర్గాలకు మేలు చేయడానికి మంత్రి పదవి ఉపయోగించడం లేదు కాని మమ్మల్ని విమర్శించడానికి ఉపయోగిస్తున్నారు. మీకు ★★ ఉందా? స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఉత్తర ఆంధ్ర జిల్లాల్లో ఒక బలహీన వర్గానికి చెందిన ఎర్రంనాయుడికి కేంద్రంలో క్యాబినెట్ మంత్రి పదవి ఇప్పించిన ఘనత మా చంద్రబాబునాయుడుగారికే దక్కుతుంది. బలహీన వర్గాల మీద ప్రేమ ఉందని మంత్రులు అందరూ మాట్లాడుతున్నారు. ఎంతమంది బలహీన వర్గాలకు చెందిన పార్లమెంట్ సభ్యులున్నారు? ఒక్కరికి అయినా కేంద్రంలో మంత్రి పదవి ఇప్పించలేని మీరు శాసనసభలో మాట్లాడతారా? మీకు ఆ విధంగా మాట్లాడే హక్కు ఉందా? మీకేమైనా సిగ్గు ఉందా? మా మీద జాలి పడతారా? 1994లో .......(ఈ దశలో మైక్ కట్ అయింది.)

CHAIRMAN: The question is:

"That this House unanimously resolves to recommend to the Government of India for providing 33 1/3 % reservation for Backward Classes in the constituencies of Andhra Pradesh Legislative Assembly and Lok Sabha and to bring necessary Amendment to the Constitution of India."

(PAUSE)

The motion was adopted and the Resolution was Passed.

The House is adjourned to meet again at 8.30 a.m. on Monday.

(Then the House adjourned at 1.52 p.m. to meet again at 8.30 a.m. on Monday, the 1st of September, 2008.)